SAMAYAM

epaper.samayamdaily.net

APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక

తెలుగు దినపత్రిక

సమయం

విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 23 | సంచిక: 160 | ఎడిటర్ : విక్రం కుమార్ | బుధవారం 15 ఏప్రిల్ 2026 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 14 | వెల:రూ.10 |

# దేశానికి గాంధీ, అంబేద్కర్ రెండు కళ్లు



గత ప్రభుత్వ హయాంలో దళితులకు సరైన ప్రాధాన్యత దక్కలేదని విమర్శిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్సీ నాయకులకు స్పీకర్, ఆర్థిక మంత్రి వంటి కీలక పదవులు ఇచ్చి గౌరవించామని సీఎం తెలిపారు. దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడుతుంటే ప్రతిపక్షాలు చూడలేకపోతున్నాయని మండిపడ్డారు.

- బలమైన దేశంగా ఎదగడానికి బాబా సాహెబ్ కృషి
- తెలంగాణలో దళితులు అభ్యున్నతికి పెద్దపీట
- దళితబిడ్డలు ఉన్నత పదవుల్లో ఉంటే ఓర్వలేకపోతున్నారు
- ప్రస్తుత డీలిమిటేషన్‌తో తెలంగాణకు తీరని అన్యాయం
- హైబ్రిడ్ మోడల్ డీలిమిటేషన్ చేపట్టాలి
- 67వేల ఉద్యోగాల్లో 87 శాతం అణగారిన వర్గాలకే..
- పదేళ్ల విధ్వంసాన్ని సరిదిద్దుతున్నాం
- అంబేద్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 14:** గాంధీ, అంబేద్కర్ దేశానికి రెండు కళ్లలాంటి వారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ పాత్ర ఎంత ఉందో.. దేశాభివృద్ధిలో అంబేద్కర్ పాత్ర అంతే ఉందన్నారు. లోయర్ ట్యాంక్‌బండ్‌లో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి

మిగతా 2లో

## మహిళా బిల్లుతో డీలిమిటేషన్‌కు ముడిపెట్టవద్దు

మహిళా బిల్లులను తక్షణమే అమలు చేయాలి

ప్రధాని మోడీకి సీఎం రేవంత్ బహిరంగ లేఖ

2

## జీవన్ రెడ్డిపై ఎప్పుడూ గౌరవం తగ్గలేదు..

ఆయన తీరే బాధాకరం.. కేసీఆర్‌తో జతకట్టడం దారుణం

వ్యక్తి కంటే పార్టీయే మిన్న.. జగిత్యాల నేతలతో రేవంత్

త్వరలో జిల్లాలో పర్యటిస్తానని హామీ

2





## వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు

4

చట్టసభల్లో వారి ఉనికి చాటేందుకు అవకాశం

దేశ మహిళలకు లేఖలో ప్రధాని మోడీ వెల్లడి



## 850కి చేరనున్న లోక్‌సభ స్థానాలు

4

పునర్విభజన బిల్లుకు రంగం సిద్ధం




## నోయిడా అల్లర్ల వెనుక పాక్ కుట్ర?

300 మంది కార్మికుల అరెస్టు

వేతనాల పెంపుతో యూపీ సర్కార్ దిద్దుబాటు చర్యలు

.. వివరాలు 4లో




## మహిళా బిల్లు, డీలిమిటేషన్‌పై 16న చర్చ

బిల్లుపై ఎంపీలకు సమాచారం

.. వివరాలు 3లో



## అతిపెద్ద అంబేద్కర్ విగ్రహం ఘనత కేసీఆర్‌దే

గురుకులాల్లో రణ మృదంగం

బీఆర్ఎస్ నేత కేటీఆర్

.. వివరాలు 3లో

# క్వాంటమ్ టెక్నాలజీ కేంద్రంగా అమరావతి



- తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీ సెంటర్‌కు శ్రీకారం
- భవిష్యత్‌లో కీలక శక్తిగా మారనుందన్న సీఎం చంద్రబాబు
- దేశంలో తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీల ఆవిష్కరణ
- 45 లక్షల మందికి క్వాంటం, ఏఐ నైపుణ్యాల శిక్షణ లక్ష్యం

5



## సమ్మె యోచన విరమించండి

మా తలుపులు తెరిచే ఉన్నాయి

ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం వినతి

ఆర్టీసీ పరిరక్షణ – ప్రజల ప్రయోజనాల దృష్ట్యా సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికులకు తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకుందామని సంస్థ కార్మికులకు మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

.. వివరాలు 3లో



## ప్రత్యేక అవసరాల విద్యార్థులకు శిక్షణ

ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ యాత్ర ప్రారంభించిన మంత్రి లోకేశ్

5



# ఇంకా అజ్ఞాతంలో కేవలం నలుగురు మావోయిస్టులు

## గణపతి, సంతోష్,రత్నాబాయి, వార్త శేఖర్

## తెలంగాణ పోలీస్ శాఖ వెల్లడి

**హైదరాబాద్, ఏప్రిల్ 14:** తెలంగాణాకి చెందిన నలుగురు మావోయిస్టులు మాత్రమే ఇంకా అజ్ఞాతంలో ఉన్నారని రాష్ట్ర పోలీస్ శాఖ వెల్లడించింది. కేంద్ర కమిటీ సభ్యులు ముప్పాళ్ల లక్ష్మణ రావు అలియస్ గణపతి, పసునూరి అలియాస్ నరహరి అలియాస్ సంతోష్, స్టేట్ కమిటీ సభ్యులు జడే రత్నాబాయి అలియాస్ సుజాత, వార్త శేఖర్ అలియాస్ మంగు ఉన్నారని పోలీస్ శాఖ వివరించింది.సాయుధ పోరాటం విరమించి.. జనజీవన స్రవంతిలో కలవాలంటూ ఇప్పటికే మావోయిస్టులకు డీజీపీ పిలుపు ఇచ్చిన సంగతి తెలిసిందే. తెలంగాణా ప్రభుత్వ లొంగుబాటుతోపాటు పునరావాస విధానం ద్వారా లభించే ప్రయోజనాలు పొందాలను మావోయిస్టులకు పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసిన విషయం విదితమే.మరోవైపు సోమవారం కాంకేర్ జిల్లాలో భద్రతా బలగాల కూంబింగ్ సందర్భంగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఎల్‌ఓసీ కమాండర్ రూపీ రెడ్డి అలియాస్ రంగబోయిన భాగ్య (46) మరణించారు. సిద్ధిపేట జిల్లా మిరుదొడ్డి మండలం ధర్మారం ఆమె స్వస్థలం. రెండు దశాబ్దాలుగా ఆమె అజ్ఞాతంలో ఉంటున్నారు. మూడు రాష్ట్రాల్లో మోస్ట్ వాంటెడ్‌గా రూపీ రెడ్డి ఉన్నారు. ఆమెపై రూ. 5 లక్షల రివార్డు ఉంది. ఆమె మృతదేహానికి ఇప్పటికే పోస్ట్‌మార్టం పూర్తయింది. మంగళవారం సాయంత్రం ఈ మృతదేహం ఆమె స్వగ్రామానికి చేరుకోనుంది. బుధవారం రూపీ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

# సమ్మె యోచన విరమించండి

## మా తలుపులు తెరిచే ఉన్నాయి

## ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం వినతి



**హైదరాబాద్, ఏప్రిల్ 14:** ఆర్టీసీ పరిరక్షణ – ప్రజల ప్రయోజనాల దృష్ట్యా సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికులకు తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకుందామని సంస్థ కార్మికులకు మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. సమస్యలు చెప్పుకోవడానికి తమ తలుపులు తెరిచే ఉన్నాయి.. ఎవరైనా వచ్చి తమ సమస్యలు చెప్పుకోవచ్చునని ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాల అంశాలు ప్రభుత్వ పరిధిలోనే ఉన్నాయని పేర్కొన్నారు. ఆర్టీసీ విలీనానికి సంబంధించి ఏర్పాటు చేసిన కమిటీ పని చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. తమ డిమాండ్ల నెరవేరని పక్షంలో ఏప్రిల్ 22వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ సోమవారం ప్రకటించింది. 21వ తేదీ అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ బస్సులు నిలిపి వేస్తామని స్పష్టం చేసింది. 22వ తేదీ తెల్లవారుజాము నుంచి సమ్మెలోకి వెళ్తామని పేర్కొంది. సోమవారం ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని కార్మిక శాఖ కార్యాలయంలో ఆ శాఖ ఉన్నతాధికారులతో ఆర్టీసీ జేఏసీ నేతలు సమావేశమయ్యారు. అనంతరం ఆర్టీసీ జేఏసీ నేతలు మాట్లాడుతూ.. ఈ సమావేశంలో పాల్గొనేందుకు ఆర్టీసీ సంస్థ నుంచి అధికారులు రాలేదని స్పష్టం చేశారు. అయితే ఆర్టీసీ యాజమాన్యం నుంచి లేఖ మాత్రం వచ్చిందన్నారు. కార్మికుల సమస్యలు ప్రభుత్వం పరిధిలో ఉన్నాయని ఈ సందర్భంగా యాజమాన్యం స్పష్టం చేసిందని చెప్పారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాలకు ఎన్నికలు సహా మరో 30 డిమాండ్లతో సమ్మెకు వెళ్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ నేతలు ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం పైవిధంగా స్పందించారు.

# పోలీస్ వాహనం ఢీకొని ఏఎస్ఐ మృతి

**సంగారెడ్డి, ఏప్రిల్ 14:** మానూర్ మండల కేంద్రంలో ఘోరప్రమాదం జరిగింది. ఏఎస్ఐ గోవింద్ నాయక్ ప్రమాదవశాత్తూ మృతిచెందారు. పోలీస్ స్టేషన్ ఎదుట నిలుచున్న అతనిపైకి పోలీస్ వాహనమే దూసుకెళ్లింది. ఏఎస్ఐకి తీవ్రగాయాలు అవ్వగా.. తోటి సిబ్బంది హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో తీవ్రగాయాలతో చికిత్సపొందుతూ గోవింద్ ప్రాణాలు కోల్పోయారు. అయితే, ఏఎస్ఐ మరణం పలు అనుమానాలకు తావిస్తోంది. పోలీస్ వాహనం నడిపిన డ్రైవర్, హోమ్ గార్డ్ రామారావు ఘటన తర్వాత పరారయ్యాడు. దీంతో బాధిత కుటుంబసభ్యులు ప్రమాదంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గోవింద్‌పై హోమ్ గార్డు కక్ష పెంచుకుని వాహనంతో ఢీకొట్టి హత్య చేశాడని ఆరోపిస్తున్నారు. ఏఎస్ఐ మృతిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

నిధుల దుర్వినియోగంపై కలెక్టర్ సీరియస్

# ముగ్గురు పంచాయతీ కార్యదర్శుల సస్పెన్షన్

**నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 14:** నాగర్ కర్నూల్ జిల్లాలో ముగ్గురు పంచాయతీ కార్యదర్శులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సస్పెండ్ చేశారు. ప్రభుత్వం జారీ చేసిన 15వ ఆర్థిక సంఘం గ్రాంట్లు, ఈ-గ్రామ్ స్వరాజ్ పోర్టల్ మార్గదర్శకాలను పాటించకుండా నిధుల దుర్వినియోగానికి పాల్పడుతూ, విధి నిర్వహణలో తీవ్రమైన నిర్లక్ష్యం ప్రదర్శించి, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన ముగ్గురు పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వంగూరు మండలం పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామపంచాయతీకి చెందిన గ్రేడ్-ఎ÷ఎ పంచాయతీ కార్యదర్శి పి.కిషన్, కొల్లాపూర్ మండలం పరిధిలోని సింగోటం గ్రామపంచాయతీకి చెందిన గ్రేడ్-ఎఎ పంచాయతీ కార్యదర్శి పి. అర్జునయ్య, అలాగే కొల్లాపూర్ మండలం అంకిరావుపల్లి గ్రామపంచాయతీకి చెందిన గ్రేడ్-ఎఎ పంచాయతీ కార్యదర్శి ఆర్. ప్రేమచంద్‌లను విధుల నుండి సస్పెండ్ సస్పెండ్ చేశారు. అదేవిధంగా పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహించిన కారణంగా వంగూరు, కొల్లాపూర్ మండలాల పంచాయతీ అధికారులకు షోకాస్ నోటిసులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

# మహిళా బిల్లుతో డీలిమిటేషన్‌కు ముడిపెట్టవద్దు

## మహిళా బిల్లులను తక్షణమే అమలు చేయాలి

## డీ లిమిటేషన్‌పై విస్తృత చర్చ జరపాలి

## ప్రధాని మోడీకి సిఎం రేవంత్ బహిరంగ లేఖ

**హైదరాబాద్, ఏప్రిల్ 14:** మహిళా రిజర్వేషన్లు, నియోజక వర్గాల పునర్విభజన బిల్లులపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న వేళ.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ప్రధాని మోదీకి బహిరంగ లేఖ రాశారు. మహిళా రిజర్వేషన్లతో డీలిమిటేషన్‌కు ముడిపెట్టవద్దన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పెంపుపై అఖిలపక్ష భేటీ నిర్వహించాలని కోరారు. జాతీయస్థాయిలో విస్తృత అభిప్రాయ సేకరణ తర్వాతే డీలిమిటేషన్ చేయాలని కోరారు. కీలక నిర్ణయాల్లో రాష్ట్రాలు, రాజకీయ పార్టీల అభిప్రాయాలు తీసుకోవాలి. డీలిమిటేషన్‌పై అన్ని రాష్ట్రాలు, రాజకీయపార్టీల ఏకాభిప్రాయం సాధించాలి. నియోజకవర్గాల పెంపులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేయొద్దు. మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతిస్తుంది. తక్షణమే ఈ రిజర్వేషన్లు అమలు చేయాలి. పెంచాలనుకుంటున్న 272 లోక్‌సభ సీట్లలో 50 శాతం అంటే..136 ప్రొరేటా(జనాభా ప్రాతిపదికన), మిగిలిన 50శాతం (136 సీట్లు) రాష్ట్రాల




స్థూల ఆర్థికవృద్ధి రేటు ఆధారంగా పునర్విభజన చేయాలని రేవంత్‌రెడ్డి తన లేఖలో పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ వేర్వేరు అంశాలని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ల అమలును ఆలస్యం చేయకూడదని అభిప్రాయపడ్డారు. సీఎం రేవంత్ తన లేఖలో మహిళా రిజర్వేషన్లకు దేశవ్యాప్తంగా విస్తృత మద్దతు ఉందని పేర్కొన్నారు. రాష్ట్రాల వారీగా అసెంబ్లీ స్థానాల్లో మహిళా కోటాను తక్షణమే అమలు చేస్తే, దేశమంతా స్వాగతిస్తుందని తెలిపారు. ఈ అంశాన్ని డీలిమిటేషన్‌తో అనుసంధానం చేయడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ఆందోళనలు వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపదికన మాత్రమే డీలిమిటేషన్ చేపడితే.. దక్షిణాది రాష్ట్రాలతో పాటు చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. ఈ ప్రక్రియ తాత్కాలికంగా కొన్ని రాజకీయ పార్టీలకు, ముఖ్యంగా బీజేపీకి లాభం చేకూర్చవచ్చని.. కానీ దీర్ఘకాలంలో దేశానికి నష్టం కలిగించే ప్రమాదం ఉందని తెలిపారు. పార్టీ ప్రయోజనాల కంటే జాతీయ ప్రయోజనాలే ముఖ్యమని సీఎం స్పష్టం చేశారు. లోక్‌సభ డీలిమిటేషన్ విషయంలో కేవలం జనాభా నిష్పత్తి ఆధారిత విధానాన్ని కాకుండా.. ఇతర ప్రత్యామ్నాయ నమూనాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను గౌరవిస్తూ జాతీయ స్థాయిలో ఏకాభిప్రాయం సాధించాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ తన లేఖలో పేర్కొన్నారు. దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సమగ్ర చర్చలు జరిపి నిర్ణయం తీసుకోవాలని ప్రధాని మోడీని కోరారు.

# దేశానికి గాంధీ, అంబేద్కర్ రెండు కళ్లు

మొదటి పేజీ తరువాయి

నివాళులు అర్పించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. ఆ ఇదకదరు మహానుభావులు దేశానికి రెండు కళ్లలాంటి వారని అన్నారు. రక్తం చిందకుండా యుద్ధం గెలవచ్చని గాంధీ నిరూపించారు. బలమైన దేశంగా భారత్ ఎదగడానికి అంబేద్కర్ కృషి చేశారు. ప్రజల కలలు సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. అలాగే తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్రను ఎవరూ మర్చిపోలేరని సీఎం తెలిపారు. గత ప్రభుత్వ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇచ్చామన్నారు. దళితబిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతున్నారంటూ విమర్శించారు. గతంలో భట్టి విక్రమార్కకు సీఎల్పీ నేత హోదాను తొలగించేలా కుట్రలు జరిగాయని సీఎం రేవంత్ ఆరోపించారు. ఎస్సీ నాయకుడు స్పీకర్‌గా, ఆర్థిక మంత్రిగా ఉండకూడదా అని ప్రశ్నించారు. గత పదేళ్లలో ఎనాడైనా డైట్ ఛార్జీలు పెంచారా అని నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కడితే ఓర్వలేక పోతున్నారంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్తు మారుతుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అధికారంలోకి వచ్చాక 67వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామన్నారు. 67వేల ఉద్యోగాల్లో 87శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే వచ్చాయని వెల్లడించారు. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం వ్యాఖ్యానించారు. ఆనాడు చేసిన అప్పులు చెల్లిస్తూ.. తప్పులు సరిదిద్దుతూ పాలన కొనసాగిస్తున్నామని వివరించారు. మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపుపై కేంద్రం గందరగోళం సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తున్నారని



ఆరోపించారు. 50శాతం జనాభా ఆధారంగా.. మరో 50 శాతం జీఎస్‌డీపీ ఆధారంగా హైబ్రిడ్ మోడల్‌లో డీలిమిటేషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాజ్యసభలో ఆమోదం లభించిందని.. కానీ లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. సమాన అవకాశాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడపవచ్చని అంబేద్కర్ మార్గదర్శనం చేశారని సీఎం అన్నారు. పేదలకు నాణ్యమైన విద్య కోసం గతంలో లేని విధంగా చర్యలు చేపట్టాం. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్ మారుతుంది. తెలంగాణ ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నాం. గతంలో చేసిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నాం. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందింది. ఈ బిల్లును లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయి. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. దక్షిణాదిన కుటుంబ నియంత్రణ వల్ల జనాభా తగ్గి సీట్లు కోల్పోయే పరిస్థితి. కేంద్రం ఆదేశాలు పాటించి జనాభా నియంత్రణ పాటిస్తే నష్టం చేస్తున్నారు. తెలంగాణకు తీరని నష్టంపై అభ్యంతరం లేవనెత్తాం అని సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# జీవన్ రెడ్డిపై ఎప్పుడూ గౌరవం తగ్గలేదు..

## ఆయన తీరే బాధాకరం

## కేసీఆర్‌తో జతకట్టడం దారుణం

## వ్యక్తి కంటే పార్టీయే మిన్న

## జగిత్యాల నేతలతో రేవంత్‌రెడ్డి

## త్వరలో జిల్లాలో పర్యటిస్తానని హామీ

**హైదరాబాద్/జగిత్యాల:** జగిత్యాల నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మంగళవారం హైదరాబాద్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిస్థితులపై నాయకులతో సుదీర్ఘంగా చర్చించి, వారికి భరోసా కల్పించారు. కార్యకర్తలెవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని, త్వరలోనే తాను స్వయంగా జగిత్యాలకు వచ్చి అందరినీ కలుస్తానని ప్రకటించారు. వ్యక్తి కంటే పార్టీయే ముఖ్యమని నిరూపిస్తున్న నాయకులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. సీనియర్ నేత జీవన్ రెడ్డి గురించి మాట్లాడుతూ, ఆయన పట్ల తనకు ఎప్పుడూ అమర్యాద లేదని స్పష్టం చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన విజయం కోసం అహర్నిశలు శ్రమించామని గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఆయనను



కరీంనగర్ నుండి పోటీ చేయమని సూచించినప్పటికీ, పార్టీ ఆదేశాల మేరకు నిజామాబాద్ నుండి పోటీ చేసి దురదృష్టవశాత్తు ఓడిపోయారని తెలిపారు. అయితే, అంతటి సీనియర్ నేత మొండి పట్టుదలతో పార్టీని వీడటం విచారకరమని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా 40 ఏళ్లుగా తనను నమ్ముకుని పనిచేసిన కార్యకర్తలను వదిలేసి, ఒకప్పుడు తాను వ్యతిరేకించిన 'విలన్' కేసీఆర్‌తో జతకట్టడం చూస్తుంటే ఎంతో బాధగా ఉందన్నారు. అంతటి స్థాయి కలిగిన వ్యక్తి కేసీఆర్ ముందు చేతులు కట్టుకుని నిలబడటం కలచివేసిందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఆయన గౌరవానికి భంగం కలిగేలా తాను ఒక్క మాట కూడా మాట్లాడలేదని గుర్తు చేశారు. అందరూ ఐక్యంగా ఉండి జగిత్యాల అభివృద్ధికి కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకురావడానికి నడుం బిగించాలని నాయకులకు పిలుపునిచ్చారు.

# జాతీయ రహదారులపై ఓవర్‌లోడ్‌కు చెక్



## ఇక నుంచి భారీగా జరిమానా విధింపు

## నేటినుంచే అమల్లోకి వచ్చిన నిబంధన

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:** జాతీయ రహదారులపై ఓవర్‌లోడ్‌తో వెళ్లే వాహనాలకు చెక్ పెట్టేందుకు కేంద్రం కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. ఓవర్‌లోడ్‌తో వెళ్లే వాహనాలకు విధించే జరిమానాలను కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ సవరించింది. కొత్త నిబంధనలు ఏప్రిల్ 15 నుంచి అంటే నేటినుంచే అమల్లోకి వస్తాయి. దీని ప్రకారం.. వాహనానికి అనుమతించిన బరువు కంటే అదనంగా ఉన్న భారాన్ని బట్టి జరిమానా వసూలు చేస్తారు. ఈ మేరకు నేషనల్ హైవేస్ ఫీ ఫోర్త్ అమెండ్‌మెంట్ రూల్స్, 2026ని మోర్త్ నోట్గి÷ చేసింది. 10 శాతం వరకు ఓవర్‌లోడ్‌కు ఎటువంటి జరిమానా విధించరు. 10 నుంచి 40 శాతం వరకు ఓవర్‌లోడ్‌కు సాధారణ టోల్ రుసుము కంటే 2 రెట్లు అధికంగా రుసుము వసూలు చేస్తారు. 40 శాతం కంటే ఎక్కువ ఓవర్‌లోడ్‌తో వెళితే సాధారణ టోల్ రుసుము కంటే 4 రెట్లు అధికంగా విధిస్తారు. ఓవర్‌లోడ్‌కు విధించే జరిమానాను ఫాస్టాగ్ ద్వారానే చెల్లించాల్సి ఉంటుంది. టోల్‌ఎ÷-లాజా వద్ద బరువు కొలిచే ఏర్పాటు లేకపోతే ఎలాంటి రుసుములూ ఉండవు. రహదారుల భద్రతను పెంపొందించడం, రహదారి మౌలిక సదుపాయాలను రక్షించడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది.

# ప్రజలను బంట్రోతుగా చూస్తున్నారా?

- లక్ష్మణ్ వలసపోయరాని విమర్శలా
- ఇందిర, రాహుల్, ప్రియాంక ఎక్కడ పోయారు
- ఉత్తరాది, దక్షిణాది అంటూ విభేదాలు సృష్టిస్తారా
- రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డ కిషన్ రెడ్డి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి బంట్రోతు పోస్ట్ దొరకదని అంటున్నారని.. ప్రజలను బంట్రోతులుగా చూస్తున్నారా అని ఆగ్రహించారు. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభజన తీసుకొచ్చే విధంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి తప్పుడు మాటలు మాట్లాడొద్దని, వాస్తవాలు మాట్లాడాలని సూచించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు వ్యతిరేకంగా ఉన్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి వితండవాదలు పక్కన పెట్టాలని కిషన్ రెడ్డి హితవు పలికారు. మంగళవారం ఢిల్లీలో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ వ్యతిరేకంగా పుట్టిన పార్టీ టీడీపీ అని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవంగా టీడీపీ పుట్టిందని ప్రస్తావించారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి ఇద్దరు ఉపరాష్ట్రపతులుగా ఉన్నారని ప్రస్తావించారు.



వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతిగా పని చేశారని, తాను ఒక్కడినే మేధావిని అనుకుని అద్దాల మేడలో కూర్చుని సీఎం రేవంత్ రెడ్డి రాళ్లు వేయడం మంచిది కాదని హితవు పలికారు. ఇందిరా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ ఎక్కడి నుంచి వచ్చారని ప్రశ్నించారు. దేశం మొత్తం ఒకటి కాదా అని ప్రశ్నించారు. లక్ష్మణ్ వలస పోయారని రేవంత్ రెడ్డి అంటున్నారని.. మరి ఇందిరాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ ఎక్కడి నుంచి పోటీ చేశారని కిషన్ రెడ్డి నిలదీశారు. కాంగ్రెస్‌ను రాహుల్ గాంధీ బుద్ధితో నడిపిస్తే, రేవంత్ రెడ్డి డబ్బులతో నడిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌కి అధికారికంగా కోశాధికారిగా పని చేస్తున్నారని సెటైర్లు గుప్పించారు. డీలిమిటేషన్‌తో ఎన్ని సీట్లు పెరుగుతాయనేది పార్లమెంట్ సమావేశాల్లో తెలుస్తోందని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి హైబ్రిడ్, జీడీపీ పరంగా సీట్లు పెరగాలని అంటున్నారని, ప్రపంచలో ఇది ఎక్కడ లేదని అన్నారు. అలాంటప్పుడు అసెంబ్లీ సీట్లు ఆదిలాబాద్, ఖమ్మంలో తగ్గిస్తారా.. అని ప్రశ్నల వర్షం కురిపించారు. హైదరాబాద్‌లో మాత్రమే సీట్లు పెంచుతారా..అనేది రేవంత్ రెడ్డి చెప్పాలని నిలదీశారు. 70 శాతం రెవెన్యూ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచే వస్తోందని తెలిపారు. దేశంలో రాహుల్ గాంధీ తర్వాత అంతటి మేధావి రేవంత్ రెడ్డినేనని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు.

# అతిపెద్ద అంబేద్కర్ విగ్రహం ఘనత కేసీఆర్‌దే

- గురుకులాల్లో రణ మృదంగం మోగుతోంది
- అంబేద్కర్ జయంతి వేడుకల్లో బీఆర్ఎస్ నేత కేటీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 14: బీఆర్ఎస్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. పోరాడితే పోయేదేమీ లేదన్న శ్రీశ్రీ చెప్పిన మాట నిజం అయిందని.. ప్రపంచంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి సంకెళ్లు వేసి బంధీ చేసిందని ఆరోపించారు. ఈసారి బంధీ చేస్తే సంకెళ్లు బద్దలు కొడతామని పిలుపు ఇచ్చిన వెంటనే విగ్రహాన్ని ఓపెన్ చేశారని వ్యాఖ్యానించారు. అంబేద్కర్ తత్వం 'బోధించు, సమీకరించు, పోరాడు'తోనే కేసీఆర్ తెలంగాణ



రాష్ట్రాన్ని సాధించారని కేటీఆర్ పేర్కొన్నారు. గురుకులాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. గురుకులాల్లో మరణ మృదంగం మోగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌ను రాజకీయ అవసరాలకు మాత్రమే వాడుకుంటోంది తప్ప.. ఎన్నడూ నిజమైన గౌరవం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత కాలం అంబేద్కర్‌కు భారతరత్న ఇవ్వలేదన్నారు. అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు చేయకుండా ఆయనను అగౌరవపరుస్తున్నారని ఆరోపించారు. దళిత బంధు లాంటి పథకాలను తీసుకొచ్చిన కలేజా ఉన్న నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రభుత్వ కాంట్రాక్టుల్లో అవకాశాలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని మాజీ మంత్రి విమర్శించారు. లక్షన్నర కోట్ల కాంట్రాక్టుల్లో 72 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చారా అని ప్రశ్నించారు. మూసి కాంట్రాక్టు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇస్తారా అని నిలదీశారు. కాంగ్రెస్ మోసాలను రాష్ట్రంలోని ప్రతి దళిత, బీసీ, మైనార్టీ కుటుంబాలకు చేర్చి పోరాడాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఏప్రిల్ 20న జగిత్యాలలో జరిగే బహిరంగ సభకు కేసీఆర్ హాజరవుతాని ప్రకటించారు. కాంగ్రెస్ డిక్లరేషన్‌పై బహిరంగ సభలు నిర్వహించేలా ఎ÷-లాన్ చేసుకోవాలని సూచించారు. పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని బీజేపీని డిమాండ్ చేశామని.. అసెంబ్లీలో తీర్మానం కూడా చేశామని కేటీఆర్ తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ వాళ్లకు ఏ మాత్రం గౌరవం ఉన్నా స్పందించే వారన్నారు. కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే అని.. అంబేద్కర్ అంటే గిట్టని వారే అని విమర్శించారు. అంబేద్కర్‌ను కొందరి వాడుగా చిత్రీకరించే



ప్రయత్నాలు జరుగుతున్నాయని.. మహాత్మా గాంధీ లాగే అంబేద్కర్ అందరి వాడని స్పష్టం చేశారు. 'జై భీమ్, జై కేసీఆర్, జై తెలంగాణ' నినాదాలతో ముందుకు సాగుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# విదేశీ ఉద్యోగాల పేరుతో మోసాలు

**ముఠా గుట్టురట్టుచేసిన పోలీసులు**

**హైదరాబాద్, ఏప్రిల్ 14:** విదేశీ ఉద్యోగాల పేరుతో మోసాలు చేస్తున్న ముఠా గుట్టురట్టు చేశారు . ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ ద్వారా విదేశీ ఉద్యోగాల ప్రచారం చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారు కేటుగాళ్లు. ఎటువంటి అనుమతులు లేకుండా ఓవర్సీస్ కన్సల్టెన్సీలను నడుపుతూ గ్రీస్, రుమేనియా దేశాల్లో ఉద్యోగాల పేరుతో లక్షలు దండుకుంటున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే.. విదేశీ ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడుతున్న ట్రివియల్ చాప్టర్ సంస్థకు చెందిన నిరుపమ, అరుణ్ రాజ్ లను జూబ్లీహిల్స్ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. గ్రీస్, రొమేనియా ఉద్యోగాల పేరుతో





నిరుద్యోగుల నుంచి రూ.50 వేల నుంచి రూ4 లక్షల వరకు వసూలు చేస్తున్నట్లు గుర్తించారు. బాధితులను నమ్మించేందుకు నకిలీ వర్క్ ఆథరైజేషన్ లెటర్ ఇస్తూ మోసం చేస్తున్నారు. లైసెన్స్ లేకుండానే ఓవర్సీస్ కన్సల్టెన్సీ నడుపుతున్న ఈ ముఠా.. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ ద్వారా విదేశీ ఉద్యోగాల ప్రచారం చేస్తూ నిరుద్యోగులను ఆకర్షిస్తున్నారు. ఈ కేసులో మరో 8మంది నిందితులకోసం గాలింపు చర్యలు చేపట్టారు పోలీసులు. ఇప్పటికే కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా ఈ ముఠాపై పలు కేసులు ఉన్నట్లు గుర్తించారు. విదేశాల్లో ఉద్యోగ ఆఫర్లు నకిలీవో, ఒరిజినల్ వో పోర్టల్‌లో ఏజెంట్ల వివరాలు చెక్ చేసుకోవాలని నిరుద్యోగులకు పోలీసులు సూచిస్తున్నారు.

# దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్

**రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రజాప్రభుత్వం**

**రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం**

**అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రతిపక్షాలు**

**విపక్షాల తీరుపై మండిపడ్డ భట్టి విక్రమార్క**

**ఖమ్మం, ఏప్రిల్ 14:** దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీ కాంగ్రెస్‌లో మనమంతా పని చేయటం అదృష్టమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఈ దేశానికి కాంగ్రెస్ స్వాతంత్ర్యం తెచ్చిందని ఉద్ఘాటించారు. దేశంలో ఏ పార్టీకి ఇంతటి ఘన చరిత్ర లేదని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకార కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. అలాగే, అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని జడ్పీ సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి భట్టి విక్రమార్క, మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా కాంగ్రెస్ కార్యాయలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క



మాట్లాడారు. నేడు దేశాన్ని ఏలుతున్న బీజేపీ కూడా కాంగ్రెస్ తర్వాతే వచ్చిందని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తోంటే రైతులకు ఆ మేలు జరగకూడదని ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆగ్రహించారు. పేదలకు ఇళ్లు దక్కకూడదనే లక్ష్యంతో ప్రతిపక్షాల నేతలు దుర్మార్గమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ బలోపేతానికి అందరం ఐక్యంగా కృషిచేద్దామని భట్టి విక్రమార్క సూచించారు. మహిళలకు రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. కాంగ్రెస్‌పై ప్రతిపక్షాల నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గత పదేళ్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీని కాపాడుకునేందుకు ప్రాణాలు పణంగా పెట్టి పోరాడారని ప్రశంసించారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేద్దామని సూచించారు. పార్టీకోసం కష్టపడిన వాళ్లకి తప్పకుండా గుర్తింపు దక్కుతుందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.



# ఎయిర్‌పోర్టుల నిర్మాణంలో తెలంగాణకు అన్యాయం

**పలుమార్లు కోరినా పట్టించుకోని కేంద్రప్రభుత్వం**

**పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**

**పెద్దపల్లి, ఏప్రిల్ 14:** తెలంగాణకు కేంద్రం ఎలాంటి నిధులు మంజూరు చేయాడంలేదని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. కొత్త విమానాశ్రయాల గురించి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని.. ఈ విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో 9 విమానాశ్రయాలు ఉండగా తెలంగాణకు కేవలం ఒకటే విమానాశ్రయం ఉందని.. అయినా కేంద్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. మంగళవారం మంథని పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి, శ్రీపాద రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి తెలంగాణకు ఎన్ని నిధులు కేటాయించారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు రావలసిన నిధుల పట్ల కేంద్ర మంత్రులు ప్రశ్నించడం లేదన్నారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన కేంద్ర మంత్రులు అమరావతి అభివృద్ధికి నిధులు కేటాయించాలని పార్లమెంట్‌లో మాట్లాడుతున్నారే తప్ప తెలంగాణ గురించి మాట్లాడడం లేదని ఆరోపించారు. రామగుండంలో సింగరేణి కార్మికుల కోసం ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయడం లేదని ఆరోపించారు. దీనిపై పార్లమెంట్లో గళం విప్పుతామని తెలిపారు. సింగరేణి రిటైర్డ్ కార్మికుల పెన్షన్లు పెంచడం కొరకు పోరాటం చేస్తామని తెలిపారు. కొన్ని రోజులుగా విద్యుత్ కార్మికులు చేస్తున్న సమ్మె గురించి సీఎం రేవంత్ కి వివరించి.. వారి సమస్యలు నెరవేరే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# తెలంగాణ రాష్ట్రంలో మండుతున్న ఎండలు

**పలుచోట్ల 42 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదు**



**హైదరాబాద్, ఏప్రిల్ 14:** తెలంగాణ రాష్ట్రంలో ఎండలు మండుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచే భానుడు భగభగమంటున్నాడు. దాంతో జనం ఇళ్ల నుంచి బయటకు రావాలంటే జంకుతున్నారు. రాష్ట్రంలో వివిధ చోట్ల 42 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఎండలు మండుతుండటంతో ఇవాళ ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్‌నగర్‌తోపాటు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, హైదరాబాద్ జిల్లాలకు వాతావరణశాఖ ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది. మంగళవారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో.. బుధవారం ఉమ్మడి ఆదిలాబాద్‌తోపాటు నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పేర్కొన్నది. గురువారం నుంచి ఎండలు మరింత ఠారెత్తించే అవకాశమున్నట్లు వాతావరణశాఖ తెలిపింది. ప్రజలు అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 3 గంటలవరకు బయటకు రావద్దని సూచించింది.

**అప్రమత్తంగా ఉండాలని సీతక్క హెచ్చరిక**

రాష్ట్రంలో ఎండల తీవ్రత విపరీతంగా పెరుగుతోంది. ఉదయం 9 దాటితే బయటకు రావడం కష్టంగా మారింది. ఎండల్లో బయటకు రావొద్దని ప్రజలకు తెలంగాణ మంత్రి సీతక్క సూచించారు. రాష్ట్రంలో తీవ్ర ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మార్గనిర్దేశర చేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు బయటకు రావొద్దని పేర్కొన్నారు. ఉదయం 6 గంటల నుంచి 10 గంటల మధ్య పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. బయటకు వస్తే టోపీ, తలపాగా తప్పనిసరిగా ధరించాలని దిశానిర్దేశం చేశారు. ఎండదెబ్బ ప్రమాదమని.. ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని మంత్రి సీతక్క తెలిపారు. అధికారులు గ్రామాలు, పట్టణాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీ స్థాయిలో తాగునీటి సౌకర్యాలను కల్పించాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. అలాగే, ఉపాధి హామీ కార్మికులకు ప్రత్యేక సూచనలు చేశారు. పనిస్థలాల్లో తాగునీటి వసతి ఏర్పాటు తప్పనిసరని తెలిపారు. ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో పని చేసే ప్రాంతాల్లో ఆయా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కార్మికుల ఆరోగ్యం అత్యంత ముఖ్యమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# మహిళా బిల్లు, డీలిమిటేషన్‌పై 16న చర్చ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:** దేశంలో నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లులకు రంగం సిద్ధమైంది. ఈ నెల 16న వీటిని పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఈ రెండింటి గురించి పార్లమెంటరీ వ్యవహారాలశాఖ ఎంపీలకు సమాచారమిస్తూ.. సంబంధిత ప్రతులను వారికి పంపింది. నూతన బిల్లు ప్రతిపాదనల ప్రకారం.. రాష్ట్రాల్లో 815 వరకు లోక్‌సభ స్థానాలు పెరగనుండగా, కేంద్రపాలిత ప్రాంతాల్లో 35 వరకు స్థానాలకు పెరిగే అవకాశముంది. దీంతో మొత్తం లోక్‌సభ స్థానాలు 543 నుంచి 850కి చేరొచ్చని సమాచారం. లోక్‌సభలో దీనికి సంబంధించిన బిల్లు ఆమోదం పొందాక కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటుచేసి, సీట్ల పెంపు ప్రక్రియను పూర్తిచేసి 2029 ఎన్నికల్లో అమలుచేసే దిశగా భావిస్తున్నట్టు తెలుస్తోంది.




సంపాదకీయం

# యుద్ధోన్మాద మత్తు దిగితేనే ప్రపంచ శాంతి!

నోబెల్ శాంతి బహుమతి కావాలని కోరుకుంటున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్..యుద్ధోన్మాదిగా మారాడు. ఆయనకు తోడుగా ఇజ్రాయల్ ప్రధాని బెంజ్‌మెన్ నఎతన్యాహు తోడయ్యారు. వీరిద్దరు కలసి ప్రపంచాన్ని అల్లకల్లోలం చేస్తున్న తీరుతో ప్రపంచ దేశాలు దిక్కుతోచని స్థితిలో పడ్డాయి. ఓ రకంగా చెప్పాలంటే అమెరికా ఎంతగా నష్టపోయినా సరే ట్రంప్ మాత్రం యుద్దాన్ని వీడేది లేదన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. చర్చలు విఫలం అయితే దానికి ఎక్కువ బాధ్యత అమెరికాదే. ఎందుకంటే యుద్ధం మొదలు పెట్టిందే వారు. ఇప్పుడు దానికి అణుబూచి రంగు పులిమి ఇరాన్‌ను దెబ్బతీయాలని చూడడం సరికాదు. నిజానికి ప్రపంచదేశాలు ట్రంప్ తీరుపై గళమెత్తాలి. కానీ ఏ దేశం కూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. భారత్ కూడా మాటకూడా మాట్లాడడం లేదు. ఎందుకంటే ఇప్పుడు యుద్ధం ముగించకుంటే చమురు మంటలు అన్ని దేశాలను దహించి వేస్తాయి. దీంతో సామాన్య ప్రజలు అల్లాడుతారు. అమెరికా–ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమవడంతో పశ్చిమాసియాలో పరిస్థితులు మళ్లీ నివురుగప్పిన నిప్పులా మారాయి. పాకిస్థాన్ వేదికగా జరిగిన ఈ చర్చలు దాదాపు కొలిక్కి వచ్చినట్లే కన్పించినా.. చివరి నిమిషంలో వీటికి బ్రేక్ పడింది. ఇందుకు కారణం అణు కార్యకలాపాల విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవడమేనని తాజాగా తెలిసింది. 20 ఏళ్ల పాటు యురేనియం శుద్ధి నిలిపివేయాలని అమెరికా ప్రతిపాదన పెట్టగా, అందుకు ఇరాన్ నిరాకరించినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి. యురేనియం శుద్ధిని ఐదేళ్ల పాటు మాత్రమే నిలిపివేస్తామని టెహ్రాన్ చెప్పినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. ఇందుకు అగ్రరాజ్యం సమ్మతించకపోవడంతోనే చర్చలు ఆగిపోయినట్లు తెలిపాయి. వాస్తవానికి టెహ్రాన్ శాశ్వతంగా యురేనియం శుద్ధిని నిలిపివేయాలని ట్రంప్ యంత్రాంగం ముందునుంచీ డిమాండ్ చేసింది. కానీ చర్చల సమయంలో దాన్ని 20 ఏళ్లకు తగ్గించడం గమనార్హం. అయితే ఈ పీటముడి ఇలాగే ఉంటుందా...అమెరికా మళ్లీ యుద్దానికి కాలుదువ్వుతుందా అన్న ఆందోళన ప్రపంచ దేశాలను కలచివేస్తోంది. 1979 ఇస్లామిక్ విప్లవం తర్వాత అమెరికా–ఇరాన్ మధ్య ఈ స్థాయిలో అత్యున్నత స్థాయి సమావేశం జరగడం మళ్లీ ఇప్పుడే. ఇస్లామాబాద్‌లో జరిగిన ఈ భేటీలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఘాలిబఫ్ సహా ఇరుదేశాలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దాదాపు 20 గంటల పాటు ఈ చర్చలు సాగాయి. 80శాతం అంశాల్లో ఏకాభిప్రాయం కుదిరింది. ఒప్పందం దాదాపు కుదిరినట్లుగానే కన్పించింది. కానీ, కాసేపటికే అవి విఫలమయ్యాయని పాక్ ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అయితే, ఈ చర్చలు పూర్తిగా నిలిచిపోలేదని, రెండోదశ ముఖాముఖి భేటీకి ఇరుదేశాలు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అటు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా ఇదే విషయాన్ని సూచనప్రాయంగా వెల్లడించారు. డీల్ కుదుర్చుకునేందుకు తాము సుముఖంగానే ఉన్నామని ఇరాన్ తమతో చెప్పినట్లు తెలిపారు. ఈ చర్చలు సాఫీగా సాగేలా పట్టువిడుపులు ఉండాల్సిందే. దెబ్బతిన్న ఇరాన్ పునరుద్దరణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. ఎందుకంటే చమురు సంక్షోభంముదరకుండా చూసుకోవాలి. ఇప్పటికే బ్యారెట్ ధర 113 డాలర్లకు చేరింది. ఇది ఆయా దేశాలపై మోయలేని భారం చూపనుంది. అందుకే పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ప్రపంచం ఇంధన సంక్షోభంలో చిక్కుకుపోయింది దాంతో రానున్న వారాల్లో చమురు ధరలు గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉందని అమెరికా ఇంధన శాఖ మంత్రి క్రిస్‌రైట్ కూడా హెచ్చరించారు. హర్మోజ్‌లో నౌకల రాకపోకలు మొదలైనా.. రవాణా మునుపటి స్థాయికి చేరేవరకు ఈ మోత ఉంటుందని హెచ్చరించారు. హర్మోజ్‌లో నౌకల రాకపోకలు గణనీయస్థాయిలో పెరిగే వరకు ఇంధన ధరల అధికంగా ఉండొచ్చు. పెరుగుతూనే ఉండొచ్చు .కూడా ము÷ఎద్దం ముగిస్తే తప్ప చమురు ధరలు తగ్గొచ్చని అందరూ అంచనా వేస్తున్నారు. ఇక నవంబర్‌లో జరగనున్న మిడ్‌టర్మ్ ఎన్నికల వరకు ఇంధన ధరలు ఎక్కువగానే ఉండొచ్చని ఇటీవల అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా సూచనప్రాయంగా వెల్లడించారు. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో మార్చి నెలలో గల్ఫ్ దేశాల నుంచి చమురు ఉత్పత్తి భారీగా తగ్గిందని ఒపెక్ విడుదల చేసిన డేటా ప్రకారం వెల్లడవుతోంది. ఇరాక్‌లో దాదాపు 61శాతం మేర ఉత్పత్తి తగ్గింది. ఫిబ్రవరిలో రోజుకు 4.2 మిలియన్ బ్యారెళ్ల నుంచి మార్చిలో రోజుకు 1.6 మిలియన్ బ్యారెళ్లకు పడిపోయింది. కువైట్‌లో 53శాతం, యూఏఈలో 44 శాతం, సౌదీ అరేబియా 23 శాతం ఉత్పత్తి తగ్గిపోయింది. ఇక చమురు సరఫరాలో కీలకమైన పైప్‌లైన్ ఇరాన్ దాడుల్లో దెబ్బతినడంతో రోజూవారీ 7 మిలియన్ల బ్యారెళ్ల నుంచి 7 లక్షల బ్యారెళ్లకు పడిపోయిందని సౌదీ మీడియా వెల్లడించింది. మొత్తంగా ఒపెక్ దేశాలు చేసే ఉత్పత్తి 27 శాతం మేర కుంగింది. ఇదిలాఉంటే.. హర్మోజ్ జలసంధిని దిగ్బంధించాలన్న అగ్రరాజ్యం అమెరికా నిర్ణయాన్ని చైనా తీవ్రంగా తప్పుబట్టింది. జలసంధిలో తమ నౌకల కార్యకలాపాలు కొనసాగుతున్నాయని వెల్లడించింది. అందుకు తగ్గట్టే ట్రంప్ హెచ్చరికలను పట్టించుకోకుండా.. అమెరికా ఆంక్షలున్న చైనా ట్యాంకర్ హర్మూజ్‌ను దాటింది. మరిప్పుడు దీనిపై యూఎస్ నౌకాదళం ఎలా స్పందిస్తుందో తెలియాల్సి ఉంది. మొత్తంగా ఈ దోబూచులాట ఆగాలి. చమురు దేశాలు స్వేచ్ఛగా వాణిజ్యం చేసుకునే స్థితి రావాలి. అప్పుడే ప్రపంచంలో శాంతి వస్తుంది. ట్రంప్ కూడా మూర్ఖంగా ముందుకు వెళ్లకుండా ప్రపంచశాంతికి కట్టుబడి ఉండాలి.

# వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు

- చట్టసభల్లో వారి ఉనికి చాటేందుకు అవకాశం
- దేశ మహిళలకు లేఖలో ప్రధాని మోడీ వెల్లడి



న్యూఢిల్లీ, ఏప్రిల్ 14: రానున్న సార్వత్రిక ఎన్నికల నాటికి మహిళల రిజర్వేషన్లు అమలవుతాయని, దీంతో మన రాజ్యాంగం మరింత బలోపేతం అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఈ మేరకు ఆయన దేశ మహిళలకు ఓ లేఖ రాసి దాన్ని 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. ప్రస్తుతం పలు రంగాల్లో మహిళలు ముందంజలో ఉన్నారు. అదేవిధంగా చట్ట సభల్లోనూ వారి ఉనికిని చాటేందుకే ఈ రిజర్వేషన్ల ప్రక్రియ మొదలుపెట్టాం. పార్లమెంట్‌లో ఏప్రిల్ 16 నుంచి జరగనున్న మూడు రోజుల సమావేశాల్లో 'నారీ శక్తి వందనం అధినియమ్' బిల్లులో సవరణలు ప్రవేశపెడతాం. దీనిపై ఏమాత్రం ఆలస్యం జరిగినా అది భారతదేశ మహిళలకు అన్యాయం చేసినట్టే. 2029 లోక్‌సభ ఎన్నికల సమయానికి మహిళల రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని అంటూ దేశ మహిళలకు రాసిన లేఖలో మోదీ పేర్కొన్నారు. భారతదేశ కుమార్తెలు వారి హక్కుల కోసం జీవితాంతం వేచి చూడటం సబబు కాదు. చట్టసభల్లో వారి గొంతుకను గట్టిగా వినిపించే సమయం వచ్చింది. దీంతో ప్రజాస్వామ్యం కూడా దృఢంగా మారనుంది. జరగబోయే పార్లమెంట్ సమావేశానికి, రాజ్యాంగ సవరణ ఆమోదం కోసం, దేశం నలుమూలలా ఉన్న కోట్లాది మంది మహిళల ఆశీస్సులు కోరుకుంటున్నాను. మీరంతా మీ స్థానిక ఎంపీలకు లేఖ రాసి పార్లమెంట్ సభల్లో పాల్గొనాలని వారిని కోరండి' అని మోదీ ఆ లేఖలో రాసుకొచ్చారు. 2023 పార్లమెంటు సమావేశాల్లో నారీ శక్తి వందనం అధినియమ్' రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టారు. చట్ట సభల్లో మహిళల రిజర్వేషన్లకు సంబంధించిన ఈ బిల్లులో సవరణలు జరుగుతున్నాయి. లోక్‌సభలో 1/3 వంతు సీట్లను మహిళలకు కేటాయించాలని నిర్ణయించారు. అంటే మొత్తం 816 లోక్‌సభ స్థానాల్లో మహిళలకు దాదాపు 273 సీట్లను కేటాయించేలా చట్టంలో సవరణలు చేయనున్నారు.

# నోయిడా అల్లర్ల వెనుక పాక్ కుట్ర?

- 300 మంది కార్మికుల అరెస్టు..
- వేతనాల పెంపుతో యూపీ సర్కార్ దిద్దుబాటు చర్యలు



**లక్నో, ఏప్రిల్14:** నోయిడా పారిశ్రామిక ప్రాంతంలో వేతనాల పెంపు కోరుతూ కార్మికులు చేపట్టిన నిరసనలు ఒక్కసారిగా హింసాత్మక రూపం దాల్చడం వెనుక దేశ వ్యతిరేక శక్తుల ప్రమేయం ఉందన్న అనుమానాలు బలపడుతున్నాయి. ఈ అల్లర్ల వెనుక పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థల హస్తం ఉండవచ్చని ఉత్తర ప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి అనిల్ రాజ్‌భర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పక్కా ప్రణాళిక ప్రకారమే ఈ విధ్వంసం జరిగిందని, రాష్ట్రంలో అస్థిరత సృష్టించేందుకు విదేశీ శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఇటీవల నోయిడా, మీరట్‌లలో పాక్ ఉగ్రవాదులతో సంబంధాలున్న నలుగురు అనుమానితులు అరెస్టయిన నేపథ్యంలో, తాజా అల్లర్లను కూడా అదే కోణంలో దర్యాప్తు చేయాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి వెల్లడించారు. ముఖ్యంగా ముజఫర్‌నగర్‌లో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పర్యటనకు అంతరాయం కలిగించే కుట్రలో భాగంగానే ఈ అలజడి సృష్టించి ఉండొచ్చని ప్రాథమిక విచారణలో తేలిందని ఆయన పేర్కొన్నారు. సీసీటీవీ దృశ్యాల ఆధారంగా విధ్వంసానికి పాల్పడిన 300 మందిని పోలీసులు ఇప్పటికే అరెస్టు చేయగా, మరో వంద మందిని విచారిస్తున్నారు. మరోవైపు ఉద్రిక్తతలను చల్లార్చేందుకు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం కార్మికులకు భారీ ఊరటనిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. కార్మికుల కనీస వేతనాలను మూడు వేల రూపాయల వరకు పెంచుతున్నట్లు మంగళవారం ప్రకటించింది. దీని ప్రకారం నోయిడా, ఘజియాబాద్ ప్రాంతాల్లోని నైపుణ్యం లేని కార్మికుల నెలవారీ వేతనం 11,313 రూపాయల నుండి 13,690 రూపాయలకు పెరిగింది. పెంచిన ఈ వేతనాలు ఏప్రిల్ 1 నుంచే అమల్లోకి వస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే మంగళవారం కూడా నోయిడాలో కార్మికులు, పోలీసుల మధ్య ఘర్షణలు కొనసాగాయి. తక్కువ వేతనాలకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న కార్మికులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. కార్మికుల సమస్యలను వినేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఎవరూ రెచ్చగొట్టే చర్యలకు ప్రభావితం కావద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఉన్నతాధికారుల బృందం నోయిడాలో ఉండి కార్మిక సంఘాలతో సంప్రదింపులు జరుపుతోంది.

# బీహార్ సీఎం పదవికి నితీశ్ రాజీనామా

- కొత్త సీఎంగా బీజేపీకి చెందిన సమ్రాట్ చౌధరీ ఎంపిక
- నేడు ప్రమాణ స్వీకారం చేయనున్న సమ్రాట్






**పాట్నా, ఏప్రిల్ 14:** బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ ఎంపికయ్యారు. దాదాపు రెండు దశాబ్దాలు పాటు బిహార్ ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్న నితీష్ కుమార్ మంగళవారం రాజీనామా చేశారు. దీంతో బిహార్‌లో అత్యున్నత పదవిని అధిరోహించనున్న తొలి బీజేపీ నేతగా సమ్రాట్ చౌధరీ నిలిచారు. బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇప్పటివరకు బిహార్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న 57 ఏళ్ల సమ్రాట్ ఓబీసీ వర్గమైన కుష్వాహా కులానికి చెందినవారు. బిహార్‌లోని ఓబీసీ కులాలలో యాదవుల తర్వాత కుష్వాహా వర్గమే అతి పెద్దది ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలిగిన నితీష్.. కుష్వాహా కులానికి చెందిన వ్యక్తినే తదుపరి సీఎంగా ప్రకటించాలని షరతు విధించినట్టు సమాచారం. నితీష్ సలహా మేరకే బీజేపీ.. సమ్రాట్‌కు సీఎం పీఠం అప్పగించినట్టు తెలుస్తోంది. మధ్యలో కొన్ని సంవత్సరాలు మినహా 2005 నుంచి బీజేపీ, బిహార్ ప్రభుత్వంలో మైనర్ భాగస్వామిగా ఉంటూ వచ్చింది. 20 సంవత్సరాల తర్వాత బీజేపీకి చెందిన నేత బిహార్ సీఎం అయ్యారు. 243 మంది సభ్యులున్న బిహార్ అసెంబ్లీలో నితీష్ కుమార్ పార్టీకి 85 మంది ఎమ్మెల్యేలు ఉండగా, బీజేపీకి 89 మంది ఉన్నారు. కాగా, బిహార్ కొత్త సీఎం అయిన సమ్రాట్ చౌధరీ రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి . ఆయన మొదట ఆర్జేడీ ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఆ తర్వాత జేడీ (యు)లో చేరారు. ఆ తర్వాత బీజేపీలో చేరి కీలక నాయకుడిగా ఎదిగారు. ఈ రకంగా ఆయనకు బిహార్‌లోని మూడు ప్రధాన పార్టీల్లో పని చేసిన అనుభవం ఉంది. దాదాపు రెండు దశాబ్దాల పాటు బిహార్ ముఖ్యమంత్రిగా కొనసాగిన నితీష్ కుమార్ రాజీనామా చేశారు. పట్నాలో తన చివరి కేబినెట్ సమావేశానికి అధ్యక్షత వహించిన అనంతరం ముఖ్యమంత్రి పదవి నుంచి నితీష్ వైదొలిగారు. దీంతో తమ నాయకుడిని ఎన్నుకోవడానికి ఎన్డీయే శాసనసభ పక్షం సమావేశం అయ్యింది. కేంద్ర పరిశీలకుడిగా నియమితుడైన మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ సమావేశానికి హాజరు అయినట్లు సమాచారం.

# 850కి చేరనున్న లోక్‌సభ స్థానాలు

- పునర్విభజన బిల్లుకు రంగం సిద్ధం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:** దేశ రాజకీయ ముఖచిత్రాన్ని సమూలంగా మార్చే దిశగా కేంద్ర ప్రభుత్వం భారీ కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ స్థానాల సంఖ్యను ఏకంగా 850కి పెంచేందుకు రంగం సిద్ధం చేస్తూ నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లులను ఈ నెల 16న పార్లమెంటులో ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. ఈ ప్రతిపాదన ప్రకారం వివిధ రాష్ట్రాల లోక్‌సభ సీట్లను 815కు, కేంద్ర పాలిత ప్రాంతాల సీట్లను 35కు పెంచబోతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. దీనిపై గత రెండు వారాలుగా రాజకీయ వర్గాల్లో జోరుగా ఊహాగానాలు సాగుతుండగా, తాజాగా కేంద్రం ఈ ముసాయిదా చట్ట ప్రతులను ఎంపీలకు పంపి కీలక సమాచారాన్ని అందించింది. గురువారం నుంచి మూడు రోజుల పాటు జరగనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో ఈ రెండు కీలక బిల్లులను ప్రవేశపెట్టి ఆమోద ముద్ర వేయించుకోవాలని కేంద్రం భావిస్తోంది. ఈ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందిన తర్వాత కేంద్ర ప్రభుత్వం అధికారికంగా డీలిమిటేషన్ కమిషన్‌ను ఏర్పాటు చేసి సీట్ల పెంపు ప్రక్రియను పూర్తి చేయనుంది. అన్నీ అనుకున్నట్టు జరిగితే 2029 సార్వత్రిక ఎన్నికల నాటికి దేశవ్యాప్తంగా 850 ఎంపీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించే అవకాశం కనిపిస్తోంది. అన్ని రాష్ట్రాలకు సగటున లోక్‌సభ మరియు అసెంబ్లీ సీట్లను 50 శాతం మేర పెంచడం ద్వారా ప్రస్తుతం ఉన్న రాజకీయ ప్రాతినిధ్యాన్ని యథాతథంగా కొనసాగించాలని ప్రభుత్వం యోచిస్తోంది. దీనివల్ల జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపు జరిగినప్పటికీ, రాష్ట్రాల మధ్య ప్రాతినిధ్య సమతుల్యత దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ముసాయిదా ప్రతులు అందుకున్న ఎంపీలు ఈ చారిత్రాత్మక మార్పుపై ఇప్పటికే లోతుగా అధ్యయనం చేస్తున్నారు.





# నారీశక్తికి మద్దతు ఇవ్వండి

## పార్టీ అధ్యక్షులకు సీఎం చంద్రబాబు లేఖ

**అమరావతి, ఏప్రిల్ 14:** మహిళా రిజర్వేషన్ 'నారీ శక్తి వందన్' చట్ట సవరణ బిల్లుకు పార్లమెంట్‌లో మద్దతు కోరుతూ రాజకీయ పార్టీల అధ్యక్షులకు, రాష్ట్రంలోని రాజ్యసభ, లోక్‌సభ ఎంపీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లేఖ రాశారు. 2029 ఎన్నికల నుంచే చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేసేలా తీసుకువస్తున్న 'నారీ శక్తి వందన్' బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు పలకాలని లేఖలో కోరారు. జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాస రావు తదితర నాయకులకు ముఖ్యమంత్రి లేఖలు పంపారు. మహిళలకు పార్లమెంట్, విధాన సభల్లో మూడో వంతు రిజర్వేషన్లు కల్పించాలనే ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పాన్ని బలపరుద్దామని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు ప్రవేశపెట్టే ఈ నెల 16వ తేదీ భారత ప్రజాస్వా మ్యంలో చారిత్రక ఘట్టమని ముఖ్యమంత్రి అభిప్రాయ పడ్డారు. 'నారీ శక్తి వందన్ అధినియం' మహిళా సాధికారతతో పాటు దేశ ఉన్నతికి దోహదపడుతుందని తెలిపా రు. ప్రభుత్వంలో, పరిపాలనలో, చట్టసభల్లో మహిళల భాగస్వామ్యం పెరిగినప్పుడే నిజమైన ప్రగతి సాధ్యమవుతుందని నమ్ముతున్నట్లు వ్యాఖ్యానించారు. భరతమాతను పూజించే దేశంగా నారీ శక్తికి వందనం పలుకుదామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.


# పోలీసులకు శుభవార్త

## పెళ్లిళ్లు, పేరంటాలకు సెలవులు.. ఎస్పీలకు లేఖలు రాసిన డీజీపీ

**అమరావతి, ఏప్రిల్ 14:** పండగలకు, పబ్బాలకు కుటుంబాలతో గడపలేక తీవ్ర ఒత్తిడితో పనిచేసే పోలీసు సిబ్బందికి ఊరటనిచ్చేలా ఏపీ డీజీపీ కార్యాలయం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై పుట్టినరోజు, పెళ్లి వేడుకలు వంటి ప్రత్యేక సెలవులను మంజూరు చేయాలని డిజిపి కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. కానిస్టేబుల్ స్థాయి నుంచి ఉన్నతాధికా రుల వరకు అన్ని ర్యాంకుల వారికి ఈ నిబంధన వర్తిస్తుందని స్పష్టం చేస్తూ ,. రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా అన్ని జిల్లాల ఎస్పీలకు, పోలీస్ విభాగాల అధిపతులకు ఆదేశాలు పంపారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే తప్ప, సిబ్బంది కోరిన వెంటనే ఈ ప్రత్యేక సెలవును మంజూరు చేయాలని ఆయన స్పష్టంగా సూచించారు. ఈ విషయంలో ఎలాంటి జాప్యం జరగకూడదని, సెలవు మంజూరు చేయడం తప్పనిసరి అని ఆదేశాల్లో పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు తమ కుటుంబ సభ్యులతో గడిపే సమయం చాలా తక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో వారి జీవితంలో ముఖ్యమైన ఈ రెండు రోజుల్లోనైనా కుటుంబంతో సంతో షంగా గడిపేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రత్యేక సెలవుల ద్వారా సిబ్బంది మానసికంగా ఉల్లాసం పొంది, విధుల్లో మరింత ఉత్సాహంగా పాల్గొంటారని ఉన్నతాధికారులు ఆశిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయంపై పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ?. మరోవైపు పదవీ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ ప్రతిపాదనలకు సంబంధించి ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ఇప్పటివరకు కొనసాగుతున్న ఫిజికల్ (మాన్యువల్) పద్ధతిలో పెన్షన్ ప్రతిపాదనలను సమర్పించేందుకు ఈ నెల 30వ తేదీ వరకు మాత్రమే అవకాశం కల్పించారు. మే 1వ తేదీ నుంచి రిటైర్డ్ ఉద్యోగులు తప్పనిసరిగా 'నిధి' పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే తమ దరఖాస్తులను సమర్పించాలని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూశ్ కుమార్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



# నేడు ఏపీ ఇంటర్ ఫలితాలు విడుదల




**అమరావతి,ఏప్రిల్14:** ఏపీలో ఇంటర్ ఫలితాల విడుదలకు రంగం సిద్ధమైంది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలను బుధవారం ఉదయం 10.31గంటలకు విడుదల కానున్నాయి. ఈ విషయాన్ని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. ఫలితాలను వెబ్‌సైట్లలోనూ పొందొచ్చు. అలాగే, మనమిత్ర ద్వారా వాట్సప్‌లోనూ (9552300009) ఈ ఫలితాలు పొందొచ్చని మంత్రి పేర్కొన్నారు. ఏపీలో ఫిబ్రవరి 23 నుంచి ప్రారంభమైన ఇంటర్ పబ్లిక్ పరీక్షలు మార్చి 23 వరకు జరిగిన విషయం తెలిసిందే. ఈ ఏడాది ప్రథమ సంవత్సరంలో తీసుకొచ్చిన సంస్కరణల కారణంగా పరీక్షల నిర్వహణకు నెల సమయం పట్టింది. దీంతో మూల్యాంకనం పూర్తి కావడంలో కొంత ఆలస్యమైనప్పటికీ అనుకున్న సమయానికన్నా ముందే ఫలితాలను విడుదలకు సిద్ధం చేయడం విశేషం. ఏపీ ఇంటర్ ఫలితాలతో పాటు దీనికి సంబంధించిన అప్‌డేట్స్‌ను వెబ్‌సైట్ ద్వారా ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు.

# క్వాంటమ్ టెక్నాలజీ కేంద్రంగా అమరావతి

**అమరావతి, ఏప్రిల్ 14:** రేపటి ప్రపంచాన్ని శాసించే టెక్నాలజీకి కేంద్రంగా అమరావతి సాంకేతిక రంగం సంబంధించి మరో చారిత్రాత్మక ఘట్టం నమోదైంది. ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతదేశంలో మొట్టమొదటి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీని సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. దేశంలోనే తొలి క్వాంటం ఫెసిలిటీ సెంటర్‌ను సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. మంగళవారం అమరావతిలోని ఎస్‌ఆర్‌ఎం వర్సిటీ, గన్నవరం మేధాటవర్స్‌లో ఏర్పాటు చేసిన క్వాంటం టెస్ట్‌బెడ్స్‌ను ఎస్‌ఆర్‌ఎం వర్సిటీ నుంచి ముఖ్యమంత్రి ప్రారంభించారు. 1ఎస్, 1క్యూ క్వాంటం టెస్ట్‌బెడ్స్‌ను సీఎం జాతికి అంకితం చేశారు. దీంతో దేశంలోనే క్వాంటం టెస్ట్ రిఫరెన్స్ ఫెసిలిటీ కలిగిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. దీనికి టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ సహకారం అందించింది. ఈ కార్యక్రమానికి నేషనల్ క్వాంటం మిషన్ సభ్యులు సహా ఐఐటీ ప్రొఫెసర్లు, క్వాంటం రంగ శాస్త్రవేత్తలు, క్వాంటం ఇన్నోవేషన్ స్టార్టప్‌ల ప్రతినిధులు, రీసెర్చ్ స్కాలర్లు, నిపుణులు హాజరయ్యారు. ఎపిలోని వివిధ వర్సిటీలు, కాలేజీల నుంచి వర్చువల్‌గా వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.5 లక్షల మంది విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని వీక్షించారు.



టెక్నాలజీని అర్థం చేసుకుని ప్రోత్సహించే నాయకత్వం దేశానికి అవసరమని, ఆ దిశగా ప్రధాని నరేంద్ర మోడీ సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారని సీఎం చంద్రబాబు ప్రశంసించారు. సరైన సమయంలో సరైన వ్యక్తి ప్రధానిగా ఉండటం దేశానికి అదృష్టమని వ్యాఖ్యానించారు. అమరావతి క్వాంటం వ్యాలీ అభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి సీఎం ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, కార్యదర్శి అభయ్ కరాండికర్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కేవలం ఎనిమిది నెలల్లోనే ఈ క్వాంటం ఫెసిలిటీలు వాస్తవ రూపం దాల్చడం విశేషమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ..క్వాంటం టెక్నాలజీ భవిష్యత్తును నిర్ణయించే కీలక శక్తిగా మారనుందని అన్నారు. పారిశ్రా మిక రంగానికి విద్యుత్ ఎంత ముఖ్యమో, డిజిటల్ యుగానికి ఇంటర్నెట్ ఎంత అవసరమో, ఆధునిక ఆవి ష్కరణలకు క్వాంటం టెక్నాలజీ కూడా అంతే కీలకమని వివరించారు. ఈ రంగంలో ముందంజలో ఉన్న దేశాలే భవిష్యత్తును శాసించే అవకాశముందని సీఎం అన్నారు. ఈ సందర్భంగా స్వదేశీ తయారీ క్వాంటం కంప్యూటర్ దేశానికి గర్వకారణమని, అమరావతి క్వాంటం వ్యాలీ రాష్ట్రానికే కాకుండా దేశానికీ ప్రతిష్ఠను తీసుకువస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ రెండు క్వాంటం టెస్ట్ బెడ్స్ క్వాం టం ఉపకరణాలను పరీక్షించడానికి, సర్టిఫై చేయడానికి కీలక వేదికలుగా నిలవనున్నాయి. పరిశోధకులు, విద్యార్థులు, కంపెనీలు క్వాంటం టెక్నాలజీని వినియోగించుకునేలా వీటి ద్వారా అవకాశాలు విస్తరించనున్నాయి. క్వాంటం సైన్స్‌కు వందేళ్లు పూర్తయిన నేపథ్యంలో ప్రపంచ క్వాంటం దినోత్సవం రోజున ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించడం గర్వకారణమని సీఎం అన్నారు.

# మహిళాబిల్లు, డీలిమిటేషన్‌పై కూటమి నేతల భేటీ

## నేడు చంద్రబాబు నివాసంలో కీలక సమావేశం

**అమరావతి, ఏప్రిల్ 14:** మహిళాబిల్లు, డీలిమిటేషన్‌పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు .. ఉండవల్లిలోని నివాసంలో ఎన్డీఏ కూటమి పార్టీల అత్యున్నత స్థాయి సమావేశం బుధవారం సాయంత్రం జరగనుంది. ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలతో పాటు జాతీయ స్థాయి ప్రాధాన్యం ఉన్న విషయాలపై కూడా చర్చించనున్నారు. ఈ సమావేశానికి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, కూటమిలోని ఇతర ముఖ్య నాయకులు హాజరుకానున్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం, తదుపరి కార్యాచరణ, రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలపై మాట్లాడనున్నారు. ఈ సమావేశం కేవలం సాధారణ భేటీ మాత్రమే కాకుండా, భవిష్యత్తు రాజకీయ దిశానిర్దేశం చేసేలా ఉండబోతోంది. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో దీనిపై ప్రజల్లోకి వెళ్లాల్సిన విధానంపై నేతలు చర్చించనున్నారు. మహిళా సాధికారత దిశగా కూటమి ప్రభుత్వం తీసుకోబోయే వినూత్న కార్యక్రమాలపై ఓ స్పష్టమైన రూట్ మ్యాప్‌ను సిద్ధం చేయనున్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల మధ్య క్షేత్రస్థాయిలో సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడంపై దృష్టి సారించనున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంపై నేతలకు దిశానిర్దేశర చేయనున్నారు. ఉండవల్లిలోని నివాసంలో చర్చల అనంతరం, కూటమి అగ్రనేతలు అందరూ కలిసి మీడియా సమావేశం నిర్వహించే అవకాశం ఉంది. ఈ సమావేశంలో కూటమి తీసుకున్న కీలక నిర్ణయాలను అధికారికంగా ప్రకటించనున్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, మహిళా రిజర్వేషన్ వంటి చారిత్రాత్మక అంశాలపై చర్చించేందుకు మూడు పార్టీల అగ్రనేతలు ఒకే చోట చేరడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ముఖ్యంగా చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ మధ్య జరిగే ఈ భేటీ భవిష్యత్తు రాజకీయ వ్యూహాలకు వేదిక కానుంది. రేపు సాయంత్రం జరిగే ఈ ఎన్డీయే భేటీ ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అత్యంత కీలకం కానుంది. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలుపై కూటమి ప్రభుత్వం ఎలాంటి కీలక నిర్ణయాలు తీసుకుంటుందోనని ఉత్కంఠగా మారింది.

# ప్రత్యేక అవసరాల విద్యార్థులకు శిక్షణ

## ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ యాత్ర

## ప్రారంభించిన మంత్రి లోకేశ్

**అమరావతి, ఏప్రిల్ 14:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు, వారిలోని ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పేందుకు సమగ్రశిక్ష ఆధ్వర్యంలో ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ యాత్రను మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థుల బృందం ఎవరెస్ట్ అధిరోహణకు వెళ్లడం దేశ చరిత్రలోనే ఇది మొదటిసారని నారా లోకేశ్ తెలిపారు. సవాళ్లను అధిగమించి ప్రపంచాన్ని జయించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఏటా ఇలాంటి ప్రతిభావంతులను గుర్తించి, వారిని అన్నివిధాలా ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. సమగ్ర శిక్షా విభాగం ద్వారా విద్యార్థులకు శిక్షణ ఇచ్చి, ఈ సాహస యాత్రకు సిద్ధం చేశామని తెలిపారు. మంత్రి నారా లోకేశ్ ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ వారిలో స్ఫూర్తిని నింపారు. శారీరక వైకల్యం అనేది ఓ సవాలు మాత్రమేనని, మనసులో కసి, పట్టుదల ఉంటే ఎంతటి కష్టమైన పనినైనా సాధించవచ్చని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.



ఎవరెస్ట్ బేస్ క్యాంప్ చేరుకోవడం ద్వారా ఈ విద్యార్థులు ప్రపంచానికి కొత్త సందేశాన్ని ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను కేవలం ఒకసారి గుర్తించి వదిలేయడం కాకుండా, వారిని నిరంతరం ప్రోత్సహించే వ్యవస్థను నిర్మిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. విద్యార్థుల కోసం విద్యాశాఖ మరిన్ని సాహసోపేతమైన కార్యక్రమాలను రూపొందిస్తుందని తెలిపారు. ఈ బృందం నేపాల్‌లోని ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహించడానికి బయలుదేరడం ఏపీకే గర్వకారణమని, వీరు తిరిగి వచ్చే వరకు ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటుందని వెల్లడించారు. సాధారణంగా ఇలాంటి సాహస యాత్రలు క్రీడాకారులు లేదా అనుభవం ఉన్నవారు చేస్తారని కానీ, సమగ్రశిక్ష విభాగం ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం ఈ కార్యక్రమాన్ని డిజైన్ చేయడం విశేషమని తెలిపారు. ఇది విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంచుతుందని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉందని ఈ కార్యక్రమం నిరూపిస్తోందని తెలిపారు. ఎవరెస్ట్ యాత్రకు వెళ్తున్న విద్యార్థుల బృందానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు అందుతున్నాయని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

# మహానాడుపై టీడీపీ కసరత్తు

## అందుబాటులో ఉన్న నేతలతో లోకేశ్ చర్చలు

**అమరావతి, ఏప్రిల్ 14:** మేలో నిర్వహించే మహానాడుపై ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంగళవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉన్న నేతలతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. లోకేశ్‌తో భేటీకి ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, మరికొందరు కీలక నేతలు హాజరయ్యారు. మేలో జరిగే మహానాడు నిర్వహణపై ప్రధానంగా చర్చించారు. ఈసారి మహానాడును నిర్వహించడానికి శ్రీకాకుళం జిల్లా రణస్థలం, విజయనగరం జిల్లా నెల్లిమర్ల ఈ ప్రాంతాలను టీడీపీ హైకమాండ్ పరిశీలిస్తోంది. ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌కు ఈ రెండు ప్రాంతాల్లో స్థలాలు పరిశీలించాలని నారా లోకేశ్ ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల17వ తేదీన మహానాడు స్థల ఎంపికపై తుది నిర్ణయం తీసుకుంటామని లోకేశ్ స్పష్టం చేశారు. మహానాడులోపు పార్టీకి సంబంధించి అన్ని కమిటీల ఎంపికపైన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. పార్టీ జాతీయ కమిటీ, రాష్ట్ర కమిటీ, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులను కూడా ఖరారు చేస్తామని లోకేశ్ తెలిపారు. పొలిట్ బ్యూరోలో కీలక మార్పులు చేయనున్నట్లు వెల్లడించారు. మండల స్థాయి నాయకులను పొలిట్ బ్యూరోలోకి తీసుకోడానికి హై కమాండ్ ఆలోచిస్తోందని అన్నారు. అలాగే, తాజా రాజకీయ పరిణామాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఇకపై పొలిటికల్ స్ట్రాటజీపై మరింత దృష్టి పెట్టాలని ఈ సమావేశంలో లోకేశ్ నిర్ణయం తీసుకున్నారు.

# జాతీయ రహదారులపై ఓవర్‌లోడ్‌కు చెక్

## ఇక నుంచి భారీగా జరిమానా విధింపు

## నేటి నుంచే అమల్లోకి వచ్చిన నిబంధన

**న్యూఢిల్లీ,ఏప్రిల్14 :** జాతీయ రహదారులపై ఓవర్‌లోడ్‌తో వెళ్లే వాహనాలకు చెక్ పెట్టేందుకు కేంద్రం కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. ఓవర్‌లోడ్‌తో వెళ్లే వాహనాలకు విధించే జరిమానాలను కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ సవరించింది. కొత్త నిబంధనలు ఏప్రిల్ 15 నుంచి అంటే నేటినుంచే అమల్లోకి వస్తాయి. దీని ప్రకారం.. వాహనానికి అనుమతించిన బరువు కంటే అదనంగా ఉన్న భారాన్ని బట్టి జరిమానా వసూలు చేస్తారు. ఈ మేరకు నేషనల్ హైవేస్ ఫీ ఫోర్త్ అమెండ్‌మెంట్ రూల్స్, 2026ని మోర్త్ నోట్గి÷ చేసింది. 10 శాతం వరకు ఓవర్‌లోడ్‌కు ఎటువంటి జరిమానా విధించరు. 10 నుంచి 40 శాతం వరకు ఓవర్‌లోడ్‌కు సాధారణ టోల్ రుసుము కంటే 2 రెట్లు అధికంగా రుసుము వసూలు చేస్తారు. 40 శాతం కంటే ఎక్కువ ఓవర్‌లోడ్‌తో వెళితే సాధారణ టోల్ రుసుము కంటే 4 రెట్లు అధికంగా విధిస్తారు. ఓవర్‌లోడ్‌కు విధించే జరిమానాను ఫాస్టాగ్ ద్వారానే చెల్లించాల్సి ఉంటుంది. టోల్‌ఎ÷-లాజా వద్ద బరువు కొలిచే ఏర్పాటు లేకపోతే ఎలాంటి రుసుములూ ఉండవు. రహదారుల భద్రతను పెంపొందించడం, రహదారి మౌలిక సదుపాయాలను రక్షించడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది.



# అగ్నిమాపక కేంద్రంలో అగ్నిప్రమాదాలపై అవగాహన

**అగ్నిప్రమాద వారోత్సవాల్లో భాగంగా మంగళవారం చేవెళ్ల అగ్నిమాపక కేంద్రంలో అగ్నిప్రమాదాలపై చేవెళ్ల చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి, అగ్నిమాపక సీఐ రవీందర్ రెడ్డి అవగాహన కల్పించారు.**



1944 ఏప్రిల్ 14వ తేదీన ముంబాయి విక్టోరియా డాక్ యార్ట్ లో ఒక నౌకకు అగ్ని ప్రమాదం సంభవించి విధి నిర్వహణలో అసువులు బాసిన 66. మంది అగ్నిమాపక దళ సిబ్బంది స్మారకార్థం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి 20వ తేది వరకు దేశవ్యాప్తంగా అగ్నిమాపక దళ వారోత్సవాలు నిర్వహించుముంటాము. కర్తవ్య నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక దళ సిబ్బందికి జోహార్లు అర్పించడం, వారి ఆత్మశాంతికి ప్రార్థించడం, అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రలు జాగ్రత్తల చర్యల గురించి ప్రచారం చేస్తూ ప్రజలను చైతున్న వంతులను చేయడం ఈ వారోత్సవాల యొక్క ముఖ్య ఉద్దేశం. అగ్ని మనకు ఎన్నో విధాలుగా ఉపయోగపడుతుందనే మాట నిజమే కాని దానిని ఉపయోగించడంలో మనం ఏమాత్రం పొరపాటు చేస్తే అగ్నిప్రమాదం సంభవించే అవకాశం ఉంటుంది.

**అగ్ని ప్రమాద నివారణపద్దతులు పాటించండి.**

1. గృహములు:

(ఎ) జనరల్ :

1. ఇంటిలోని వస్తువులను అల్మారాల్లో షెల్ఫుల్లో సక్రమంగా వుంచండి. ఇంటిని పరిశుభ్రంగా ఉంచండి.

2. చిన్న పిల్లలకు అగ్గిపెట్టెలు, లైటర్లు, టపాకాయలు ఇతర మండే పదార్థాలను ఏవీ అందుబాటులో ఉంచవద్దు.

3. కాల్చిన సిగిరెట్లు, బీడీలు, అగ్గిపుల్లలు ఆర్పకుండా అజాగ్రత్తగా పారవేయరాదు.

4. ఐ.ఎస్.ఐ ఎలక్ట్రికల్ వైరింగ్ పరికరాలనే ఉపయోగించండి.

5. పాడైన వైర్లను వాడకండి, ఓవర్ లోడ్ వేయకండి, ఎలక్ట్రికల్ సాకెట్ నందు దాని కెపాసిటికి తగిన ప్లగ్ను మాత్రమే వాడాలి.

6. పక్కమీద పడుకుని పొగత్రాగకండి. ఇంటి నుండి ఎక్కువ రోజులు

సెలవులకు బయటికి వెళ్ళనపుడు ఎలక్ట్రికల్ మెయిన్ ఆఫ్ చేయండి. 7. టపాకాయలు కాల్చునప్పుడు నైలాను / పాలిస్టర్ దుస్తులు ధరించవద్దు.

8. ప్రమాదవశాత్తు, అగ్ని ప్రమాదం జరిగితే అర్పటానికి ఎల్లవేళలా నీటిని మీ ఇంటిలో నిల్వ చేయండి.

(బి) వంట ఇంటిలో

1. వంటింటి క్రింది, పై భాగాలలో గాలి, వెలుతురు ఉండేటట్లు చూడండి.

2. చిన్న పిల్లలను అజాగ్రత్తగా వంటగదులలో వదలరాదు.

3. చెడిపోయిన గ్యాస్ ట్యూబ్ను ఐ. ఎస్.ఐ మార్కు గల క్రొత్త ట్యూబ్లో వెంటనే మార్చండి.

4. ఎల్.పి.జి వాడకం పూర్తయిన వెంటనే రెగ్యులేటర్ వాల్వు ఆపివేయండి.

5. గ్యాస్ లీకవుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే రెగ్యులేటర్ వాల్వు ఆపివేయండి. అటువంటి సమయంలో ఎలక్ట్రికల్ స్విచ్లు ఆన్ / ఆఫ్ చేయవద్దు.

6. మండుతున్న స్టవ్లో కిరోసిన్ పోయకండి.

7. వంటగదిలో కిరోసిన్, డీజిల్, పెట్రోల్, అదనపు గ్యాస్ సిలిండర్ వంటివి. ఉంచకండి.

8. వంట చేస్తున్నప్పుడు సరియైన నూలు వస్త్రములు/ ఏప్రాన్ గాని ధరించండి.

(సి) ఇతర జాగ్రత్తలు

1. మీ దుస్తులకు నిప్పు అంటుకున్నట్లయితే పరుగెత్తవద్దు. నేలపై దొర్లండి లేదా దుప్పటి చుట్టుకోండి.

2. కాలిన శరీర భాగం మీద చల్లని నీరు పోయండి.

3. పొగతో నిండిన గదులలో మోచేతులు, మోకాళ్ళపై ప్రాకండి, ముక్కుకు, నోటికి అడ్డంగా తడిగుడ్డనుంచి గాలి పీల్చడం ద్వారా పొగ / కార్బన్ డయాక్సైడిని పీల్చకుండా ఆపవచ్చు.

2. స్కూల్స్, హాస్పిటల్స్, షాపింగ్ మాల్స్:

1. స్కూల్స్, షాపింగ్ మాల్స్ మరియు హాస్పిటల్స్ నందు ఆర్.సి.సి లేదా

కాంక్రీట్ శ్లాబులను మాత్రమే పై కప్పుగా వాడాలి.

2. ఫైర్ అలారం మరియు ఫైర్ స్మోక్ డిటెక్టర్లను అవసరమైన ప్రదేశాలలో ఏర్పాటు చేయవలెను.

3. సెల్లార్ల నందు ఆటోమేటిక్ స్ప్రింక్లర్స్ ను ఉపయోగించాలి.

4. స్కూల్స్, హాస్పిటల్స్ అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు క్షేమంగా తప్పించుకునేందుకు సరైన ప్రణాళికను రచించి అది అందరికి తెలిసే విధంగా తగు ప్రదేశాలలో వుంచాలి.

5. షాపింగ్ మాల్స్ నందు ఎలక్ట్రికల్ సామాగ్రిని ఐ.ఎస్.ఐ మార్కు కలిగిన వాటిని మాత్రమే వాడాలి

6. హాస్పిటల్స్, స్కూల్స్ నందు బయటికి వెళ్ళు మార్గాలలో (మెట్లు, తలుపుల వద్ద)ి ఆటంకాలు లేకుండా చూడాలి.

# అంబేద్కర్..అసామాన్యుడు



**రాయపోల్, ఏప్రిల్ 14:** అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసి భారత రాజ్యాంగాన్ని రూపుదిద్దిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అసామాన్యుడని పలువురు నాయకులు, అధికారులు, దళిత సంఘాల ప్రతినిధులు కొనియాడారు. మంగళవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల కేంద్రం రాయపోల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... దేశానికి ఒకే రాజ్యాంగం, సమాన హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. ఆయన ప్రసాదించిన స్వేచ్ఛ, సమానత్వం, మానవత్వం, లౌకికత్వం వంటి విలువలను స్మరించుకున్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ప్రత్యేకంగా యువత చెడు వ్యసనాలు, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సమాజంలో ఉన్నతమైన పదవులు సాధిస్తూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని, సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై నిర్భయంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సమాన సమాజ నిర్మాణానికి కట్టుబడి ఉండాలని అన్నారు.

అనంతరం మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సర్పంచుల,. దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలు ముగిసిన అనంతరం మండల కేంద్రం రాయపోల్ తో పాటు మండలం లోని బేగంపేటలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ఎస్సై మానస, మండల విద్యాశాఖ అధికారి రాజగోపాల్ రెడ్డి,ఉమ్మడి దౌల్తాబాద్ ఏఎంసీ చైర్మన్ గొల్లపల్లి కనకయ్య, కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తప్పేట సుధాకర్, బీజేపీ మండల అధ్యక్షుడు మంకిడి స్వామి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అయ్యగల్ల రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుర్ర నర్సింలు, మండల ఉపాధ్యక్షుడు సంతోష్, ప్రధాన కార్యదర్శి మల్లేశం, దళిత సంఘాల నాయకులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ చౌరస్తాలో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ

- అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం
- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక Arrive Alive కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో..
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ డాక్టర్ వినీత్ సమక్షంలో రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయడం జరిగింది.




**నారాయణపేట, ఏప్రిల్,14(సమయం న్యూస్) :** రోడ్డు భద్రతా నియమాలను పాటించడం, ఇతరులకు తెలియజేయడం, తోటి రోడ్డు వినియోగదారులను గౌరవించడం, ప్రమాదాలను నివారించడం డిఫెన్స్ డ్రైవింగ్ చేయడం వంటి అంశాలపై ప్రతిజ్ఞ చేయబడింది. ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి, రోడ్డు భద్రతకు సహకరించాలని కలెక్టర్, ఎస్పీ లు సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు.

**రహదారి భద్రతా ప్రతిజ్ఞ ...**నేను భారతదేశ పౌరుడిగా, మోటారు వాహనముల చట్టంలో పొందుపరిచిన రోడ్డు నియమ నిబంధనలను పాటిస్తానని, ఇతరులకు తెలియజేస్తానని, తోటి రోడ్డు వినియోగదారులను గౌరవిస్తానని, రోడ్డు ప్రమాదములు జరుగకుండా నా కర్తవ్యాలను శ్రద్ధతో, అంతఃకరణశుద్ధితో నిర్వహిస్తానని, రోడ్డుపై ప్రయాణించినపుడు ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘన గాని, ప్రేరేపించడం గాని లేకుండా ప్రజలందరూ మన రోడ్లపై సురక్షితంగా ప్రయాణం చేయడానికి సహకరిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను అని ప్రజలు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ కొండ శ్వేత, సత్య యాదవ్, సీఐ శివ శంకర్,ఆర్టిఓ మేఘా గాంధీ,ఎస్సై లు వెంకటేశ్వర్లు, పురుషోత్తం, కృష్ణ చైతన్య, పోలీసులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

- నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, IPS



**వికారాబాద్, ఏప్రిల్,14(సమయం న్యూస్) :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ముఖ్య అతిథిగా హాజరై, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి దిశానిర్దేశం చేసే అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళా సాధికారతకు ఆయన చేసిన కృషి వెలకట్టలేనిదని పేర్కొన్నారు. అంబేద్కర్ సమసమాజ స్థాపన కోసం పరితపించిన విశ్వమానవుడని ఎస్పీ అభివర్ణించారు. నేటి యువత, ముఖ్యంగా విద్యార్థులు అంబేద్కర్ క్రమశిక్షణను, పట్టుదలను అలవరచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆయన రచించిన రాజ్యాంగం వల్లనే నేడు ప్రతి పౌరుడికి స్వేచ్ఛ, సమానత్వం, ప్రాథమిక హక్కులు లభిస్తున్నాయని, ఆ హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ముఖ్యంగా పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ రాజ్యాంగబద్ధంగా నడుచుకుంటూ, చట్టం ముందు అందరూ సమానమే అనే సూత్రాన్ని తప్పకుండా పాటించాలని ఎస్పీ సూచించారు. రాజ్యాంగ స్ఫూర్తితో శాంతిభద్రతల పరిరక్షణలో నిబద్ధతతో పనిచేస్తూ, సామాన్య ప్రజలకు చేరువైనప్పుడే బాబాసాహెబ్‌కు మనం ఇచ్చే నిజమైన నివాళి అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ వీరేష్, ఆర్.ఐ లు నాగరాజు, శ్రీశైలం, ఎస్సైలు, ఆర్.ఎస్సైలు మరియు పోలీస్ కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని బాబాసాహెబ్ అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించారు.

# ఘనంగా నివాళులు ఆర్పించిన పూడూర్ తాహేసిల్దార్ బి.విజయ్ కుమార్

- డా.బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా విగ్రహానికి, చిత్ర పటానికి పులా మాలలు వేసి...
- ఘనంగా నివాళులు ఆర్పించిన పూడూర్ తాహేసిల్దార్ బి.విజయ్ కుమార్




**పూడూర్ మండలం, ఏప్రిల్,14(సమయం న్యూస్ :** డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వికారాబాద్ జిల్లాలోని పూడూర్ మండలం కేంద్రంలో డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మరియు తాహేసిల్దార్ కార్యక్రమంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు ఆర్పించిన పూడూర్ మండల తాహేసిల్దార్ బి.విజయ్ కుమార్.

# చిన్నారిలో అంబేద్కర్ పై అపార అభిమానం



**రాయపోల్,ఏప్రిల్14:** భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పట్ల ఓ చిన్నారి చూపించిన అపారమైన అభిమాన భావం స్థానికంగా అందరినీ ఆకట్టుకుంది. మండల కేంద్రం రాయపోల్ కు చెందిన ఉషనగల్ల కవిత శ్రీనివాస్ దంపతుల కూతురు మహా (మిల్కీ) చిన్నారి అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా చిత్రపటాన్ని స్వయంగా పూలమాలతో అలంకరించి గౌరవ నివాళులు అర్పించడం అక్కడి ప్రజల హృదయాలను హత్తుకుంది. చిన్న వయసులోనే మహనీయుల పట్ల గౌరవ భావం కలిగి ఉండటం అభినందనీయం అని పలువురు ప్రశంసించారు .చిన్నారి చేతిలోని అంబేద్కర్ ఫోటోకు వేసిన పూల మాల ప్రత్యేక ఆకర్షణగా నిలిచి,ఆ దృశ్యాన్ని చూసిన వారిని కట్టిపడేసింది. ఈ సందర్భంగా గ్రామస్తులు చిన్నారిని అభినందిస్తూ, అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన అవసరం ఉందని సూచించారు. తల్లిదండ్రులు చిన్నారికి చిన్ననాటి నుంచే మంచి విలువలు నేర్పుతున్నారని ప్రశంసలు కురిపించారు. సమానత్వం,సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ చేసిన కృషిని గుర్తు చేస్తూ, కొత్త తరాలు ఆయన బాటలో నడవాలని పలువురు ఆకాంక్షించారు.

# రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కు గడిల నరేష్ నివాళులు



**ఖమ్మం , ఏప్రిల్ 14 :( సమయం న్యూస్ ) :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం ముత్యాలమ్మ గుడి సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి భారతీయ జనతా పార్టీ ఖమ్మం వన్ టౌన్ అధ్యక్షులు గడిల నరేష్ పూల మాలలు వేసి , ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గడిల నరేష్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పోషించిన పాత్రను కొనియాడారు . మోడీ నేత్రుత్వం లోనే దళితులకు పెద్ద పీట వేయటం జరిగిందని తెలి పారు. రానున్న చట్ట సభలలో దళితులో పాటు మహిళ సాధికారత కు నారి శక్తి వం దనం పిలుపుతో చట్టసభల్లో 33% రిజర్వేషన్ కూడా కల్పించాబోతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు వీరవెల్లి రాజేష్ గుప్తా, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు కోటమర్తి సుదర్శన్, ప్రధాన కార్యదర్శి లు బండ్ల రిగాన్ ప్రతాప్, కందుల శ్రీకృష్ణ, ఉపాధ్యక్షులు చిన్ని కృష్ణ, జిల్లా నాయకులు తుమ్మ శివ, పొట్టిమూతి జనార్ద న్,మేడ సంపత్, మండల నాయకులు, పొట్టిమూతి వాణి, నాగవెల్లి ప్రభాకర్, తుమ్మ ఇందు, యెడవెల్లి సందీప్, నాయుడు శేఖర్ భాజోజి కుమార్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలి

- ఎస్సై మానస



**రాయపోల్, ఏప్రిల్ 14:** ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని రాయపోల్ ఎస్సై మానస సూచించారు. మంగళవారం మండల కేంద్రం రాయపోల్ లో నిర్వహించిన డా .బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని పేర్కొన్నారు. వాహనదారులు హెల్మెట్, సీట్‌బెల్ట్‌లను తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని హెచ్చరించారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించడం వల్ల ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందని తెలిపారు. ముఖ్యంగా యువత వేగం నియంత్రణ పాటిస్తూ జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. రోడ్డు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్‌ను వినియోగించుకోవాలని, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనాలు నడపకూడదని అన్నారు. ప్రజలందరూ బాధ్యతగా వ్యవహరిస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాసాన్ పల్లి రాజు,ఏఎంసీ చైర్మన్ గొల్లపల్లి కనకయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పెట సుధాకర్,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రవి,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుర్ర నర్సింలు,. మండల ఉపాధ్యక్షులు బందారం సంతోష్, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి మల్లేశం,పోలీసు సిబ్బంది, స్థానికులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

● అంబేద్కర్ జయంతి సభలో సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సంద బోయిన ఎల్లయ్య



**సమయం న్యూస్ గజ్వేల్ ఏప్రిల్ 14 :** డాక్టర్ బాబాసాహెబ్ భీమ్రావు అంబేద్కర్ జయంతి ఉత్సవాలను సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ తో పాటు, ఆఫీసులో మరియు రానే పరిశ్రమ వద్ద ఆర్ ఎం ఎల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగం లోని మూల సూత్రాలను తొలగించి దేశ ప్రజలపై భారాలను మోపుతుందని విమర్శించారు రాజ్యాంగబద్ధ సంస్థలు సుప్రీంకోర్టు, ఎన్నికల కమిషన్, సిబిఐ మరియు ఈ డి బిజెపి అనుబంధ సంస్థలు గా మార్చి తప్పుడు పద్ధతుల్లో వ్యవహరించడం జరుగుతుంది అని అన్నారు, ఎస్ ఐ ఆర్ ద్వారా ప్రాథమిక హక్కులు భంగం కలిగే విధంగా ప్రజల ఓటు హక్కును హరించి వేస్తుందని, ఎన్నికల సంస్కరణలు చేసి కార్పొరేట్ కంపెనీల నుండి వేల కోట్ల రూపాయలు ఎలక్ట్రోరల్స్ బాండ్స్ ద్వారా సేకరించి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాసంపదను కార్పొరేట్ కంపెనీల కట్టబెడుతుందని అన్నారు కేరళలో జరిగిన ఎన్నికల సందర్భంగా ఎన్నికల కమిషన్ రాజకీయ పార్టీలకు బిజెపి సింబల్ ఉన్న లెటర్ ను పంపించడం జరిగిందని, సుప్రీంకోర్టులో తీర్పులు ఇచ్చిన జడ్జిలను వారిని రాజ్యసభకు ఎంపిక చేశారని తనకు భిన్నంగా ఉన్న ముఖ్యమంత్రిల ను, ప్రతిపక్ష పార్టీ నాయకులను సిబిఐ ఈడిలతో దాడులు చేయించి జైలలో వేయడం భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతుందని అన్నారు. రాజ్యాంగంలో ఉన్న సమైక్య విధానాన్ని రద్దు చేస్తూ రాష్ట్రాల హక్కులు తొలగించడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ రంగం చట్టాలు, విత్తన చట్టం, నూతన విద్యుత్ సవరణ చట్టం, కార్మిక లేబర్ కోడులు రాష్ట్రాల పరిధిలో లేకుండా విధాన పరమైన మార్పులు చేసిందని అన్నారు కేంద్ర ప్రభుత్వ విధానాలతో రైతాంగం కార్మికులు పేద ప్రజలు దళితులు ఆదివాసులు బలహీన వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నరని అన్నారు రాజ్యాంగం కాపాడుకోవడం కోసం ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు రాణే మద్రాస్ లిమిటెడ్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికుల నుండి సేకరించిన సామాజిక ఉద్యమ నిధిని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య కు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వేణుగోపాల్ రంగారెడ్డి బిక్షపతి ప్రవీణ్ రాజు చంద్రశేఖర్ రెడ్డి విమల బాలరాజు యుటిఎఫ్ నాయకులు జిల్లా అధ్యక్షులు వలిహమ్మద్ సత్యనారాయణ శ్రీనివాస్ కిరణ్ రెడ్డి వెంకట్ కనకరాజు ప్రశాంత్ రవికుమార్ ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించిన**

## శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్. పట్నం మహేందర్ రెడ్డి





**తాండూర్ మున్సిపల్, ఏప్రిల్,14(సమయం న్యూస్) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా తాండూర్ బస్టాండ్ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి.ప్రపంచంలోనే పెద్దదైన భారత ప్రజాస్వామ్యం పదికాలాలు పరిడవిల్లడానికి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను సాధిద్దామని పిలుపునిచ్చిన పట్నం మహేందర్ రెడ్డి.టీపీసీసీ ప్రచార కమిటీ సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు,19 వార్డు కౌన్సిలర్ జుంటుపల్లి వెంకట్,అంబేద్కర్ యువజన సంఘం తాండూరు పట్టణ అధ్యక్షుడు వడ్డె శ్రీనివాస్, వెంకట్ రాములు నాయక్, మల్లిఖార్జున్, దేవగారి రమేష్, బిర్కిట్ రఘు తదితరులు ఆయనతో ఉన్నారు.

## అంబేద్కర్ అందరివాడు ఘనంగాజయంతి వేడుకలు



**హనుమకొండ, ఏప్రిల్ 14:** భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా హనుమకొండ అంబేద్కర్ భవన్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా సమాన హక్కులు కల్పించిన మహనీయుడని పేర్కొన్నారు. మహిళల హక్కులు, కార్మిక చట్టాలు వంటి అంశాల్లో ఆయన కృషి విశేషమని అన్నారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి, రాజ్యాంగ విలువలను కాపాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్‌పాయి తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువత అంబేద్కర్ ఆశయాల సాధన కొరకు కృషి చేయాలి

● ఎస్పీ డాక్టర్ వినీత్ IPS

● బీ. ఆర్.అంబేద్కర్ భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచే మహనీయుడు-ఎస్పీ





**నారాయణపేట, ఏప్రిల్,14(సమయం న్యూస్) :** మంగళవారం ఉదయం నారాయణపేట జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత, మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఘనంగా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ శ్రూగూ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...భీంరావ్ రాంజీ అంబేద్కర్ భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచే మహనీయుడని పేర్కొన్నారు. ఆయన ఒక ప్రతిభావంతమైన న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నాయకుడు మాత్రమే కాకుండా గొప్ప సంఘ సంస్కర్తగా కూడా సేవలందించారని తెలిపారు. ముఖ్యంగా సమాజంలో ఉన్న అంటరానితనం, కుల వివక్షను నిర్మూలించేందుకు జీవితాంతం పోరాడిన మహోన్నత వ్యక్తిగా కొనియాడారు. అలాగే, స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పనిచేసి, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించిన రాజ్యాంగ శిల్పిగా అంబేద్కర్ సేవలు అమూల్యమని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన కృషి అపారమని, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ అనే విలువలను సమాజంలో స్థాపించడంలో ఆయన పాత్ర అత్యంత గొప్పదని తెలిపారు. నేటి యువత అంబేద్కర్ ఆశయాలను లోతుగా అర్థం చేసుకుని, వాటిని ఆచరణలో పెట్టేందుకు కృషి చేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ప్రాముఖ్యత వంటి అంశాలను జీవితంలో అనుసరించి మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. యువత దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలంటే అంబేద్కర్ ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, ఆర్ఐ నరసింహ, ఆర్ఎస్ఐ శివశంకర్, ఆర్మ్డు మరియు రిజర్వు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని రచించి దేశ ప్రజలకు దిక్సూచిగా నిలిచిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

● ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.



**నారాయణపేట, ఏప్రిల్,14(సమయం న్యూస్) :** మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని జిల్లా ఎస్సి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు ఎస్పీ డాక్టర్ వినీత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్పీ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో వాడవాడలా అంబేద్కర్ విగ్రహాలను నెలకొల్పి ఆయన రచించిన రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు ఇదివరకే వివరించడం జరిగిందన్నారు. చదువు ఒక్కటే మార్గమని ఎంచుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కష్టపడి చదివి విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించి భారత రాజ్యాంగాన్ని రచించడానికి తన మేధాశక్తిని ఉపయోగించాడని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు భారత రాజ్యాంగంలో అన్ని అంశాలను పొందుపరిచి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అభివృద్ధి కొరకు ఎంతగానో కృషి చేశారని కలెక్టర్ అన్నారు. ఆనాడే విదేశాలలో విద్యానభ్యసించిన ఆయనను స్ఫూర్తిగా తీసుకొని మనం కూడా ఉన్నత విద్య కొరకు విదేశాలకు వెళ్లేంత స్థాయికి ఎదగాలని అన్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ.... ప్రపంచానికే ఆదర్శమైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. నేడు మన దేశంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలు చేయడం వల్ల అన్ని రంగాల అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతున్నదని తెలిపారు. అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ ఒక గొప్ప సందేశం, మార్గదర్శకం అని పేర్కొన్నారు. సమాజంలో ఉన్న అసమానతలు, అన్యాయాలను ఎదుర్కొంటూ ఆయన చూపిన దారిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కులమతాలకు అతీతంగా ఐక్యంగా నిలబడి, అన్యాయాలపై సంఘటితంగా పోరాడితేనే సమాజంలో సుస్థిర మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. అంబేద్కర్ ఎదుర్కొన్న కష్టాలు, అవమానాలు ఉన్నప్పటికీ ఆయన వెనుకడుగు వేయకుండా విద్యను ఆయుధంగా మార్చుకుని ఉన్నత స్థానానికి చేరుకున్నారని గుర్తు చేశారు. చదువు ఒక్కటే మనిషి జీవితాన్ని పూర్తిగా మార్చగల శక్తివంతమైన సాధనం అని ఎస్పీ స్పష్టం చేశారు. విద్య ద్వారా అవగాహన పెంపొందించి, హక్కులపై చైతన్యం పొందుతూ, సమాజ అభివృద్ధికి తోడ్పడాలని యువతను పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగి తమ లక్ష్యాలను సాధించాలని, సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సూచించారు.

అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అర్పించినవారమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ కొండ శ్వేత సత్య యాదవ్, సదాశివ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్,ఎస్ . డి.సి.రాజేందర్ గౌడ్, ఆర్ అండ్ బి ఈ.ఈ.వెంకట్రాములు,షెడ్యూల్ కులాల అధికారి అబ్దుల్ ఖలీల్,మున్సిపల్ కమిషనర్, నరసయ్య, సి పి.ఓ.కాగా వాహన్, డి .పి. ఆర్.ఓ.రషీద్,ఘా మేఘా గాంధీ, కౌన్సిలర్ మహేష్, సంఘం నాయకులు, శరణప్ప, ఆశప్ప, కృష్ణ, సూర్యకాంత్,ఈశ్వరమ్మ, మాధవ సోఫీ, రమేష్,విద్యార్థులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన వంటేరు ప్రతాప్ రెడ్డి



**సమయం న్యూస్ గజ్వేల్ ఏప్రిల్ 14 :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బలహీనవర్గాల ఆశాజ్యోతి అన్నారు. భారత రాజ్యాంగ శిల్పి, సామాజిక న్యాయానికి చిరస్మరణీయమైన చిహ్నం అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ ఆశయాలని ప్రతి పౌరుడు కొనసాగించాలని పౌరులను కోరారు. భారతదేశంలోని సకల మతాలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తాయన్నారు. సకల జనుల వాడు అంబేద్కర్ అని అన్నారు అంబేద్కర్ గారి ఆశయాలను కొనసాగించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి అన్నారు భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 3 అనే అంశం లేకపోతే ఈరోజు తెలంగాణ రాష్ట్రం సిద్ధించేది కాదని అన్నారు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో కేసీఆర్ అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకొని అంబేద్కరిజాన్ని ఆదర్శంగా తీసుకుని చావు నోట్లో తలపెట్టి కెసిఆర్ అనేక పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు అంబేద్కరిజమంటే నిరంతర అధ్యాయనం, అలుపెరుగని పోరాటం, ఆయన యువతకు చదువు, సమీకరించు, పోరాడు అనే నినాదం ఇచ్చారన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం భారతదేశానికి బలమైన పునాది అని అన్నారు, సామాజిక అసమానతలు, కుల వివక్ష ఆర్థిక వెనుకబాటుతనం తొలగించేందుకు అంబేద్కర్ జీవితాంతం పోరాటం చేశారు అన్నారు, ప్రతి పౌరునికి సమాన హక్కులు, మన అవకాశాలు కల్పించేందుకు రూపొందించిన చట్టపరమైన వ్యవస్థ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు .ఒకరి కష్టాన్ని మరొకరు పంచుకోవడం, కుల మతాల అడ్డగోడలు లేని సమాజాన్ని నిర్మించడమే అంబేద్కర్ గారి కళ అన్నారు పుస్తకాలు లేని ఇల్లు, కిటికీలు లేని గది లాంటిదని నమ్మిన అంబేద్కర్ తన వ్యక్తిగత గ్రంథాలయంలో 50 వేలకు పైగా పుస్తకాలు ఉండేవని తెలిపారు. సంపదలో ఎక్కువ భాగం పుస్తకాలకే వెచ్చించిన ఆయన , జ్ఞానమే ఆయనకు అసలైన సంపద అని, ఇది మాత్రమే మనిషిని బానిసత్వం నుంచి విముక్తిని చేయగలదని అది అంబేద్కర్ నిరూపించి యావత్ ప్రపంచానికే చాటి చెప్పారని తెలిపారు.

డిగ్రీల కోసం కాకుండా జ్ఞానం కోసం చదవాలని విద్యార్థులను కోరారు.

**ప్రతి పౌరుని జీవితాల్లో వెలుగులు నింపిన త్యాగశీలి అంబేద్కర్ అన్నారు.**

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అన్ని రకాల మౌలిక సదు-పాయాలు కల్పిస్తూ, తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా సకల హక్కులతో అభివృద్ధి చేసిన ఘనత కేసిఆర్ ది అన్నారు,

ప్రస్తుత కాంగ్రెస్ రేవంత్ రెడ్డి పాలన భారత రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగా ఉందన్నారు. నేడు అబద్దాల పునాదుల మీద ఏర్పడిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ గారి ఆశయాలను తుంగలో తొక్కుతున్నారని మండిపడ్డారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ చైర్పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్మన్ పద్మాబాయి నర్సింగరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, కౌన్సిలర్ లు స్వప్న సురేష్, మామిడి శ్రీధర్, కాముణి మురళి, మాజీ కౌన్సిలర్లు గుంటూకు రాజు, తలకొక్కుల దుర్గాప్రసాద్, మరికంటి కనకయ్య, పంబాల శివ, బొగ్గుల చందు, జెడ్పిటిసి బొల్లారం ఎల్లయ్య, పంగ మల్లేశం, పొన్నాల కుమార్, అటుకూరి రాములు,మన్నె కృష్ణ, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ మల్లయ్య, గాలింక నర్సింలు, కిష్టాపూర్ మాజీ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, దళిత సంఘాల నాయకులు తదితరులున్నారు

# వికారాబాద్‌లో ఘనంగా రెండవ రోజు 'అరైవ్ అలైవ్' కార్యక్రమం

- రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేసిన తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,
- జిల్లా కల్లెక్టర్ దీపక్ తివారీ మరియు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపీఎస్ ప్రజలు, ఇతర అధికారులు.





**వికారాబాద్, ఏప్రిల్,14(సమయం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల లి"ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక"లిలో భాగంగా నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" (ూాతీతీఱజవ ూాశ్రీఱజవ) కార్యక్రమం రెండో రోజుకు చేరుకుంది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని, వికారాబాద్ జిల్లా పోలీస్ యంత్రాంగం మరియు రవాణా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం వికారాబాద్ పట్టణంలోని యెన్నెపల్లి చౌరస్తాలో భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు మరియు ఈ సందర్భంగా అక్కడ ఉన్న అంబేద్కర్ విగ్రహం సాక్షిగా, ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తామని అధికారులతో కలిసి ప్రజలందరూ రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ,జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. డా,బిఆర్ అంబేద్కర్ గారికి నివాళులు అర్పించి ఇట్టి కార్యక్రమం ప్రారంబించడం జరిగింది.స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ, రహదారి ప్రమాదాలకు 'మద్యం సేవించి వాహనం నడపడం' ప్రధాన కారణమని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూనే, మానసిక దృఢత్వంతో బాధ్యతగా వాహనాలు నడపాలని సూచించారు. "మారుమూల ప్రాంతాల వరకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచాలి. ముఖ్యంగా య-ువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తున్నాను. అందరూ బాధ్యతగా వ్యవహరించినప్పుడే ప్రమాద రహిత జిల్లా సాధ్యమవుతుంది" అని స్పీకర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి పౌరుడు క్రమశిక్షణతో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పిలుపునిచ్చారు. రహదారి భద్రతను మెరుగుపరిచేందుకు అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహిస్తున్నామని, గ్రామ స్థాయిలో కూడా రోడ్డు సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేశామని తెలిపారు.జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ, రోడ్డు భద్రతపై సామాజిక చైతన్యం తీసుకురావడంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, డ్రైవర్ల సంఘాలు మరియు స్వచ్ఛంద సంస్థలు చురుగ్గా పాల్గొనాలని కోరారు. జిల్లాలోని గత ప్రమాద గణాంకాలను పరిశీలించి, అత్యధికంగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించామని, అక్కడ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. పౌరుల ప్రాణాల రక్షణే ధ్యేయంగా పోలీస్ యంత్రాంగం పనిచేస్తుందని, ప్రమాద రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం అని ఎస్పీ స్పష్టం చేశారు.

# ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

- అంటరానితనం, కుల వివక్షత లేని సమాజం కోసం డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ గారి ఆశయాలు కొనసాగించాలి.
- యువతి అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి.
- ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్,
- భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలి,
- కుల వివక్షత నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి,
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్.



**మహబూబాబాద్ ఏప్రిల్14( సమయం న్యూస్) :** అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని కోర్టు సెంటర్లో భారత రత్న బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అనంతరం నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు.రోడ్డు భద్రతా నియమాలను పాటించడం, ఇతరులకు తెలియజేయడం, తోటి రోడ్డు వినియోగదారులను గౌరవించడం, ప్రమాదాలను నివారించడం వంటి అంశాలపై ప్రతిజ్ఞ చేయబడింది.ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి, రోడ్డు భద్రతకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. ద్వారా ప్రజల్లో రహదారి భద్ర తపై అవగాహన పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని తెలియజేశారు.

**రహదారి భద్రతా ప్రతిజ్ఞ** ...నేను భారతదేశ పౌరుడిగా, మోటారు వాహనముల చట్టంలో పొందుపరిచిన రోడ్డు నియమ నిబంధనలను పాటిస్తానని, ఇతరులకు తెలియజేస్తానని, తోటి రోడ్డు వినియోగదారులను గౌరవిస్తానని, రోడ్డు ప్రమాదములు జరుగకుండా నా కర్తవ్యాలను శ్రద్ధతో, అంతఃకరణశుద్ధితో నిర్వహిస్తానని, రోడ్డుపై ప్రయాణించినపుడు ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘన గాని, ప్రేరేపించడం గాని లేకుండా ప్రజలందరూ మన రోడ్లపై సురక్షితంగా ప్రయాణం చేయడానికి సహకరిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను.అనంతరం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో కుల సంఘాల ప్రతినిధులు జిల్లాలోని ప్రజలు అన్ని విభాగాల సిబ్బంది తో కలిసి అంబేద్కర్ జయంతి వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు, ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ మాట్లాడుతూ ప్రస్తుత యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆశయాల కలుగునంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు సాగాలని ఆయన చూపిన అంటరానితనం, కుల వివక్షత తదితర అంశాలపై ఇప్పటికీ చేస్తున్న కృషి ఆయన చలివే అని అన్నారు, యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా తల్లిదండ్రులను గౌరవిస్తూ మంచి ఉన్నతమైన చదువులు చదివి గొప్ప స్థాయికి చేరుకోవాలని అన్నారు, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ప్రజలకు అత్యంత ముఖ్యమైన పథకాలు అంశాలను చేరవేస్తూ అవగాహన కల్పిస్తుందని అన్నారు రోడ్, ఫుడ్ సేఫ్టీ, డ్రగ్స్ నిర్మూలన, వైద్య శిబిరాలు, తదితర ప్రత్యేక ప్రణాళిక ద్వారా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ పథకాలను అమలు చేస్తుందన్నారు,జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రపంచంలో అన్ని దేశాలకు ఆదర్శం భారత రాజ్యాంగం అని రాజ్యాంగం ద్వారా ఏర్పడిన యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అత్యున్నతమైన స్థానంలో ఉన్నటువంటి యూపీఎస్సీ రాజ్యాంగం ద్వారానే ఏర్పడిందని, అట్టి సంస్థ ద్వారా దేశంలోనే అత్యున్నత సర్వీసులలో ఉత్తీర్ణత పొంది ప్రజలకు సేవ చేయడం ద్వారా ఆయన ఆశయాలను కొనసాగించడం జరుగుతుందని అన్నారు, మహిళలు అన్ని వర్గాల ప్రజలకు ఓటు హక్కు కచ్చితంగా ఉండాలనే అంబేద్కర్ గారి ఆలోచన రాజ్యాంగం ద్వారా అమలు జరిగిందని గుర్తుకు చేశారు, కొన్నిచోట్ల గ్రామీణ ప్రాంతాలలో కుల వివక్షత నిర్మూలనకు ఖచ్చితంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు, గ్రామపంచాయతీలు, స్థానిక సంస్థలు లోకల్ బాడీలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి కార్యక్రమాలను నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు,కోర్ట్ సెంటర్, కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి పాటల ద్వారా అందరిని ఆకట్టుకున్నారు,ఈ సభలో పాల్గొన్న వివిధ కుల సంఘాల ప్రతినిధులు మహిళా ప్రతినిధులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా తమ సందేశాలను సూచనలను, సలహాలను అందించారు,ఈ జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, మహబూబాబాద్ పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ గుగులోతు జ్యోతి, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, కౌన్సిలర్లు, కుల సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు మహిళా ఉద్యోగులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక వారోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ




**భూపాల పల్లి ఏప్రిల్14( సమయం న్యూస్). :** జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో మంగళవారం నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో భాగంగా అగ్నిమాపక వారోత్సవాల వాల్ పోస్టర్‌ను స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్ సంయుక్తంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా అగ్నిమాపక అధికారి కె.వి. సతీష్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి ఏప్రిల్ 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వారోత్సవాల్లో భాగంగా వివిధ అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు .మొదటి రోజు స్థానిక అగ్నిమాపక కేంద్రంలో స్టాల్ ఏర్పాటు చేసి అగ్నిమాపక అమరవీరులకు మౌనం పాటించి నివాళులు అర్పించినట్లు తెలిపారు. రెండవ రోజు ప్రజా ప్రదేశాల్లో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు.మూడవ రోజు గృహాల్లో జరిగే ఎల్పిజి మరియు విద్యుత్ అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని, నాలుగవ రోజు ఆసుపత్రుల్లో అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.ఐదవ రోజు పెట్రోల్ బంకులు, ఎల్పిజి గోడౌన్లు మరియు పరిశ్రమల్లో అగ్ని ప్రమాదాల నివారణ చర్యలపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఆరవ రోజు ఫంక్షన్ హాళ్లు, పాఠశాలలు, కళాశాలలు, సినిమా థియేటర్లు మరియు బహుళ అంతస్తుల భవనాల్లో అగ్ని ప్రమాదాల సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలపై కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు.చివరిగా ఏడవ రోజు పాఠశాల, కళాశాల విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణపై వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేస్తామని తెలిపారు.వారం రోజులపాటు జరిగే అగ్నిమాపక వారోత్సవాలను ప్రజలు భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అదనపు ఎస్పీ నరేష్, బీసీ డెవలప్మెంట్ అధికారి ఇందిరా, స్థానిక అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, మహదేవ్‌పూర్ అగ్నిమాపక అధికారి రవి, అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉట్నూరు మండలంలో ఎస్ . సి.బాలుర వసతి గృహం పరిశీలన

- విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి





**ఉట్కూర్ మండలం, ఏప్రిల్,14(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా, ఉట్కూరు మండల కేంద్రంలోని షెడ్యూల్డ్ కులాల బాలుర వసతి గృహాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ సంయుక్తంగా పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులు వసతి గృహంలోని బాత్రూమ్‌లు, నివాస గదులు, వంటశాల తదితర సదుపాయాలను సమగ్రంగా పరిశీలించారు. ముఖ్యంగా విద్యార్థులు బాత్రూమ్‌లను ప్రతిరోజూ సక్రమంగా ఉపయోగిస్తున్నారా లేదా బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందా అని అడిగి తెలుసుకున్నారు. పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.అనంతరం విద్యార్థులతో సమావేశమై వారి దినచర్య గురించి తెలుసుకుని, చదువుపై దృష్టి సారించాలని, సమయపాలన పాటించాలని సూచించారు.చదువుతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని, శారీరక మరియు మానసిక ఆరోగ్యం కోసం క్రీడలు ఎంతో అవసరమని తెలిపారు.తదుపరి విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వంటల నాణ్యత, ఆహారపు మెనూ గురించి వివరాలు తెలుసుకున్నారు. ఆహారం పోషకాహారంతో కూడి ఉండేలా చూడాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.అనంతరం విద్యార్థులతో కలిసి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందించిన సినిమా వీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ...విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా వసతి గృహాల్లో అన్ని మౌలిక సదు-పాయాలు మెరుగుపరచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు అందించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. పరిశుభ్రత, క్రమశిక్షణ, సమయపాలన ప్రతి విద్యార్థి జీవితంలో కీలకమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ ..విద్యార్థులు మంచి పౌరులుగా ఎదగాలంటే విద్యతో పాటు నైతిక విలువలు కూడా అవసరమని తెలిపారు. క్రమశిక్షణతో జీవనం గడిపితే జీవితంలో విజయాలు సాధించవచ్చని చెప్పారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లలకు ఎస్. ఎ. రైటింగ్, లో పాల్గొన్న పిల్లలకు ప్రైజ్ లు డిస్ట్రిబ్యూషన్ చేసినారు.ఈ కార్యక్రమంలో ఉట్కూరు సర్పంచ్ రేణుక, ఈ.డి.ఎస్.సి.కార్పొరేషన్ అబ్దుల్ ఖలీల్, తహసీల్దార్ రవి౼ాంఃు, పరమేశ్, వెంకటేశ్ వార్డెన్, సి.ఐ.ఎస్.ఐ.సంబంధిత శాఖల అధికారులు, వసతి గృహ సిబ్బంది మరియు ఇతరులు పాల్గొన్నారు.


# రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం.



**పాలకుర్తి ఏప్రిల్14( సమయం న్యూస్) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈరోజు పాలకుర్తిలో రవాణా శాఖ మరియు పోలీస్ శాఖ సంయుక్తంగా రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా పాలకుర్తి లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన పురస్కరించుకొని వాహనదారులతో రోడ్డు భద్రత అవగాహన ప్రతిజ్ఞ చేయించడం జరిగింది మరియు రహదారులపై జీబ్రా క్రాసింగ్ పెయింటింగ్ వేయించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఏసీపీ ఏ నరసయ్య, ఎస్సై పవన్, ఏ ఎమ్ వి ఐ మహేష్ గౌడ్, డి ఈ సతీష్ కుమార్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# వి బై ఇంటర్నేషనల్ స్కూల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు

- ఉచిత కంటి దంత వైద్య పరీక్షలు



**ఖమ్మం ,ఏప్రిల్ 14 : ( సమయం న్యూస్ )** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం ఖానాపురం హవేలీ , రోడ్డు నెంబర్ 17 ప్రశాంతి నగర్ లో గల వి బై ఇంటర్నేషనల్ స్కూల్లో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి , నివాళులర్పించారు. సీనియర్ అడ్వకేట్ మహమ్మద్ జహీర్ అలీ ప్రత్యేక అతిథిగా హాజరై , అంబేద్కర్ కు నివాళులు అర్పించి , కార్యక్రమంలో పాల్గొన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ నాలుగవ డివిజన్ కార్పొరేటర్ దండా జ్యోతి , ఐదవ డివిజన్ కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు లు ముఖ్య అతిథులుగా హాజరై విగ్రహాన్ని ప్రారంభించారు. వి బై ఇంటర్నేషనల్ స్కూల్ కరస్పాండెంట్ ఫిరంగి సౌజన్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఉచిత మెడికల్ క్యాంపును తలపెట్టారు. శరత్ మాక్సి విజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్ఆధ్వర్యంలో కంటి పరీక్షలు , శ్రీకరి మల్టీ స్పెషాలిటీడెంటల్ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత కంటి , దంత వైద్య పరీక్షలను నిర్వహించారు. కాస్మటిక్ డెంటల్ సర్జన్ డాక్టర్ మధు వర్మ ఆకుల ఆధ్వర్యంలో దంత పరీక్షలు అనంతరం అవసరం ఉన్నవారికి .మందులను పంపిణీ చేశారు. సుమారు వందమందికి దంత వైద్య పరీక్షలు తలపెట్టగా శరత్ మాక్సి విజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆసుపత్రి సిబ్బంది క్యాంప్ కోఆర్డినేటర్ బి. విక్రమ్ సింగ్ , డి. వెన్నెల , డి. లెనిన్ ఆధ్వర్యంలో మాత 180 మందికి కంటి పరీక్షలు నిర్వహించి , 40 మందికి ఉచితంగా కళ్ళజోళ్ళు , పదిమందికి ఆపరేషన్లు అవసరమని గుర్తించి హాస్పిటల్కు రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు హాజరై కంటి , దంత వైద్య సేవలు వినియోగించుకున్నారు .

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు.

● టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు.RTO మేఘా గాంధీ

● జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS ఆదేశాల మేరకు



**నారాయణపేట, ఏప్రిల్,14(సమయం న్యూస్) :** "అరైవ్ అలైవ్" కార్యక్రమం భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రజలకు ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్టిఓ మేఘా గాంధీ,ఎస్సై వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఎస్సై కృష్ణ చైతన్య లు కలిసి జిల్లా కేంద్రంలోని ప్రమాదాలకు కారణమవుతున్న బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి, అక్కడ రోడ్డు ప్రమాదాలు తగ్గించే దిశగా పలు చర్యలు చేపట్టారు. ముఖ్యంగా వాహనదారులు వేగం తగ్గించేలా రంబుల్ స్ట్రిప్స్ వద్ద తెల్లరంగు పూత వేయడం ద్వారా అవి స్పష్టంగా కనిపించేలా చేసి, డ్రైవర్లు అప్రమత్తంగా ఉండే విధంగా చర్యలు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం, అధిక వేగం మరియు ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం వల్లనే జరుగుతున్నాయని తెలిపారు. బ్లాక్ స్పాట్స్ గుర్తించి అక్కడ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు.ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగించడం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం, మొబైల్ ఫోన్ వినియోగం చేయకుండా డ్రైవింగ్ చేయడం వంటి ప్రాథమిక నియమాలను పాటించాలని సూచించారు. అలాగే రాత్రి సమయంలో హై బీమ్ వినియోగాన్ని తగ్గించాలని, గ్రామీణ ప్రాంతాలలో జాగ్రత్తగా వాహనాలు నడపాలని కోరారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, "ూతీతీఱజవ ూశ్రీఱజవ" కార్యక్రమం లక్ష్యం ప్రమాద రహిత సమాజం నిర్మాణమని తెలిపారు. ప్రజల సహకారం ఉంటేనే రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నియంత్రించగలమని చెప్పారు.ఈ కార్యక్రమంలో పోలీసులు, ట్రాఫిక్ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ అనంతరం బ్లాక్ స్పాట్స్ పరిశీలన

● కోస్గి సీఐ సైదులు

● జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS ఆదేశాల మేరకు "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా....



**కోస్గి మున్సిపల్, ఏప్రిల్,14(సమయం న్యూస్) :** కోస్గి పట్టణంలో రోడ్డు భద్రతపై అంబేద్కర్ చౌరస్తా వద్ద కోస్గి సీఐ సైదులు, ఎస్సై బాలరాజు ఆధ్వర్యంలో ప్రజలతో రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్రజలకు ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.తదుపరి నాచారం శివారులోని రహదారిపై ప్రమాదాలకు కారణవ-ఎవుతున్న బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు సీఐ సైదులు తెలిపారు. ప్రమాద ప్రాంతాల్లో హెచ్చరికలు, వేగ నియంత్రణ చర్యలు తీసుకుంటూ వాహనదారులు అప్రమత్తంగా ఉండేలా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సీఐ సైదులు మాట్లాడుతూ...రోడ్డు ప్రమాదాలు అధిక వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ మరియు ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం వల్లనే జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తేనే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని చెప్పారు.హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపకూడదని, కార్లలో సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని హెచ్చరించారు. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం చేయడం ప్రమాదకరమని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ రహదారులపై మలుపులు, అంధప్రదేశాలు ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున మరింత జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు."అరైవ్ అలైవ్" కార్యక్రమం ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెంచడమే లక్ష్యమని, ప్రజల సహకారం ఉంటేనే ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించగలమని సీఐ సైదులు తెలిపారు.ఈ కార్యక్రమంలో హైవే అథారిటీ అధికారి సోమ శేఖర్, పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు మరియు యువత పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఉప ముఖ్యమంత్రి పిసిసి అధ్యక్షుల ఘన నివాళి



**ఖమ్మం , ఏప్రిల్ 14 : (సమయం న్యూస్ ) :** జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవ రెడ్డి భవనంలో పార్టీ కార్యకర్తల పదవుల ప్రమాణ ఉత్సవ కార్యక్రమంలో హాజరైన అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ , రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో కలిసి , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉగ్రహానికి పూలమాలలు వేసి , నివాళులు అర్పించారు,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరం జడ్పీ సర్కిల్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో పాటు పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# డాక్టర్ అంబేద్కర్‌కు ఘన నివాళులర్పించిన...తెలంగాణ రాష్ట్ర శాసన సభా పతి

● డాక్టర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన...

● తెలంగాణ రాష్ట్ర శాసన సభా పతి జి. ప్రసాద్ కుమార్



**వికారాబాద్, ఏప్రిల్,14(సమయం న్యూస్) :** అణగారిన వర్గాల ప్రజలు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో సమాన అవకాశాలను అందిపుచ్చుకుని అభివృద్ధి పథంలో నడవడానికి డా. బి. ఆర్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ బద్ధమైన రిజర్వేషన్లు కారణమని తెలంగాణా రాష్ట్ర శాసన సభా పతి అన్నారు.మంగళవారము పట్టణం లో రైల్వే స్టేషన్ దగ్గర ఉన్న డాక్టర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్సి అభివృది అధికారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశం లో సభాపతి మాట్లాడుతూరాజ్యాంగ ప్రదాత, దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల ఆత్మబంధువు, భారతరత్న డాక్టర్. భీం రావు అంబేద్కర్ భారతదేశంలో సామాజిక మార్పులకు కారణమైన సంఘ సంస్కర్త జ్యోతిబా పూలే, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, పేదల పక్షపాతి బాబు జగ్జీవన్ రామ్ గార్లు జన్మించింది ఎప్రిల్ నెలలోనే అని ,స్వతంత్ర్య భారతదేశానికి తొలి న్యాయశాఖ మంత్రిగా పనిచేసిన అంబేద్కర్ సమాజాన్ని కదిలించాడని , సమాజంతో పాటు రాజ్యమే కదిలిందని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది గాంధీవలన అయితే, స్వతంత్ర భారత దేశ పరిపాలన సజావుగా జరగడానికి, దేశ పౌరులు శాంతి పూర్వకంగా బతకడానికి అవసరమైన రాజ్యాంగ రచనలో కీలకపాత్ర పోషించిన వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. రాజ్యాంగంలో కల్పించిన చిన్న రాష్ట్రాల ఏర్పాటు అంశం తోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, అంబేద్కర్ అనేది ఒక పేరు కాదు, అది ఈ దేశ ప్రజల జీవన రేఖ. దళిత, బడుగు బలహీన వర్గాల జీవితాలకు వెలుగును ఇచ్చిన సూర్యుడు అంబేద్కర్ , దేశంలో అట్టడుగు వర్గాలు విద్య, ఉద్యోగాలలో తమ వాటాను పొందుతూ, రాజకీయ రంగాలలో కీలకమైన పదవులలో ఉంటున్నారు అంటే దానికి కారణం అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లు మాత్రమేనని అన్నారు.అంబెడ్కర్ కల్పించిన రాజ్యాంగం హక్కుల ద్వారా ఈరోజు దేశంలోని ప్రతి పౌరుడుకి సామాజికంగా, ఆర్థికంగా రాజకీయంగా సమానమైన అవకాశాలు అందుతున్నాయని అన్నారు.పూరి గుడిసెలో, గిరిజన గూడేలలో పుట్టిన వారు కూడా దేశ అత్యున్నత పదవులు పొందుతున్నారు అంటే దానికి ఏకైక కారణం అంబేద్కర్ అందించిన రిజర్వేషన్లు అనే బ్రహ్మాస్త్రం అని అన్నారు.ఆయన రాసిన రాజ్యాంగం వల్లనే నేను ఈ రోజు రాష్ట్రంలో అత్యున్నత పదవి అయిన శాసనసభ సభాపతి అయ్యాను. జీవనది ఎల్లప్పుడూ ఎలా ప్రవహిస్తుందో అలాగే అంబెడ్కర్ విజ్ఞానం శతాబ్దాల పాటు ఈ దేశ యువతకు స్ఫూర్తిని ఇస్తుందని అన్నారు. రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులు, స్వేచ్ఛ స్వాతంత్ర్యం, సంక్షేమ కార్యక్రమాల అమలు అందరికీ అందినపుడే అంబేద్కర్ కన్న కలలు నెరవేరుతాయని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేశంలోనే మొదటిసారిగా నేను శాసనసభ సభాపతి స్థానంలో ఉండగా తెలంగాణలో ఎస్సి వర్గీకరణ అమలు ప్రారంభిం చామన్నారు.దళిత, గిరిజన, బీసీ బిడ్డలు వసతి పొందే సంక్షేమ హాస్టల్ లో గతంలో ఎప్పుడూ లేని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 200 శాతం కాస్మొటిక్ చార్జీలను, 40 శాతం మెస్ చార్జీలను పెంచింది.రాష్ట్రంలోని ప్రతి నియోజకవ ర్గంలో రెండు వందల కోట్లతో ఇరవై ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మిస్తున్నారు.దీనితో పేద దళిత, గిరిజన, బీసీ వర్గాల పిల్లలకు కార్పోరేట్ స్థాయి విద్య అందుతుంది.ఒకటవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు ఉదయం పూట అల్పాహార పథకం, ఇంటర్ మీడియట్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్ సిలిండర్, పేదల ఇళ్ళకు ఉచితంగా కరంటు సరఫరా, కొత్త రేషన్ కార్డులు మంజూరు, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, రాష్ట్రంలోని అన్ని కుటుంబాలకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా, డ్వాక్రా మహిళలకు ఉచితంగా రుణాలు ఇవన్ని కూడా సమాజంలో మెజారిటీగా ఉన్న సబ్బండ వర్గాల ప్రజలకు సామాజికంగా, ఆర్థికంగా అండగా ఉంటున్నాయని,అంబేద్కర్ పోరాట స్ఫూర్తితో నేటి యువత తమ జీవిత లక్ష్యాలను సాధించి ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరుకుంటున్నానని, అప్పుడే వారికి మనం నిజమైన నివాళులు అర్పించిన వాళ్ళం అవుతామన్నారు.పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి దిక్కు చూపిన, కుల మతాల కతీతంగా సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుబావుడు ,డాక్టర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు అయన ఆశయాలను ఆచరించి సమాజ అభివృధి కి కృషి చేయాలనీ సూచించారు.ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా ఎస్.పి స్నేహ మెహ్రా, అడిషనల్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య, జాడ్ పి సి ఇ ఓ సుదీర్, మార్కెట్ కమిటి చైర్మెన్ , వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్లు, ఉత్సవ కమిటి సభ్యులు రామ చందర్, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సవాళ్ల మధ్య సంక్షేమం, అభివృద్ధి రెండూ సమాంతరంగా అమలు

● మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం, ఏప్రిల్ 14 : ( సమయం న్యూస్ ) :** ఆర్థిక సవాళ్ల మధ్య సంక్షేమం, అభివృద్ధి రెండూ సమాంతరంగా అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రిపొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.మంగళవారం మంత్రి, సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని కల్లూరు మండలం చెన్నూరు గ్రామంలో సుమారు 200 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అంత అనుకూలంగా లేకపోయినా పేదల సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం సమాంతరంగా ముందుకు తీసుకెళ్తోందన్నారు. యంగ్ ఇండియా పాఠశాలలు అలాంటి ప్రధాన అభివృద్ధి కార్యక్రమాల్లో ఒకటని, ప్రతి పాఠశాల సుమారు 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించబడుతున్నదని తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన జరగడం ఎంతో ఆనంద దాయకమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలతో సుమారు 100 యంగ్ ఇండియా పాఠశాలలను నిర్మిస్తుండగా, ఖమ్మం జిల్లాలో సుమారు 5 పాఠశాలలు నిర్మాణంలో ఉన్నాయని చెప్పారు. ప్రతి పాఠశాల సుమారు 2500 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా రూపుదిద్దుకుంటుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల విద్యార్థులకు ఉత్తమ విద్యా అవకాశాలు కల్పించడం లక్ష్యమన్నారు.సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా యంగ్ ఇండియా పాఠశాలకు శంకుస్థాపన జరగడం చాలా ఆనంద దాయకమని తెలిపారు.అనంతరం తల్లాడ మండలం బాలపేటలో 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని, తల్లాడ గ్రామంలో 50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవనాన్ని మంత్రి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ వసుందర, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, మిషన్ భగీరథ ఇఇ లు పుష్పవతి, వాణిశ్రీ, తహసీల్దార్లు బ్రహ్మేశ్వర్ రావు, కరుణాకర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన రాజ్యాంగ పీఠికలు చదవాలి

● అందరికి రాజ్యాంగం పై అవగాహన కల్పించాలి

● అదే అంబేద్కర్ కు నిజమైన నివాళి



**ఖమ్మం, ఏప్రిల్ 14: ( సమయం న్యూస్ )** గ్రామ గ్రామాన రాజ్యాంగ పీఠికలు చదవాలని, అందరికి రాజ్యాంగం పై అవగాహన కల్పించాలని, అదే అంబేద్కర్ కు నిజమైన నివాళి అని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ముందస్తుగా సోమవారం సాయంత్రం రఘునాథ పాలెం మండలంలోని పువ్వాడ ఉదయ్ నగర్ లో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. పూలే, అంబేద్కర్ జయంతి మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా తలపెట్టిన ఈ కార్యక్రమం సందర్భంగా గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో తొలుత గుండె సంబంధిత వైద్య నిపుణులు డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ.. ఇటువంటి కార్యక్రమాల సందర్భంగా భారత రాజ్యాంగ పీఠికను గ్రామగ్రామాన తీసుకెళ్లి, ప్రజలకు రాజ్యాంగంపై అవగాహన కల్పించాలని సూచించారు. అదే అంబేద్కర్ కు మనం సమర్పించే నిజమైన నివాళి అని తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ.. సామాజిక బాధ్యత వహించి ప్లే బ్యాక్ సొసైటీ ద్వారా సామాజిక కార్యక్రమాలను నిర్వహించాలని సూచిస్తూ అందరికి రాజ్యాంగంపై అవగాహన కలిగించే విధంగా పాటుపడాలని అన్నారు. వీరనారీమణుల ఆశయ సాధన సమితీ జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి మాట్లాడుతూ... అంబేద్కర్ భారత రాజ్యాంగం మన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం రచించడం మూలాన నేడు మనం రిజర్వేషన్ ఫలాలను అనుభవిస్తున్నామని, ఇదే స్ఫూర్తితో మహిళా సాధికారత కూడా సాధ్యమని తెలిపారు. వచ్చే ఎన్నికలలో డీ లిమిటేషన్ ద్వారా మహిళా రిజర్వేషన్ బిల్లు అమలులో రానుందని ఈ సందర్భంగా మనం మన వాటా కోసం సంఘటిత ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. న్యాయవాది షేక్.నజీమా మాట్లాడుతూ.. రాజ్యాంగ పీఠికలు చదవడంతోపాటు రాజ్యాంగం పై అవగాహన కల్పిస్తూ.., అంబేద్కర్ కలలు కన్న ప్రజా స్వామ్య వ్యవస్థ పటిష్టతకు కృషి చేయాలని పిలుపునిస్తూ.., అదే అంబేద్కర్ కు మనం అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. వీరనారీమణుల ఆశయ సాధన సమితితొలుత జిల్లా కార్యదర్శి స్పందన ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేకు కట్ చేసి , గ్రామంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లంబాడీ హక్కుల పోరాట సమితీ రాష్ట్ర అధ్యక్షుడు బాణోత్ భద్రు నాయక్, జేఏసీ నాయకులు దాసరి శ్రీను, అఖిల్, వీరన్న, నాగరాజు, శ్రీనివాస్, బత్తుల సుభద్ర, నల్ల నాగమణి, వినోద, సైదమ్మ, రంగమ్మ, వెన్నెల, స్వాతి, అరుణమ్మ, తిరుపతమ్మ, రాజా, లోకేష్, విజయ, మనోజ్, లక్ష్మి, శ్రీనివాస్, స్పందన, జ్యోతి, సరోజిని, ఉషా, కోమల, బిందు, లతాదేవీ, జాన్వీ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తి తో జిల్లా ను అభివృద్ధి లో ఆదర్శంగా తీర్చిదిద్దుతాను.



**భూపాల పల్లి ఏప్రిల్14( సమయం న్యూస్).:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం స్ఫూర్తిగా భూపాలపల్లి జిల్లాను అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చి దిద్దుతామని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.

డా బిఆర్ అంబేద్కర్ 135 జయంతిని పురస్కరించుకుని ఎస్సి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, ఎస్సి, ఎస్టీ, బిసి సంగాల ప్రతినిధులతో కలిసి డా బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి గన నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ

7 కోట్లతో అంబేద్కర్ భవనం, 2 కోట్లతో రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు కార్పోరేట్ స్థాయిలో విద్యను అభ్యసించేందుకు గణపురం మండలం మైలారంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను నిర్మిస్తున్నామని తెలిపారు. భూపాలపల్లి నుండి గూడెప్పాడు వరకు 664 కోట్లుతో నాలుగు వరుసల రహదారి నిర్మాణం చేయనున్నామని నల్ తెలిపారు. బైపాస్ రహదారి నిర్మాణానికి 500 కోట్ల మంజూరు చేసినట్లు తెలిపారు. డా బిఆర్ వ్రాసిన రాజ్యాంగం చాలా గొప్పదని తెలిపారు. చట్ట విరుద్ధంగా వ్యవహ రిస్తామంటే కుదరదని తెలి పారు. జిల్లాలో కూడళ్ళు అభివృద్ధికి వ్యాపారులు సహకరించాలని సూచించారు. రహదారుల వెడల్పులో దుకాణాలు పోతే మున్సిపాలిటీ ద్వారా షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మించి వ్యాపారాలు నిర్వహణకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. భూపాలపల్లి అభివృద్ధికి సహకరించాలని సూచించారు. అనంతరం బాబు జగ్జీవన్ రామ్, డా బిఆర్ అంబేద్కర్ పై నిర్వహించిన ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు,మెమెంటోలను అందచేశారు. దివ్యాన్గులు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కావలసిన పరికరాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. డా బిఆర్ అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగ విలువలను మనం ఎంతవరకు పాటిస్తున్నామో ప్రతి ఒక్కరు ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. జిల్లా ప్రధాన ఆస్పత్రిలో ఆధ్యాత్మిక వైద్య సేవలు అందించేందుకు సిటీ స్కాన్, వెంటిలేటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎమ్మారై యంత్రం రానున్న రెండు వారాల్లో ఏర్పాటు పూర్తి అవుతుందన్నారు.. భూపాలపల్లి జిల్లా అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నదని మరింత అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఇప్పటికే 63 కోట్లు నిధులు తీసుకొచ్చి భూపాలపల్లి మున్సిపాలిటీ ఆదర్శ మున్సిపాలిటీగా తయారు చేసేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. డా బి ఆర్ అంబేద్కర్ గురించి తెలుసుకునేందుకు పుస్తకాలు లైబ్రరీలో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. భారతదేశంలో ఉండే ప్రతి పుస్తకం భూపాలపల్లి గ్రంథాలయం ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. భూపాలపల్లి మాత్రమే కాకుండా మారుమూల గ్రామాల్లో కూడా అభివృద్ధి చేసేందుకు ఆచరణతో పాటు ప్రతి ఒక్కరి సహకారం తీసుకుంటారమని తెలిపారు. నా యొక్క నిధులను గ్రంథాలయానికి కేటాయించి పుస్తకాలు కొనుగోలు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచుతామని తెలిపారు.

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ డా బిఆర్ అంబేద్కర్ మనం చేయాల్సిన పనులు చట్టం ద్వారా తెలియజేశారని తెలిపారు. ఆయన గొప్ప సోషల్ రిఫార్మర్ ని అని తెలిపారు. మనకు ఆర్టికల్ 14, 17 ద్వారా ఫండమెంటల్ రైట్స్ అన్నిటిని రాజ్యాంగంలో పొందుపరిచారని తెలిపారు. ఈ రోజు మన ఇంత స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామంటే అది రాజ్యాంగం మన కల్పించిన రక్షణనని ఆయన స్పష్టం చేశారు. మనకి ఎన్నో హక్కులు కలికిరిపించబడ్డాయని ఆ సమయంలో తన ముందు చూపు ద్వారా అన్ని హక్కులు కల్పించారాణి అభినందించారు. అంబేద్కర్ సోషల్ జస్టిస్ ఎకనామిక్ జస్టిస్, అండ్ పొలిటికల్ జస్టిస్ మూడు మూడు అంశాలు మనకు చాలా అవసరం ఉందని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్ కల్పించి విద్యా ఉద్యోగాలతో పాటు జీవించే హక్కును కల్పించాలని తెలిపారు. అంబేద్కర్ జీవితాన్ని మనం చదివినట్లయితే ఆయన ఒక ఇన్స్పిరేషన్ అని ఆయన తెలిపారు. విద్య మాత్రం మనిషిని అన్ని రంగాల్లో ముందు నిలబెడుతుందని తెలిపారు. బాగా చదువుకోవటం వల్ల మంచి ఉద్యోగాలను సాధించగలరని చక్కటి జీవితాన్ని జీవించగలరని ఐఏఎస్, ఐపీఎస్ వంటి సివిల్ సర్వీసెస్ తో పాటు ఇతర ప్రభుత్వ ఉద్యోగాలు కూడా సాధించగలుగుతున్నారని ఆయన తెలిపారు. కేవలం విద్య మాత్రమే మనిషికి ఉన్నత స్థాయికి చేర్చగలదని తెలిపారు. అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని బాగా చదువుకోవాలని, మన హక్కులను కాపాడుకోవాలని విద్యార్థులకు సూచించారు తెలిపారు.ఎస్పి సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ పేద కుటుంబం వచ్చి సపోర్ట్ చేసే వాళ్ళు లేనప్పటికి దేశానికి రాజ్యాంగాన్ని రచయించే స్థాయికి డా బిఆర్ అంబేద్కర్ ఎదిగాడని తెలిపారు. ఆయన చాలా గొప్ప మనిషి అని అతని యొక్క గొప్ప వ్యక్తి గురించి మనందరం మాట్లాడుకోవడం చాలా సంతోషంగా ఉందనన్నారు. సమాజంలో ఏం సాధిద్దామనుకుంటున్నాం గోల్స్ అండ్ ఆబ్జెక్టివ్ లు ప్రియాంబుల్లో పొందుపరిచారని తెలిపారు. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం కోసం ఎలాంటి వివక్ష లేనటువం టి సమ సమాజ స్థాపన చేయడం కోసం విశేషంగా కృషి చేశారని తెలిపారు. ప్రతి రాజ్యాంగ విలువలకు కట్టుబడి జీవించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజా హక్కుల కోసం ఎల్లప్పుడు పోలీస్ శాఖ తరపున కృషి చేస్తామని అని తెలిపారు.రాజ్యాంగంలో మనందరం ఎలా జీవించాలో జీవించే హక్కు గురించి చాలా స్పష్టంగా తెలియజేశారని తెలిపారు. ప్రగతి ప్రణాళికలు భాగంగా రోడ్డు భద్రత అనేది చాలా ముఖ్యమని మన వల్ల ఇతరుల ప్రాణాలకు ముప్పు కలుగాకుండా మనం ఇతరులు సురక్షితంగా ఉండాలని తెలిపారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే ప్రాణం కోల్పోతే ఆ యొక్క కుటుంబ పరిస్థితి ఏ విధంగా ఉంటుందో మనందరం ఆలోచన చేయాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రయాణం చేసేటప్పుడు మన ప్రాణాలతో పాటు ఇతర ప్రాణాలను కూడా ఆలోచించి ఆలోచించి హెల్మెట్ ధరించి ఇతరులు కూడా హెల్మెట్ ధరించేలా ప్రోత్సహించాలని తెలిపారు. సురక్షిత ప్రయాణం చేసి ప్రాణాలను కాపాడుకోవాలని రహదారి నియమాలు పాటించాలని ఆయన సూచించారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరి సహ కారం అవసరాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం ఆలవ్ – అరైవ్ రహదారి భద్రతపై ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రహదారి భద్రపై ప్రతిజ్ఞ చేపించారు.ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాశ్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గ్రంధాలయ సంస్థ చైర్మన్,మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, ఎస్సి అభివృద్ధి అధికారి ఇందిర, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, ఆర్డిఓ హరికృష్ణ, జిల్లా అధికారులు, ఎస్సి, ఎస్టీ, బిసి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నిబంధనలను పాటిద్దాం

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**హన్మకొండ ఏప్రిల్14( సమయం న్యూస్).:** ప్రతి వాహనదారుడు తన వ్యక్తిగత బాధ్యతగా గుర్తించి బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాల్లో భాగం రెండవ రోజైన నేడు డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని హన్మకొండ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద వర్ధన్నపేట శాసనసభ్యులు, విశ్రాంతి ఐపిఎస్ కె. ఆర్. నాగరాజు వరంగల్ పోలీస్ కమిషనర్, ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని, రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని స్థానిక యువత చేత ప్రమాణం చేయించారు.ప్రతి ఒక్కరం ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, యువత వేగం వాహనాలు నడపటం తో పాటు మద్యం సేవించి వాహనం నడపటం ప్రమాదకరమని, రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులకు తమ వంతు సహకారం అందించాలని వర్ధన్నపేట శాసనసభ్యులు యువతకు సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దేశంలో ట్రాఫిక్ ప్రమాదాల సంఖ్య తీవ్రస్థాయిలో ఉందని, రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి సంఖ్య, ప్రస్తుతం జరిగిన హత్యల సంఖ్య కన్న తొమ్మిది రెట్లు అధికమని. ముఖ్యంగా ఈ రోడ్డు ప్రమాదాల్లో అధికంగా ఎంతో భవిష్యత్తు వున్న యువత మరణిస్తున్నారు. ఇందుకు ప్రధాన కారణం యువత వేగంగా, నిర్లక్ష్యంగా వాహనాలను నడపతామేనని, రోడ్డు ప్రమాదాల నియంత్రణ కై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి, " నో హెల్మెట్ నో ఎంట్రీ " నినాదంతో పాటు రోడ్డు నివారణకై చేపట్టాల్సిన చర్యలు గ్రామాల్లో గ్రామస్తులు తీర్మానాలు చేసుకోవడతో పాటు వరంగల్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 451గ్రామాల్లో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ క్షేమంగా తమ గమ్యస్థాలకు చేరుకోవాలని సీపీ తెలిపారు. అంతకు ముందు పోలీస్ కమిషనర్తో పాటు, సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్ రావు, ట్రాఫిక్, హన్మకొండ ఏసీపీ లు సత్యనారాయణ, నర్సింహారావు, ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్లు సీతారెడ్డి, వెంకన్న, హన్మకొండ, సుబేదారి, కేయుసి ఇన్స్ స్పెక్టర్లు శివకుమార్, రంజిత్ కుమార్, రవికుమార్ తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అగ్నిమాపక సేవల వారోత్సవం ప్రారంభం

## అగ్ని భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపు కీలకం



**సంగారెడ్డి, ఏప్రిల్ 14( సమయం న్యూస్) :** అగ్నిమాపక సేవల వారోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా అగ్ని భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి. నాగేశ్వరరావు తెలిపారు.మంగళవారం జరిగిన వారోత్సవ ప్రారంభ కార్యక్రమంలో భాగంగా పలు ప్రదేశాల్లో మాక్ డ్రిల్లులు, అవగాహన ర్యాలీలు, శిక్షణ కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. ప్రజలు అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.1944 సంవత్సరంలో బాంబే నగరంలో జరిగిన ఘోర అగ్ని ప్రమాదంలో వీరమరణం పొందిన అగ్నిమాపక సిబ్బందిని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి 20 వరకు "అగ్నిమాపక సేవల వారోత్సవం"ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారుఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన ర్యాలీలు, పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, పరిశ్రమలు, పెట్రోల్ బంకులు, ఫంక్షన్ హాళ్లు, సినిమా థియేటర్లు, మాల్స్ మరియు ఇతర ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో మాక్ డ్రిల్లులు చేపట్టనున్నట్లు తెలిపారుమాక్ డ్రిల్లులు నిర్వహించే ప్రదేశాల్లో పాంప్లెట్లు, బ్రోచర్లు పంపిణీ చేసి అవగాహన కల్పిస్తారని, గృహాలు, కార్యాలయాల్లో తీసుకోవాల్సిన అగ్ని భద్రతా చర్యలపై శిక్షణ కార్యక్రమాలు, అగ్ని ప్రమాదాల సమయంలో అనుసరించాల్సిన జాగ్రత్తలపై ప్రదర్శనలు నిర్వహిస్తారని తెలిపారు. ఈరోజు(మంగళవారం) జరిగిన ప్రారంభ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, పటాన్చేరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని అగ్నిమాపక సేవల వారోత్సవాల పాంప్లెట్లు, పోస్టర్లను ఆవిష్కరించి వారోత్సవాన్ని ప్రారంభించారు.గత సంవత్సరం (2025)లో సంగారెడ్డి జిల్లాలో మొత్తం 576 అగ్ని ప్రమాదాలు సంభవించగా, అగ్నిమాపక సిబ్బంది వేగంగా స్పందించి వాటిని అదుపులోకి తెచ్చారని ఆయన తెలిపారు. ఈ ప్రమాదాలలో సుమారు రూ. 5.08 కోట్ల ఆస్తి నష్టం సంభవించినప్పటికీ, సుమారు రూ. 5.09 కోట్ల విలువైన ఆస్తిని రక్షించడంతో పాటు 63 మంది ప్రాణాలను కాపాడడం జరిగిందన్నారు.అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించాలని , అలాగే ప్రమాద ప్రాంతానికి అనవసరంగా చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు .ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించడంలో అగ్నిమాపక సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఈ వారోత్సవాన్ని విజయవంతం చేయడానికి జిల్లా ప్రజలందరూ సహకరించవలసిందిగా జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి. నాగేశ్వరరావు కోరారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..

- గ్రామ గ్రామాన అంబేద్కర్ కు ఘూనా నివాళులు..
- అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలి..
- దేశానికి స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్..



**కోస్గి మున్సిపల్, ఏప్రిల్,14(సమయం న్యూస్) :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కోస్గి పట్టణ పట్టణంలోని శివాజీ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కోస్గి సీఐ సైదులు, ఎస్సై బాలరాజ్, ఎమ్మార్పీఎస్ నాయకులు బ్యాగరి రాములు తదితరులు అంబేద్కర్ సేవలను గుర్తు చేసుకున్నారు. అదేవిధంగా మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ నాగులపల్లి నరేందర్ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను పూర్తిగా తీసుకొని నేటి యువత ఆయన అడుగుజాడల్లో ముందుకు నడవాలని సూచించారు. మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డులో వైస్ చైర్మన్ చింతల సరిత, కౌన్సిలర్ శేషమ్మ తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా మున్సిపల్ పరిధిలోని మూడో వార్డులు కౌన్సిలర్ అంజిలయ్య అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. అణగారిన ప్రజల జీవితాలకు దిశా నిర్దేశం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని, ఆయన చూపిన మార్గాన్ని అనుసరిస్తూ ముందుకు సాగాలని పలువురు నేటి సమాజానికి పిలుపునిచ్చారు. మండలంలోని పలు గ్రామాలలో అంబేద్కర్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు.

# ట్రాఫిక్ అవర్నెస్ కార్యక్రమం నిర్వహించాలని కొడంగల్ సీఐ మరియు ఎస్సై కి వినతిపత్రం

- కొడంగల్ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో...
- ప్రతి ప్రవేట్ పాఠశాల దగ్గర జీబ్రా క్రాసింగ్ పెయింటింగ్...





**కొడంగల్ మున్సిపల్, ఏప్రిల్,14(సమయం న్యూస్) :** కొడంగల్ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ TRSMA కొడంగల్ ఆధ్వర్యంలో.. ప్రతి ప్రవేట్ పాఠశాల దగ్గర జీబ్రా క్రాసింగ్ పెయింటింగ్..వేయించబడినది ట్రాఫిక్ రూల్స్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. విద్యార్థుల భద్రత గురించి పాఠశాల యాజమాన్యాలు పూర్తి బాధ్యత తీసుకొని.. ప్రతి పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు..ట్రాఫిక్ రూల్స్ పాటించాలని.. అలాగే ట్రాఫిక్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించాలని కొడంగల్ సిఐ శ్రీధర్ రెడ్డి , కొడంగల్ ఎస్సై సత్యనారాయణరెడ్డి, కొడంగల్ ఎంఈఓ రామ్ రెడ్డి, ప్రైవేట్ స్కూల్ ప్రిన్సిపల్ లకు తెలియజేశారు..ఇట్టి కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాలల ప్రిన్సిపల్ లు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో డా.బి.ఆర్. అంబేద్కర్ కు ఘనంగా నివాళి






**హైదరాబాద్, ఏప్రిల్ 14( సమయం న్యూస్)** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని, ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికి ప్రేరణగా నిలవాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ విహెర్ణన్ అన్నారు.మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని, కమీషనర్ఆర్ వి కర్ణన్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కమిషనర్ ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ... డా.బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా, సమాజంలో అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించేందుకు చేసిన కృషి అమోఘమని కొనియాడారు. ఆయన చూపిన మార్గం అందరికీ ప్రేరణగా నిలవాలని, సమానత్వం, పారదర్శకత సేవా మనోభావం తో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లుకె.సత్యనారాయణ, ఎన్. రవికిరణ్,హచీఫ్ వెటర్నరీ ఆఫీసర్ అబ్దుల్ వకీల్, పి.ఆర్.ఓ ఖాజా మోజినుద్దిన్, తదితరులు పాల్గొని డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికిపుష్పాంజలితో నివాళులు అర్పించారు. అనంతరం ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



## సన్‌రైజర్స్ స్క్వాడ్‌లో కొత్త పేసర్

**అరంగేట్రం ఆ మ్యాచ్‌తోనేనా..!**

**హైదరాబాద్ :** పంతొమ్మిదో సీజన్‌లో మళ్లీ గెలుపు తోవ తొక్కిన సన్‌రైజర్స్ హైదరాబాద్ కొత్త బౌలర్‌ను తీసుకుంది. ఐపీఎల్‌లో అరంగేట్రం కోసం ఎదురుచూస్తున్న శ్రీలంక పేసర్ దిల్షాన్ మధుషనకతో సన్‌రైజర్స్ ఫ్రాంచైజీ ఒప్పందం కుదుర్చుకుంది. గాయంతో బాధ పడుతున్న బ్రాండన్ కార్సేస్థానంలో లంక స్పీడ్‌స్టర్ ఆరెంజ్ ఆర్మీ స్క్వాడ్‌లో చేరనున్నాడు. ఈ విషయాన్ని మంగళవారం ఎస్ఆర్‌హెచ్ ఎక్స్ వేదికగా వెల్లడించింది. ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో ప్యాట్ కమిన్స్ సేవల్ని కోల్పోతున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలింగ్ దళాన్ని పటిష్టం చేసుకుంటోంది. ఆరంభ పోరుకు సిద్ధమవుతూ గాయపడిన బ్రాండన్ కార్సే స్థానంలో దిల్షాన్ మధుషనకను తీసుకుంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో మ్యాచ్ కోసమని నెట్స్‌లో బ్యాటింగ్ సాధన చేస్తుండగా కార్సే చేతికి గాయమైంది. దాంతో, అతడు అప్పటి నుంచి జట్టుకు దూరంగా ఉంటున్నాడు.

# కీపింగ్‌కు ఇషాన్ కిషన్ 'గుడ్ బై'!

**సన్‌రైజర్స్ కెప్టెన్‌గా ఉన్నంత కాలం గ్లౌవ్స్ ధరించను**

## ఇషాన్ సంచలన నిర్ణయం

**ఢిల్లీ:** సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) తాత్కాలిక కెప్టెన్ ఇషాన్ కిషన్ ఒక కీలకమైన నిర్ణయాన్ని ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇకపై తాను జట్టు తరఫున వికెట్ కీపింగ్ బాధ్యతలను నిర్వహించబోనని, కేవలం ఫీల్డర్‌గా మరియు కెప్టెన్‌గా మాత్రమే కొనసాగుతానని స్పష్టం చేశారు. వికెట్ల వెనుక ఉండి జట్టును నడిపించడం కంటే, ఫీల్డ్‌లో ఉండి బౌలర్లతో నేరుగా సంభాషించడం మరియు ప్రణాళికలు చర్చించడం జట్టుకు మేలు చేస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. కీపింగ్ చేస్తున్న సమయంలో బౌలర్లతో కమ్యూనికేషన్‌లో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అందుకే కెప్టెన్సీ బాధ్యతలు ఉన్నంత కాలం కీపింగ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. ప్యాట్ కమిన్స్ గాయం కారణంగా ఐపీఎల్ 2026 సీజన్‌కు దూరం కావడంతో ఇషాన్ ఈ సారథ్య బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. సోమవారం ఉప్పల్ స్టేడియం వేదికగా రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో సన్‌రైజర్స్ ఘనవిజయం సాధించింది. ఈ విజయం అనంతరం ఇషాన్ కిషన్ మాట్లాడుతూ జట్టు బౌలర్ల ప్రదర్శనపై ప్రశంసల జల్లు కురిపించారు. బౌలర్లు తమ ప్రణాళికలను మైదానంలో అద్భుతంగా అమలు చేశారని, ఈ విజయం క్రెడిట్ అంతా వారికే దక్కుతుందని కొనియాడారు. ముఖ్యంగా యువ బౌలర్లు ఎంతో ఉత్సాహంగా ఉన్నారని, బౌలింగ్ కోచ్ వరుణ్ అరుణ్ నేతృత్వంలో వారు చేసిన కఠిన శ్రమకు తగిన ఫలితం దక్కిందని సంతోషం వ్యక్తం చేశారు. హోమ్ గ్రౌండ్‌లో యువకులకు అవకాశం ఇవ్వాలన్న తమ నిర్ణయం సరైనదని ఈ విజయంతో నిరూపితమైందని ఆయన అన్నారు. జట్టు బ్యాటింగ్ విభాగంపై కూడా ఇషాన్ తన నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ప్రతి మ్యాచ్‌లోనూ 200కు పైగా పరుగులు సాధిస్తున్నామని, బ్యాటర్లు అందరూ మంచి ఫామ్‌లో ఉండటం జట్టుకు కలిసొచ్చే అంశమని పేర్కొన్నారు. ఓపెనర్ అభిషేక్ శర్మ దూకుడు ఆట శైలి గురించి ప్రస్తావిస్తూ, అతడు త్వరగా ఔట్ అయినా సరే తన సహజ సిద్ధమైన ఆటను ఆడేందుకు పూర్తి స్వేచ్ఛనిస్తామని చెప్పారు. అభిషేక్ ఒక్కసారి కుదురుకుంటే జట్టు స్కోరు సులువుగా 260 మార్కును దాటుతుందని, అందుకే అతనిపై ఎలాంటి ఒత్తిడి పెట్టదలచుకోలేదని ఇషాన్ వివరించారు. ఈ విజయంతో సన్‌రైజర్స్ ఖాతాలో మరో రెండు పాయింట్లు చేరడంతో అభిమానులు పండగ చేసుకుంటున్నారు.



# చెలరేగిన చెన్నై



## కోల్‌కతా నైట్ రైడర్స్ చిత్తు

- 32 పరుగుల తేడాతో సూపర్ కింగ్స్ ఘన విజయం
- చెలరేగిన శాంసన్, బ్రెవిస్, ఆయుష్
- స్పిన్ మాయాజాలంతో దెబ్బకొట్టిన నూర్ అహ్మద్



**చెన్నై, ఏప్రిల్ 14:** సొంత గడ్డపై చెన్నై సూపర్ కింగ్స్ సత్తా చాటింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్ లో భాగంగా చెన్నైలోని ఎంఏ చిదంబరం (చెపాక్) స్టేడియంలో మంగళవారం జరిగిన 22వ మ్యాచ్ లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టును చిత్తుగా ఓడించింది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమష్టిగా రాణించిన చెన్నై.. కోల్‌కతాపై 32 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ గెలిచిన కోల్‌కతా ముందుగా బౌలింగ్ ఎంచుకోగా, తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 192 పరుగుల భారీ స్కోరు సాధించింది. లక్ష్య ఛేదనలో తడబడిన కోల్‌కతా 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 160 పరుగులకే పరిమితమై పరాజయాన్ని మూటగట్టుకుంది.

### ఆరంభం నుంచే దూకుడు..

టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన చెన్నై సూపర్ కింగ్స్ ఆరంభం నుంచే దూకుడు ప్రదర్శించింది. బ్యాటర్లు బాధ్యతాయుతంగా ఆడుతూ జట్టుకు భారీ స్కోరు అందించారు. సంజు శాంసన్ 32 బంతుల్లో 48 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచాడు. డెవాల్డ్ బ్రెవిస్ 29 బంతుల్లో 41 పరుగులు చేసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. చివర్లో ఆయుష్ మ్హాత్రే కేవలం 17 బంతుల్లోనే 38 పరుగులతో చెలరేగిపోవడంతో చెన్నై భారీ స్కోరు సాధించగలిగింది. కోల్‌కతా బౌలర్లలో కార్తీక్ త్యాగి 4 ఓవర్లలో 35 పరుగులిచ్చి 2 వికెట్లు పడగొట్టాడు. అనుకుల్ రాయ్ 3 ఓవర్లలో 21 పరుగులు ఇచ్చి ఒక వికెట్, సునీల్ నరైన్ 4 ఓవర్లలో 21 పరుగులిచ్చి ఒక వికెట్ తీశారు. మిగతా బౌలర్లు ధారాళంగా పరుగులు సమర్పించుకున్నారు.

### నూర్ అహ్మద్ స్పిన్ మాయ..

193 పరుగుల కఠిన లక్ష్యంతో బరిలోకి దిగిన కోల్‌కతా నైట్ రైడర్స్ ఏ దశలోనూ విజయం దిశగా సాగలేదు. చెన్నై బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్ ముందు కోల్‌కతా బ్యాటర్లు చేతులెత్తేశారు. ముఖ్యంగా చెన్నై స్పిన్నర్ నూర్ అహ్మద్ తన స్పిన్ మాయాజాలంతో కోల్‌కతా బ్యాటింగ్ లైనప్ ను దెబ్బతీశాడు. 4 ఓవర్లు వేసిన నూర్ కేవలం 21 పరుగులిచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టాడు. అన్షుల్ కాంబోజ్ 4 ఓవర్లలో 32 పరుగులిచ్చి 2 వికెట్లు తీసి తన వంతు సహకారం అందించాడు. ఖలీల్ అహ్మద్ ఒక వికెట్ తో రాణించాడు.

### పోరాడి ఓడిన కోల్‌కతా..

కోల్‌కతా ఇన్నింగ్స్ లో రమణ్‌దీప్ సింగ్ 23 బంతుల్లో 35 పరుగులు చేసి అత్యధిక స్కోరర్ గా నిలిచాడు. రోవ్‌మన్ పావెల్ 22 బంతుల్లో 31 పరుగులతో అజేయంగా నిలిచాడు. అజింక్యా రహానే 22 బంతుల్లో 28 పరుగులు చేశాడు. అవసరమైన రన్ రేట్ భారీగా పెరిగిపోవడం, క్రీజులో పాతుకుపోయి ఆడే బ్యాటర్లు లేకపోవడంతో కోల్‌కతా ఓటమి ఖాయమైంది. చివర్లో హిట్టర్లు ప్రయత్నించినా ఫలితం దక్కలేదు. సొంత మైదానంలో ప్రేక్షకుల మద్దతుతో చెన్నై ఆటగాళ్లు ఉత్సాహంగా ఆడి అద్భుత విజయాన్ని తమ ఖాతాలో వేసుకున్నారు. పాయింట్ల పట్టికలో తమ స్థానాన్ని మరింత పదిలం చేసుకున్నారు.



# వైభవ్ బ్యాటింగ్ శైలిపై ఇర్ఫాన్ పఠాన్ 'థియరీ'!

**వైభవ్ సూర్యవంశీ యువ సంచలనం.. అతడిని వెంటనే టీమిండియాలోకి తీసుకోవాలి: ఇర్ఫాన్**

**ఢిల్లీ:** ప్రస్తుత క్రికెట్ సీజన్‌లో తన మెరుపు బ్యాటింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీపై మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు క్రీడా వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ప్రపంచ స్థాయి బౌలర్లైన జస్ప్రీత్ బుమ్రా, భువనేశ్వర్ కుమార్, దీపక్ చాహర్ వంటి దిగ్గజాలను అలవోకగా ఎదుర్కొని ఫోర్లు, సిక్సర్ల వర్షం కురిపించిన వైభవ్.. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో అనూహ్యంగా డకౌట్ అయ్యాడు. పెద్దగా అనుభవం లేని అన్‌క్యాప్డ్ ప్లేయర్ ప్రఫుల్ హింగే వేసిన తొలి బంతికే పెవిలియన్ చేరడంతో వైభవ్ బ్యాటింగ్ శైలిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో గతంలో తాను చేసిన వ్యాఖ్యలను ఇర్ఫాన్ పఠాన్ గుర్తు చేస్తూ, తన 'థియరీ' నిజమేనని పునరుద్ఘాటించారు. "ఈ కుర్రాడు కావాలనే పెద్ద బౌలర్లను టార్గెట్ చేస్తున్నాడా?" అని గతంలో ఇర్ఫాన్ వ్యక్తపరిచిన అనుమానం ఇప్పుడు నిజమవుతున్నట్లు కనిపిస్తోంది. పెద్ద బౌలర్లను బౌండరీలకు తరలించి, తక్కువ అనుభవం ఉన్న బౌలర్ల వద్ద విఫలం కావడం పఠాన్ సిద్ధాంతానికి బలం చేకూర్చింది. అయితే అభిమానులు మాత్రం వైభవ్ ఎప్పుడూ వేగంగా పరుగులు సాధించాలనే లక్ష్యంతోనే ఆడతాడని, బౌలర్ ఎవరనేది అతడికి ముఖ్యం కాదని వాదిస్తున్నారు. ఈ వివాదం పక్కన పెడితే, వైభవ్ అసాధారణ ప్రతిభను గుర్తించిన ఇర్ఫాన్ పఠాన్.. అతడిని వెంటనే జాతీయ జట్టుకు ఎంపిక చేయాలని బీసీసీఐకి నివేదించారు. వైట్ బాల్ క్రికెట్‌లో బుమ్రా వంటి బౌలర్‌ను ఎదుర్కోవడం చాలా కష్టమని, అలాంటిది 15 ఏళ్ల వయసులోనే వైభవ్ ఆ ఘనత సాధించడం అద్భుతమని కొనియాడారు. వైభవ్ సూర్యవంశీ భవిష్యత్తులో భారత క్రికెట్‌కు ఆస్తిగా మారుతాడని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గతంలోనే బుమ్రా బౌలింగ్‌లో ఎక్కువ స్కోర్ చేస్తానని సవాల్ విసిరిన వైభవ్, చెప్పినట్లుగానే చేసి చూపించి తన సత్తా చాటాడు. ఒకవేళ ఇప్పుడే అతడిని టీమిండియాలోకి తీసుకుంటే మరో 20 ఏళ్ల పాటు దేశానికి సేవలందించే అవకాశం ఉంటుందని ఇర్ఫాన్ పఠాన్ అభిప్రాయపడ్డారు. పఠాన్ చేసిన ఈ ట్వీట్లు మరియు విశ్లేషణలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతుండటంతో, సెలెక్టర్లు ఈ కుర్రాడి విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారోనన్న ఉత్కంఠ నెలకుంది.





# జురాసిక్ పార్క్ మూవీని వదులుకున్న శ్రీదేవి

హాలీవుడ్ సినిమాల్లో అవకాశమొస్తే ఎవరైనా వదులుకుంటారా? డబ్బుకు డబ్బు.. కావాల్సినంత ప్రచారం రెండూ ఒకేసారి వచ్చి పడతాయి. అందులోనూ స్టీవెన్ స్పీల్‌బర్గ్ మూవీ అంటే కథేంటో కూడా అడగకుండా ఒప్పుకొంటారు. కానీ, అలనాటి నటి శ్రీదేవి మాత్రం నో చెప్పారట. 1993లో విడుదలైన 'జురాసిక్ పార్క్' బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షాన్ని కురిపించింది. ప్రపంచవ్యాప్తంగా బిలియన్ డాలర్ల వసూళ్లను రాబట్టింది. అలాంటి చిత్రంలో నటించే అవకాశాన్ని శ్రీదేవి కాదనుకున్నారు. అందుకు గల కారణాన్ని ఆమె ఓ సందర్భంలో పంచుకున్నారు. మీరెందుకు 'జురాసిక్ పార్క్' చేయడానికి నిరాకరించారు అని అడగ్గా, 'ఆ రోజుల్లో హాలీవుడ్ సినిమాలంటే ఏలియన్‌లా చేయడమే. కానీ, ఇప్పుడు అదొక గౌరవం. అందుకే ఒప్పుకోలేదు' అని శ్రీదేవి సమాధానం ఇచ్చారు. కేవలం 'జురాసిక్ పార్క్' మాత్రమే కాదు, శ్రీదేవి కెరీర్ టాప్‌లో ఉండగా, వివిధ కారణాల వల్ల చాలా పాత్రలు వదులుకున్నారు. అందులో 'డర్' కూడా ఉంది. 'చాందినీ, లమ్హా తర్వాత డర్‌లో నా పాత్ర చాలా సాధారణంగా ఉంటుందని భావించా. ఒకవేళ షారుఖ్‌ఖాన్ పోషించిన పాత్రలాంటిదైతే చేసేదాన్నేమో. ఆ క్యారెక్టరైజేషన్ నాకు బాగా నచ్చింది. ఇక జుహీచావ్లాకు అలాంటి పాత్ర కొత్తది. ఆమె సరిగ్గా సరిపోయారు' అని శ్రీదేవి చెప్పుకొచ్చారు. 2018, ఫిబ్రవరి 24న శ్రీదేవి కన్నుమూసిన సంగతి తెలిసిందే.







# ఫెస్టివ్ మూడ్‌లో ఐశ్వర్య మేనన్

నటి ఐశ్వర్య మేనన్ తాజా ఫోటోషూట్‌తో మరోసారి అభిమానుల మనసు దోచుకుంది. సంప్రదాయపు అందం, ఆధునిక శైలి కలిసిన ఈ లుక్‌లో ఆమె ఎంతో ఆకర్షణీయంగా మెరిసింది. పండుగ వాతావరణాన్ని ప్రతిబింబించేలా రూపొందించిన ఈ ఫోటోలు చూసినవారికి ప్రశాంతమైన అనుభూతిని కలిగిస్తున్నాయి. ఎథ్నిక్ దుస్తుల్లో ఐశ్వర్య ఎంతో సొగసుగా కనిపించింది. సహజ కాంతి, ఎర్తీ టోన్స్‌తో కూడిన ఈ సెటప్ ఆమె అందాన్ని మరింత మెరుగుపరిచింది. సింపుల్ బ్యాక్‌డ్రాప్ మధ్యలో పుస్తకాన్ని పట్టుకుని చిరునవ్వుతో కనిపించిన ఆమె, శాంతి, సానుకూలత, కొత్త ఆరంభాల భావాన్ని చక్కగా వ్యక్తపరిచింది. ఈ ఫోటోషూట్‌లో ఆమె చూపించిన హావభావాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సాదాసీదా లుక్‌లోనే క్లాస్‌ను చూపిస్తూ, సహజమైన అందంతో ఐశ్వర్య ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రతి ఫ్రేమ్‌లోనూ ఆమె ఎక్స్‌ప్రెషన్స్, సౌమ్యమైన ప్రెజెన్స్ స్పష్టంగా కనిపిస్తున్నాయి

## హై జవానీతో ఇష్క్ హోనా హై ఫస్ట్ లుక్ విడుదల



బాలీవుడ్ నటుడు వరుణ్ ధావన్, మృణాల్ ఠాకూర్, పూజా హెగ్డే ప్రధాన పాత్రల్లో నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ బాలీవుడ్ చిత్రం హై జవానీతో ఇష్క్ హోనా హై. ఈసినిమా నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ఫస్ట్ లుక్ చూస్తుంటే ట్రయాంగిల్ లవ్ స్టోరీ అని తెలుస్తుంది. లెజెండరీ దర్శకుడు డేవిడ్ ధావన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 46వ చిత్రమిది. ఆయన తన కుమారుడు వరుణ్ ధావన్‌తో కలిసి మరోసారి మ్యాజిక్ చేయడానికి సిద్ధమయ్యారు. టిప్స్ ఫిలిమ్స్ అధినేత రమేష్ తౌరానీ, మాక్సిమిలియన్ ఫిలిమ్స్ తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. మే 22న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

# పాలరాతి శిల్పంలా మెరిసిన జాన్వీ కపూర్

బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ తాజా ఫోటోషూట్‌లో తన అందంతో మరోసారి అందరినీ ఆకట్టుకుంది. సింపుల్ అయినప్పటికీ క్లాసీ లుక్‌లో ఆమె కనిపించిన తీరు చూస్తే నిజంగానే పాలరాతి శిల్పంలా మెరిసిపోతుంది. వైట్ కలర్ అవుట్‌ఫిట్‌లో జాన్వీ ఎంతో ఎలిగెంట్‌గా కనిపించింది. బ్యాక్ ఓపెన్ డిజైన్‌తో ఉన్న ఈ డ్రెస్సు ఆమె గ్లామర్‌ను సున్నితంగా హైలైట్ చేసింది. సాఫ్ట్ ఫ్యాబ్రిక్‌తో రూపొందించిన లూజ్ స్లీవ్స్ ఆమె లుక్‌కు ఒక ఫ్లోయింగ్ ఎఫెక్ట్‌ను తీసుకొచ్చాయి. లైట్ మేకప్, నేచురల్ హెయిర్ స్టైల్ ఆమె అందాన్ని మరింత నిగారింపజేశాయి. కెమెరా వైపు వెనక్కి తిరిగి చూసే పోజ్‌లో జాన్వీ ఇచ్చిన ఎక్స్‌ప్రెషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆమె చూపుల్లో కనిపించిన కాన్ఫిడెన్స్, సౌమ్యత కలిసి ఈ ఫోటోను మరింత ప్రత్యేకంగా మార్చాయి. సింపుల్ బ్యాక్‌గ్రౌండ్‌లో తీసిన ఈ చిత్రం మొత్తం ఫోకస్‌ను ఆమెపైనే నిలిపింది. ఈ ఫోటోషూట్‌లో జాన్వీ మరోసారి తన స్టైల్, గ్లామర్‌ను సున్నితంగా ప్రెజెంట్ చేస్తూ, ట్రెండింగ్‌లో నిలిచింది.

# లెనిన్స్ నుంచి రేపు సాంగ్ విడుదల

అక్కినేని యువ హీరో అఖిల్ నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'లెనిన్' నుంచి ఒక అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలోని సెకండ్ సింగిల్ 'ఎట్టా ఎట్టా' వీడియో సాంగ్‌ను ఏప్రిల్ 16న విడుదల చేయనున్నట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. మ్యూజిక్ సెన్సేషన్ ఎస్.ఎస్. తమన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తుండగా.. కిషోర్ అబ్బూరు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అఖిల్ సరసన భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రం జూన్ 26న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో మనం ఎంటర్‌ప్రైజెస్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై అక్కినేని నాగార్జున, వంశీ ఐరటనేని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో ఒక వైవిధ్యమైన మాస్ అండ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాపై అక్కినేని అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.




## కొంటె చూపులతో కవ్విస్తున్న శృతి చౌహాన్

మోడల్, నటి శృతి చౌహాన్ తాజా ఫోటోషూట్‌తో మరోసారి నెటిజన్ల దృష్టిని తనవైపు తిప్పుకుంది. అందం, స్టైల్ కలిసిన ఈ చిత్రాలు చూడగానే రొమాంటిక్ భావాలను రేకెత్తించేలా ఉన్నాయి. జేడ్ స్టే ఇండియా అందమైన సహజ వాతావరణం ఈ ఫోటోలకు మరింత ప్రత్యేక ఆకర్షణను తీసుకొచ్చింది. పీచ్ రంగు ఫ్లోరల్ దుస్తుల్లో శృతి ఎంతో గ్రేస్‌ఫుల్‌గా కనిపించింది. డ్రెస్‌లోని రఫిల్స్, మెరూన్ బోస్ కలిసి ఆమె లుక్‌ను మరింత హైలైట్ చేశాయి. ఎర్ర గులాబీల బొకేతో సూర్యరశ్మిలో పోజులు ఇచ్చిన ఆమె, సహజంగా వదిలిన వేవీ హెయిర్‌తో మరింత అందాన్ని చాటుకుంది. ఆమె చర్మంపై పడిన సాఫ్ట్ లైట్ మొత్తం ఫోటోషూట్‌కు మృదువైన రొమాంటిక్ టచ్‌ను అందించింది. ఈ ఫోటోషూట్‌లో శృతి వ్యక్తీకరించిన భావాలు ప్రత్యేకంగా ఆకర్షిస్తున్నాయి. సొగసుతో పాటు సున్నితమైన అమాయకత్వాన్ని మిళితం చేస్తూ ఆమె ఇచ్చిన ఎక్స్‌ప్రెషన్స్ అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ప్రతి ఫ్రేమ్‌లోనూ ఆమె చూపులు, హావభావాలు స్పష్టంగా మెరిసిపోతున్నాయి.



Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**



# లౌకిక రాజ్యాంగానికి ముప్పు

**ప్రజాతంత్ర వాదులంతా కాపాడుకోవాలి**

**అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సిపిఎం కార్యదర్శి**

**విజయవాడ, ఏప్రిల్ 14:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నాయకత్వంలో తయారైన లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని సిపిఐయం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మతోన్మాదుల పాలనలో రాజ్యాంగం ఈ రోజు తీవ్రమైన ప్రమాదంలో పడిందని అన్నారు. రాజ్యాంగంలో ఉన్నటువంటి మౌలికమైన లౌకికవాదమే ప్రమాదంలో పడిందన్నారు. దాని పరిరక్షణ కోసం, కాపాడుకునేందుకు మొత్తం ప్రజాతంత్ర వాదులు సామాజిక వేత్తలు అందరూ ఐక్యమై ముందుకు రావాలని కోరారు. అంబేద్కర్ జయంతి సందర్భం గా మంగళవారం ఉదయం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ . మత సామరస్యం దెబ్బతింటోందని, మతం పేరుతో దళితుల్లో చీలికలు తీసుకొచ్చి హిందువులు క్రైస్తవులు అనే పేరుతో చీలికలు తెస్తున్నారని విమర్శించారు. ఈరోజు క్రైస్తవుల మీద దళిత క్రైస్తవుల మీద దాడులు జరగడం అన్యాయమన్నారు. మన రాష్ట్రం ఇంతవరకు శాంతి సామరస్యాలతో ఉందని, అయితే క్రైస్తవులకి ముస్లింలకి వ్యతిరేకంగానూ, మైనారిటీలని అణచివేసేందుకు కుట్రపూరిత చర్యలకు దిగుతున్నారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వమే దీనికి ప్రోత్సాహం ఇవ్వడం బాధాకరమన్నారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసి మంత్రులు అధికారంలోకి వచ్చినటువంటి వాళ్ళు ఈ మత సామరస్యాన్ని కాపాడటానికి లౌకికవాదాన్ని కాపాడడానికి ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి ముందుకు రావాలి అని తెలిపారు. అలాగే కుల నిర్మూలన కోసం పట్టుదలతో పని చేయాలని పిలుపునిచ్చారు. కుల ఆస్తిత్వం ఉన్నంత కాలం కుల నిర్మూలన సాధ్యం కాదని బాబాసాహెబ్ అంబేద్కర్ కుండ బద్దలు కొట్టినట్టు చెప్పారన్నారు. ఈరోజు అనేక జిల్లాల్లో కులాంతర వివాహాలు చేస్తున్నవాళ్ళని సొంత కుటుంబీకులే హత్యలు చేస్తున్నారని, పరువు పేరుతో ఈ హత్యల నుండి కాపాడటానికి కులాంతర వివాహాలు చేసుకున్న వాళ్ళకి రక్షణ కల్పించడానికి ఒక ప్రత్యేక చట్టం కూడా చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే దళిత క్రిస్టియన్ల మీద జరుగుతున్న దాడులను ఎదుర్కొనేందుకు దళిత క్రిస్టియన్ల అందరిని కూడా ఎస్సీలుగానే గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐయం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆంధ్ర మాల్యాద్రి, జె. జయరాం, యు. వి. రామరాజు పాల్గొన్నారు.

# జువ్వలదిన్నెపై వైసీపీ నీచ రాజకీయం

**షిప్ యార్డ్‌గా జువ్వలదిన్నె అభివృద్ధికి కృషి**

**ఏపి రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్**



**అమరావతి, ఏప్రిల్ 14:** జువ్వలదిన్నెపై వైసీపీ నీచ రాజకీయం చేస్తోందని ఏపి రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. దేశంలోనే తొలి అటానమస్ మారిటైం షిప్ యార్డ్‌గా జువ్వలదిన్నె అభివృద్ధి చెందబోతోందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ఏర్పాటుతో షిప్ బిల్డింగ్, అటానమస్ సిస్టమ్స్ డెవలప్‌మెంట్, మెరైన్ ఇంజనీరింగ్, పరిశోధన, అభివృద్ధి రంగాల్లో యువతకు ఉద్యోగాలు లభిస్తాయని చెప్పుకొచ్చారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా మారిటైం రోబోటిక్స్, అటానమస్ షిప్ బిల్డింగ్ హబ్‌గా ఏపీ నిలవనుందన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను రూ.288.80 కోట్ల పెట్టుబడితో అభివృద్ధిచేశామని మంత్రి తెలిపారు. హార్బర్ నిర్మాణం ద్వారా 25వేల మత్స్యకార కుటుంబాల జీవితాలు సమూలంగా మారబోతున్నాయని మంత్రి అనగాని అన్నారు. 1,250 మెకనైజ్డ్, మోటరైజ్డ్ చేపల పడవలను సురక్షితంగా నిలిపేలా సదుపాయం కల్పించామన్నారు. కానీ అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్న మాజీ సీఎం జగన్ రెడ్డి జువ్వలదిన్నెపై విషం కక్కుతున్నారంటూ విరుచుకుపడ్డారు. జగన్ రెడ్డి ఐదేళ్లు అధికారంలో ఉండి.. ఒక్క హార్బర్‌ను గానీ, ఒక్క పోర్టును గానీ పూర్తి చేయలేక పోయారని అన్నారు. జువ్వలదిన్నె హార్బర్, రామాయపట్నం పోర్టులకు పట్టిన గ్రహణం జగన్ రెడ్డి అంటూ వ్యాఖ్యానించారు. గన్ ఆర్థిక ప్రయోజనాల కోసం తీరంలో కొత్త పోర్టులు, హార్బర్లు రాకుండా గతంలో మాజీ సీఎం వైఎస్సార్ జీవోలు ఇచ్చారని మంత్రి గుర్తుచేశారు. 2014లో అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వ చర్యలతో జువ్వలదిన్నె హార్బర్‌తో పాటు రామాయపట్నం పోర్టులో కదలికవచ్చిందన్నారు. 2019 మార్చి 7న జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌కు రూ. 288 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు వచ్చాయన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక టెండర్లు ఇచ్చి డబ్బులు తిన్నారే తప్ప జువ్వలదిన్నె హర్బర్ నిర్మాణం పట్టించుకోలేదని ఆరోపించారు. 15వ తేదీన ఏం చెప్పడానికి జగన్ జువ్వలదిన్నె వస్తున్నారని ప్రశ్నించారు. కృష్ణపట్నం పోర్టు నుంచి వాడరేవు వరకు తీరంలో ఏ నిర్మాణం చేపట్టకుండా తండ్రి అధికారంతో జీఓ తెచ్చానని చెబుతారా అంటూ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్



- నాతవరంలో ఘనంగా జయంతి
- నివాళులర్పించిన స్పీకర్ అయ్యన్న, హోంమంత్రి అనిత
- కొత్త పోలీస్ స్టేషన్ భవనాల ప్రారంభం
- సోలరైజేషన్ ప్రక్రియకు శ్రీకారం
- గంజాయి, రౌడీయిజంపై ఉక్కుపాదం
- నేరగాళ్లపై పీడీ యాక్ట్ తప్పదు: అనిత
- రాజకీయ గురువుగా అయ్యన్న సేవలు చిరస్మరణీయం.. హోంమంత్రి భావోద్వేగ ప్రసంగం

**అనకాపల్లి, ఏప్రిల్14:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు అనకాపల్లి జిల్లా నాతవరంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, హోంమంత్రి వంగలపూడి అనిత పాల్గొని, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాతవరం, గొలుగొండ, కేడీ పేట ప్రాంతాల్లో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాలను వారు ప్రారంభించారు. వీటితో పాటు పీఎం సూర్యఘర్ ముఫ్తీ బిజిలీ యోజన పథకం కింద ఎస్సీ, ఎస్టీ సోలరైజేషన్ ప్రక్రియను కూడా నేతలు ప్రారంభించి, దళిత, గిరిజన వాడల్లో వెలుగులు నింపే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సభా కార్యక్రమం సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. హోంమంత్రిగా వంగలపూడి అనిత బాధ్యతాయుతంగా పనిచేస్తున్నారని, అసెంబ్లీలో కూడా ఆమె ప్రసంగాలు ఎంతో స్పష్టంగా ఉంటాయని కొనియాడారు. దీనికి స్పందిస్తూ హోంమంత్రి అనిత భావోద్వేగానికి లోనయ్యారు. అయ్యన్నపాత్రుడు తన రాజకీయ గురువని, ఆయన ప్రోత్సాహం వల్లే తాను ఈ స్థాయికి చేరానని పేర్కొన్నారు. సభాపతి నేతృత్వంలో రాజధాని అమరావతి బిల్లుకు చట్టబద్ధత కల్పించడం చారిత్రాత్మకమని కొనియాడారు. గత ప్రభుత్వ హయాంలో అస్తవ్యస్తమైన ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం దళితవాడల అభివృద్ధికి పక్కాగా వినియోగిస్తోందని వెల్లడించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణపై హోంమంత్రి గట్టి హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా గంజాయి అక్రమ రవాణాపై రాజీలేని పోరాటం చేస్తామని, అమాయక గిరిజనులు ఈ ఊబిలో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. నేరగాళ్లు, రౌడీ మూకలపై పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని, ఎన్డీపీఎస్ చట్టాన్ని మరింత కఠినంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. రాబోయే ఆరు నెలల్లో నర్సీపట్నం నియోజకవర్గంలో గంజాయి రవాణాను, రౌడీయిజాన్ని పూర్తిగా అణచివేస్తామని ఆమె ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో ప్రజలు, దళిత సంఘాల ప్రతినిధులు మరియు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేలా వైకాపా ఉన్మాదం

- గత ఐదేళ్లు అరచాక పాలన సాగించిన ఘనులు
- ఇప్పుడేమో అభివృద్ధి మోకాలడ్డే యత్నాలు
- మీడియా సమావేశంలో మండిపడ్డ మంత్రి పార్థసారథి



**అమరావతి, ఏప్రిల్ 14:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ఐదేళ్ల కాలం ప్రజాస్వామ్య చరిత్రలోనే ఒక చీకటి అధ్యాయంగా మిగిలిపోయిందని మంత్రి పార్థసారధి అన్నారు. అధికార మదంతో విర్రవీగిన వైసీపీ నేతలు, సామాన్యుల నుంచి ప్రతిపక్ష నేతల వరకు ఎవరినీ వదలకుండా వేధింపులకు గురిచేశారని రాజకీయ విశ్లేషకులు మండిపడుతున్నారని గుర్తు చేశారు. వైసీపీ సాగించిన ఈ 'ఉన్మాద రాజకీయాలు' చివరకు ఉగ్రవాదం కంటే ప్రమాదకరంగా మారాయని పౌర సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాజ్యాంగబద్ధమైన వ్యవస్థలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయి. అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ మంత్రి పార్థసారధి గత ప్రభుత్వంపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వంలో చట్టాన్ని గౌరవించాల్సిన ప్రజాప్రతినిధులే చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని అరాచకాలు సృష్టించారు. ప్రతిపక్షాలపై భౌతిక దాడులు చేయడం, అక్రమ కేసులు బనాయించడం ద్వారా వారి గొంతు నొక్కారు. శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించడంతో రాష్ట్రంలో అశాంతి రాజ్యమేలింది. ప్రజల ఆస్తులను కబ్జా చేయడం, ప్రకృతి వనరులను దోచుకోవడమే పనిగా పెట్టుకున్న వైసీపీ నేతలు, రాష్ట్రాన్ని అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారారని అన్నారు. జగన్ ఏం చెబితే అది చేస్తాం.. ఆత్మాహుతి దళంగా పనిచేస్తామంటున్నవారు నాయకులా..? లేక ఉగ్రవాదులా? అని మంత్రి పార్థసారథి మండిపడ్డారు. రాష్ట్ర వినాశనం కోరుకుంటున్న వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అగ్రనాయకత్వం ఆలోచనలో తప్పు ఉంటే చర్చించాల్సింది పోయి.. గుడ్డిగా అనుసరిస్తారా? అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడమే వైకాపా పనిగా పెట్టుకుంది. రాష్ట్రంలో వైకాపా ఉన్మాదం.. ఉగ్రవాదం కంటే ప్రమాదకరంగా మారింది. వైకాపా హయాంలో అరాచక పాలన సాగింది. ప్రజాస్వామ్య వ్యవస్థలను నిర్వీర్యం చేసింది. అభివృద్ధి కంటే.. విధ్వంసానికి ప్రాధాన్యత ఇచ్చిందని మండిపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తూ, ఆర్థికంగా దివాలా తీయించారు. మహిళలపై అసభ్యకర పోస్టులు పెడుతూ పైశాచిక ఆనందం పొందారు. మహిళలపై దాడులు జరుగుతున్నా, ఫిర్యాదులు అందుతున్నా ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం వారి బాధ్యతా రాహిత్యానికి పరాకాష్ట. వైసీపీ అరాచకాలను భరించలేక ప్రజలు విసిగిపోయి మార్పు కోరుకున్నారు. కూటమి ప్రభుత్వం, అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని ముందుకు నడిపించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోందని అన్నారు.

# కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలు

- వైభవంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ఆదేశం: మంత్రి దుర్గేష్
- 10 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా..
- జూన్ 26 నుంచి జూలై 7 వరకు వేడుకలు
- ఘాట్ల అభివృద్ధి, భద్రతపై ప్రత్యేక దృష్టి.. త్వరలో రాజమహేంద్రవరంలో సమీక్ష
- చంద్రబాబు, పవన్ నేతృత్వంలో ప్రతిష్టాత్మకంగా పుష్కరాల నిర్వహణకు ఏర్పాట్లు




**అమరావతి, ఏప్రిల్14:** 2027లో రానున్న గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా, ఉత్తర భారతదేశంలోని కుంభమేళాను తలపించే రీతిలో నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ మహా క్రతువును చారిత్రాత్మక ఘట్టంగా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. మంగళవారం అమరావతిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వచ్చే ఏడాది జూన్ 26 నుంచి జూలై 7 వరకు జరిగే ఈ పుష్కర మహోత్సవానికి దేశవిదేశాల నుంచి సుమారు 10 కోట్ల మంది భక్తులు తరలివస్తారని ప్రభుత్వం అంచనా వేస్తోందని తెలిపారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఈ పుష్కరాలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని మంత్రి స్పష్టం చేశారు. భక్తుల భద్రత మరియు సౌకర్యాలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ గోదావరి తీరంలోని ఘాట్ల అభివృద్ధి, తాగునీరు, పారిశుద్ధ్యం మరియు రవాణా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. పుష్కర పనుల పర్యవేక్షణ మరియు క్షేత్రస్థాయి ఏర్పాట్లపై చర్చించేందుకు త్వరలోనే రాజమహేంద్రవరంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు దుర్గేష్ తెలిపారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని పనుల పురోగతిపై కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు వివరించారు. గోదావరి పుష్కరాలను కేవలం ఆధ్యాత్మిక వేడుకగానే కాకుండా, ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవాన్ని చాటే విధంగా నిర్వహిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# శ్రీశైలంలో భారీగా మద్యం పట్టివేత

**ఐదురుగు మహిళల అరెస్ట్**

**నంద్యాల, ఏప్రిల్ 14:** శ్రీశైలంలో ఐదుగురు మహిళల వద్ద భారీగా మద్యం పట్టుబడింది. మద్య సీసాలను పోలీసులు సీజ్ చేసి ముద్దాయిలను అరెస్టు చేశారు. శ్రీశైల పుణ్యక్షేత్రంలో మంగళవారం ఉదయం తొమ్మిది గంటల సమయంలో ఆత్మకూరు డిఎస్పీ ఉత్తర్వుల మేరకు శ్రీశైలం సిఐ గంగనాథ్ బాబు ఆధ్వర్యంలో ఎస్సై సుబ్బారెడ్డి, సిబ్బంది కలిసి శ్రీశైలం పరిసర ప్రాంతాలైన రామయ్య టర్నింగ్, టోల్గేట్, టూరిస్ట్ బస్టాండ్లో ఐదుగురు మహిళల ముద్దాయిల వద్ద ఉన్న 24 లీటర్ల సారాయి, 314 డీపీఎల్ 180 ఎం.ఎల్ బాటిల్స్ ను సీజ్ చేసి ఐదుగురు ముద్దాయిలను అరెస్టు చేశారు. వారిని ఆత్మకూరు కోర్టుకు తరలించారు. ఈ సందర్భంగా శ్రీశైలం సీఐ గంగనాద బాబు మాట్లాడుతూ . శ్రీశైలం పవిత్ర క్షేత్రంలో దేవాదాయ చట్టానికి విరుద్ధంగా అమ్మడం నిషేధం అన్నారు. శ్రీశైలంలో మాంసము, బీడీ, సిగరెట్లు అమ్మిన ఎంతటి వారిపైనా అయిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పుణ్యక్షేత్రంలో ఇలాంటి నిషిద్ద మైన వాటిపై చాలా కఠినంగా వ్యవహరిస్తామని, అవసరమైతే పీడి యాక్ట్ పెట్టి జైలుకు పంపిస్తామన్నారు. పట్టుబడినవారు ఆత్మకూరు నుండి మద్యం తెచ్చుకొని శ్రీశైలంలో అమ్ముతున్నట్టు తెలిపారు. ఆత్మకూరు నుండి (4) ఆదిలక్ష్మి, అశ్విని, హేమలత, మంగమ్మ, సుశీలమ్మ దోర్నాల నుండి ఒక మహిళ ఉన్నారని తెలిపారు.






## హిందూ-ముస్లిం సామరస్య ప్రదాత

# దివాన్ చందు లాల్

### నేడు దివాన్ చందు లాల్ వర్ధంతి

హైదరాబాద్ రాజ్య చరిత్రలో అసఫ్ జాహీ వంశీయుల పాలన ఒక స్వర్ణయుగమైతే, ఆ పాలనకు వెన్నెముకగా నిలిచి, అస్థిరతలో ఉన్న రాజ్యాన్ని సుస్థిరత వైపు నడిపించిన ధీశాలి మహారాజా చందు లాల్. క్రీస్తుశకం 1766లో జన్మించి, 1845 ఏప్రిల్ 15న పరమపదించిన ఆయన జీవితం ఒక సామాన్య ఉద్యోగి నుంచి అసాధారణ రాజనీతిజ్ఞుడి వరకు సాగిన స్ఫూర్తిదాయక ప్రయాణం. నిజాం ఉల్ ముల్క్ ఆస్థానంలో కీలక బాధ్యతలు నిర్వహించిన చందు లాల్, తన రాజకీయ చతురతతో, పరిపాలనా దక్షతతో దాదాపు మూడు దశాబ్దాల పాటు దివాన్‌గా (ప్రధాన మంత్రి) వ్యవహరించి చరిత్రలో చెరగని ముద్ర వేశారు. కేవలం ఒక అధికారిగానే కాకుండా, కవిగా, కళా పోషకుడిగా, లౌకికవాదిగా ఆయన నిర్వహించిన పాత్ర బహుముఖీనమైనది. మహారాజా చందు లాల్ పూర్వీకులు ఉత్తర భారతదేశంలోని రాయ్‌బరేలీ ప్రాంతానికి చెందిన మల్హోత్రా ఖత్రీ కుటుంబీకులు. ఆయన తాత రాయ్ నానక్ రామ్ నిజాం ఉల్ ముల్క్ ఆసఫ్ జా × కాలంలో దక్కన్‌కు వలస వచ్చారు. చందు లాల్ తన వృత్తి జీవితాన్ని కస్టమ్స్ శాఖలో ఒక సాధారణ ఉద్యోగిగా ప్రారంభించారు. క్రమంగా తన మేధస్సుతో, అంకితభావంతో నిజాం సికిందర్ జా దృష్టిని ఆకర్షించి, 1809లో 'పేష్కార్' (డిప్యూటీ మినిస్టర్) పదవిని అధిరోహించారు. ఆ సమయంలో దివాన్‌గా ఉన్న మునీర్ ఉల్ ముల్క్ నామమాత్రపు అధికారిగా ఉండగా, అసలు అధికారమంతా చందు లాల్ చేతుల్లోనే ఉండేది. 1832లో ఆయన అధికారికంగా దివాన్ బాధ్యతలు స్వీకరించి 1843 వరకు ఆ పదవిలో కొనసాగారు. ఆయన పదవీ కాలం అత్యంత క్లిష్టమైన పరిస్థితులతో కూడుకున్నది. ఒకవైపు నిజాం అంతర్గత వ్యవహారాలు, మరోవైపు ఈస్ట్ ఇండియా కంపెనీ పెరుగుతున్న ఆధిపత్యం మధ్య రాజ్య స్వయంప్రతిపత్తిని కాపాడటం ఆయనకు కత్తిమీద సాములా మారింది. ఆర్థికంగా కునారిల్లిన రాజ్యాన్ని గట్టెక్కించడానికి ఆయన అనేక సంస్కరణలు ప్రవేశపెట్టారు. ముఖ్యంగా 'తాలూక్ దారీ' వ్యవస్థ ద్వారా భూమి శిస్తు వసూళ్లను క్రమబద్ధీకరించారు. అయితే, బ్రిటిష్ సైన్యం (హైదరాబాద్ కంటెంజెంట్) ఖర్చులు భరించడం వల్ల రాజ్యం తీవ్రమైన అప్పుల ఊబిలో చిక్కుకుంది. పామర్ అండ్ కో వంటి బ్యాంకుల నుంచి అప్పులు తీసుకోవడం, అధిక వడ్డీలు చెల్లించడం వంటి పరిణామాలు రాజ్య ఆర్థిక స్థితిని దెబ్బతీశాయి. ఈ ఆర్థిక ఒత్తిడిని అధిగమించడానికి ఆయన పన్నుల భారాన్ని పెంచాల్సి వచ్చింది, ఇది ప్రజా సామాన్యంలో కొంత అసంతృప్తికి కారణమైనప్పటికీ, పరిపాలనా యంత్రాంగం ఆగకుండా నడపడంలో ఆయన విజయం సాధించారు. శాంతి భద్రతల విషయంలో చందు లాల్ కఠిన వైఖరిని అవలంబించారు. రాజ్యంలోని వివిధ ప్రాంతాల్లో తలెత్తిన తిరుగుబాట్లను అణచి వేయడంలో ఆయన వ్యూహకర్తగా వ్యవహరించారు. న్యాయ వ్యవస్థను వికేంద్రీకరించి, సామాన్యులకు సైతం న్యాయం చేకూరేలా 'అదాలత్'లను బలోపేతం చేశారు. హైదరాబాద్ నగర సుందరీకరణలో కూడా ఆయన పాత్ర మరువలేనిది. నాటి మొఘల్ సంస్కృతికి, దక్కన్ ఆచారాలకు మధ్య వారధిగా ఉంటూ, హిందూ-ముస్లింల మధ్య సామరస్యాన్ని పెంపొందించారు. ఆయన స్వయంగా హిందువైనప్పటికీ, నిజాం పట్ల చూపిన విశ్వాసం, ఇస్లామిక్ సంప్రదాయాల పట్ల చూపిన గౌరవం ఆయనను అందరివాడిగా నిలబెట్టాయి. 'షదాన్' అనే కలం పేరుతో ఆయన ఉర్దూ, పర్షియన్ భాషల్లో అద్భుతమైన కవిత్వం రాశారు. ఆయన ఆస్థానం నిరంతరం కవులు, పండితులు, కళాకారులతో కళకళలాడుతూ ఉండేది. భగవంతుడిపై భక్తితో పాటు, మానవతా దృక్పథం కలిగిన ఆయన, అనేక దేవాలయాలకు, మసీదులకు భూరి విరాళాలు ఇచ్చారు. బ్రిటిష్ వారితో ఆయనకు ఉన్న సంబంధాలు చరిత్రకారుల మధ్య చర్చనీయాంశంగా మిగిలాయి. రెసిడెంట్ హెన్రీ రస్సెల్ వంటి బ్రిటిష్ అధికారులతో ఆయన అత్యంత సన్నిహితంగా ఉండేవారు. ఇది రాజ్య రక్షణకు అవసరమని ఆయన భావించినప్పటికీ, పరోక్షంగా బ్రిటిష్ ప్రభావం నిజాం పాలనలో పెరగడానికి దారితీసింది. 1843లో రాజ్య ఆర్థిక సంక్షోభం ముదిరిన తరుణంలో, నిజాం నశీరుద్దౌలాతో ఏర్పడిన అభిప్రాయభేదాల కారణంగా ఆయన తన పదవికి రాజీనామా చేశారు. పదవి నుంచి తప్పుకున్నాక కూడా ఆయన గౌరవం ఏమాత్రం తగ్గలేదు. మహారాజా చందు లాల్ వారసత్వం నేటికీ హైదరాబాద్ నగరంలో సజీవంగా ఉంది. ఆయన నిర్మించిన భవనాలు, ప్రోత్సహించిన సాహిత్య ప్రక్రియలు దక్కన్ సంస్కృతిలో అంతర్భాగమయ్యాయి. ఆయన కాలంలోనే హైదరాబాద్ రాష్ట్రం ఆధునిక పరిపాలనా పద్ధతులకు పునాది వేసుకుంది. అధికార దాహం కంటే రాజ్య శ్రేయస్సు మిన్న అని నమ్మిన అరుదైన రాజకీయ నాయకుడు ఆయన. 1845లో ఆయన కన్నుమూసినప్పుడు, ఒక గొప్ప రాజనీతిజ్ఞుడిని, అంతకంటే గొప్ప మానవతావాదిని హైదరాబాద్ కోల్పోయింది. ఆయన వర్ధంతి సందర్భంగా చందు లాల్ చేసిన సేవలను స్మరించుకోవడం అంటే, హైదరాబాద్ ఘనమైన చరిత్రను, లౌకిక వారసత్వాన్ని గౌరవించడమే. ఒక సాధారణ వ్యక్తి శిఖరాగ్రానికి చేరి, దేశ చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేక పేజీని లిఖించుకోవడం చందు లాల్ ప్రతిభకు నిదర్శనం. నేటి పాలనా రంగంలో ఉన్నవారికి ఆయన ఆర్థిక క్రమశిక్షణ (ప్రయత్నాలు), దౌత్య నీతి, మత సామరస్యం వంటి అంశాలు నేటికీ పాఠాలుగా నిలుస్తాయి.

రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్
కాలమిస్ట్...9440595494

# సంప్రదాయ కళలను సజీవంగా ఉంచాలి

## నేడు ప్రపంచ కళా దినోత్సవం

(ఈదా మధుకర్, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్)



ప్రపంచ వ్యాప్తంగా కళలను, కళాకారులను గౌరవించడానికి, ప్రజల్లో కళల పట్ల అవగాహన పెంపొందించడానికి ప్రతి ఏటా ఏప్రిల్ 15వ తేదీన ప్రపంచ కళా దినోత్సవం జరుపుకుంటారు. యునెస్కోకు అనుబంధంగా ఉన్న అంతర్జాతీయ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ 2012లో ఈ దినోత్సవాన్ని ప్రారంభించింది. ఈ తేదీ ఎంపికకు ఓ ప్రత్యేకత ఉంది. ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త, కళాకారుడు, ఆవిష్కర్త అయిన లియనార్డో డావించీ జన్మదినం ఇదే. కళ అనేది మానవుడి అంతఃప్రేరణకు ప్రతిరూపం. భావోద్వేగాలను, ఆలోచనలను, విశ్వదృష్టిని వ్యక్తీకరించడానికి ఇది ఓ అద్భుతమైన మాధ్యమం. ప్రతి చలనానికి, ప్రతి సాంస్కృతిక వికాసానికి కళలు మూల స్థంభాలుగా నిలుస్తాయి. చిత్రలేఖనం, కవిత్వం, శిల్పకళ, సంగీతం, నాట్యం, నాటకాలు, సినిమాలు, సాహిత్యం వంటి అనేక రూపాల్లో కళ మన జీవితంలో చొప్పించబడి ఉంది. ఈ దినోత్సవాన్ని జరపడం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కళాకారుల కృషిని గుర్తించడం, ప్రజల్లో కళల పట్ల గౌరవాన్ని పెంపొందించడం, యువతలో సృజనాత్మకతను ఉత్తేజితం చేయడం లక్ష్యాలుగా ఉన్నాయి. కళలు శాంతి, సహనాన్ని, సామరస్యాన్ని పెంపొందించగలవని సందేశాన్ని ఈ సందర్భంగా ప్రపంచానికి అందిస్తున్నారు. ఈ సందర్భంగా వివిధ దేశాల్లో కళా ప్రదర్శనలు, సదస్సులు, వర్క్‌షాప్‌లు, లైవ్ ఆర్ట్ డెమోస్, స్కూల్ కళా పోటీలు, పబ్లిక్ ఆర్ట్ ప్రాజెక్టులు నిర్వహించబడతాయి. ఈ కార్యకమాల ద్వారా కళను సాధారణ ప్రజలకి చేరువ చేస్తారు. అంతేకాక, సామాజిక సమస్యలపై కళల ద్వారా చర్చ జరగడం ద్వారా కళల సామాజిక బాధ్యతను కూడా చాటుతారు. భారతదేశం కళలకు అనాదిగా కాణాచి. ఇక్కడి ప్రతి రాష్ట్రానికి, ప్రతి ప్రాంతానికి ప్రత్యేక కళా సంప్రదాయాలు ఉన్నాయి. భరతనాట్యం, కథక్, కూచిపూడి, మోహినియాటం వంటి నాట్యకళలు, మధుబనీ, కలమ్కారి, వార్లీ, చిరియల్ చిత్ర కళలు; అజంతా-ఎలోరా లాంటి శిల్పకళా ధృశ్యాలు – ఇవన్నీ భారత సాంస్కృతిక సంపదకు నిదర్శనాలు. ఇటువంటి రోజుల్లో మన సంప్రదాయ కళలను సజీవంగా ఉంచడం అత్యవసరం. డిజిటల్ యుగంలో కొత్త కళా రూపాలు వెలుగులోకి వస్తున్నాయి. డిజిటల్ పెయింటింగ్స్, 3డి ఆర్ట్, వీడియో ఆర్ట్, కంఫెపోరరీ డాన్స్ వంటి రూపాల్లో నేటి యువత కళలను వ్యక్తీకరిస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా వారి ప్రతిభ ప్రపంచం దృష్టికి వస్తోంది. అయితే, ఆధునికతను అంగీకరిస్తూనే సంప్రదాయ కళలను గౌరవించాల్సిన బాధ్యత మనపై ఉంది. సంక్షిప్తంగా చెప్పాలంటే, ప్రపంచ కళా దినోత్సవం ఒక అవకాశం – మనలోని సృజనాత్మకతను పునరావిష్కరించుకునే, కళల పట్ల గౌరవాన్ని వ్యక్తీకరించే, కళల ద్వారా మానవత్వాన్ని వృద్ధి చేసే అవకాశం. ప్రతి ఒక్కరూ ఏదో ఒక రూపంలో కళను అనుభవించాలి, కళాకారులను ప్రోత్సహించాలి. అదే ఈ దినోత్సవానికి నిగూఢమైన అర్థం.




# సకల దోషాలను తొలగించే ప్రదోష వ్రతం



(రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494)

**ప్రదోషమంటే అది ఒక కాల విశేషము. దోషాలను హరించే ప్రశస్తమైన కాలాన్ని ప్రదోషకాలం అంటారు. ప్రదోషమంటే పాప నిర్మూలన అని అర్థము. ప్రతిరోజూ సూర్యాస్తమయ సమయములో చంద్రుడి కదలికల వలన ఏర్పడునది ప్రదోషము."ప్రదోషో రజనీ ముఖం" అంటారు. అంటే ప్రదోషకాలం రాత్రికి ప్రారంభం వంటిది. ఈ సమయం లో పరమశివుడు పార్వతీదేవితో కలిసి అర్ధనారీశ్వర రూపంగా దర్శనమిస్తాడు. చంద్రుడి గతి వలన, ఏర్పడే తిథుల సంధులలో సూర్యాస్తమయము అయితే, అప్పుడు ప్రదోషము అంటారు. త్రయోదశినాడు కలిగే ప్రదోషాన్ని 'మహా ప్రదోషం' అంటారు.**

ప్రదోష సమయం రోజు వస్తున్న త్రయోదశి నాడు వచ్చే ప్రదోష సమయం చాలా పవిత్రమైనది. త్రయోదశి వ్రతం శివుడు ప్రధాన దేవునిగా ఆచరించే వ్రతం. త్రయోదశి నాడు చేస్తారు కనుక త్రయోదశి వ్రతం అని, శివపూజ, రాత్రి భోజనం చేయడం వల్ల ప్రదోష వ్రతం అని అంటారు. త్రయోదశి వ్రతం ఆచరించడం వల్ల మహాశివుడు ప్రసన్నం అవుతాడు. సకల సుఖాలు, సర్వ సంపదల కోసం ఈ వ్రతం చేస్తారు. ప్రదోషం అంటే దోషాలను తొలగించేది అని అర్థం.

ప్రతి రోజూ సూర్యాస్తమయ కాలంలో దాదాపు ఆరు ఘడియల అంటే రెండు గంటల 24 నిమిషాల సమయాన్ని ప్రదోష కాలంగా పరిగణిస్తారు. ప్రదోష కాలములో త్రయోదశి తిథి ఉంటే దానిని మహా ప్రదోషం అంటారు. మహా ప్రదోషం రోజున శివ భక్తులు ప్రదోష వ్రతాన్ని ఆచరిస్తారుస్కంద పురాణంలో ప్రదోష మహత్య కథ కూడా వివరింప బడింది.

రెండు త్రయోదశి తిథులలో (శుక్ల పక్షము/ కృష్ణ పక్షము) ప్రదోష వ్రతాన్ని ఆచరిస్తారు. కొన్ని ప్రాంతాలలో మాత్రం కేవలం కృష్ణ పక్ష ప్రదోషం రోజును మాత్రమే పాటిస్తారు. అన్ని పూజలు, వ్రతాల వలె త్రయోదశి వ్రతాన్ని ఉదయం వేళ కాకుండా, సూర్యాస్తమయం నుండి రాత్రి రెండు ఘడియల లోపు ఈ పూజ చేస్తారు. ఏ నెలలో అయినా త్రయోదశి నాడు ఈ వ్రతం చేసుకోవచ్చు. అయితే ఇది సుదీర్ఘకాలంపాటు చేయాల్సిన వ్రతం. ప్రతినెలలో వచ్చే రెండు త్రయోదశుల్లోనూ త్రయోదశి వ్రతం చేయాలి. అలా 11 సంవత్సరాల పాటు ఆచరించాలి. ఏదయినా ఆటంకం వచ్చి మధ్యలో చేయలేకపోతే ఉద్యాపన చేసి ప్రతిమను విసర్జించవచ్చు.

ప్రదోషకాలంలో పరమేశ్వరుడు ఏకకాలంలో రెండు రూపాల్ని ప్రదర్శిస్తూ ఎడమభాగాన పార్వతి రెండవ భాగమున పరమేశ్వర రూపంగా "అర్ధనారీశ్వరుడుగా" దర్శనమిచ్చేకాలం.

ప్రదోష సమయంలో శివుడు అర్ధనారీశ్వర రూపంలో ఆనంద తాండవ నృత్యం చేస్తాడని నృత్యరత్నావళి లో చెప్పబడింది. ప్రదోష సమయంలో సమస్త దేవతలందరూ శివుడిని అర్చిస్తారని భావిస్తారు. ప్రదోష సమయంలో చేసే శివారాధన ఉత్తమమని చెప్పబడుతుంది. ఈ సమయంలో శివారాధన చేయటాన్ని సమస్త దేవతలను పూజించటంతో సమానంగా భావిస్తారు. మహాశివుడు అభిషేక ప్రియుడు కనుక మంత్రోక్తంగా పంచామృతాలతో ఆయనను అభిషేకించాలి. వీలు పడని వారు ఆలయానికి వెళ్ళి ప్రదోష సమయం లో అభిషేకం చేయించవచ్చు. ప్రదోషకాలంలో శివప్రదోష స్తోత్రాన్ని పఠించడం వలన విశేష ఫలితాలు పొందవచ్చు.

ప్రదోష సమయంలో శివాలయాలలో జరిగే అభిషేకాలను దర్శించే వారికి సకల సంపదలు సిద్ధిస్తాయని భావిస్తారు. ఈ సమయంలో శివుడితో పాటు నందీశ్వరుడిని కూడా ఆరాధిస్తారు. నందీశ్వరుడు నాలుగు వేదాలు, 64 కళలను అభ్యసించిన నిష్ణాతుడైనప్పటికీ, వినయంతో వుండి, శివునికి ఏర్పడిన అనుమానాలను కూడా నివృత్తి చేస్తాడని విశ్వసిస్తారు. అందువల్ల నందీశ్వరుడిని ఆరాధించడం వలన బుద్ధికుశలత, మానసిక ఉల్లాసం లభిస్తాయి.

త్రయోదశి తిథి ఆదివారం రోజు వస్తే దానిని రవి ప్రదోషం అని, సోమవారం రోజు వస్తే దానిని సోమ ప్రదోషమనీ, మంగళవారం రోజు వస్తే దానిని భౌమ ప్రదోషమని, బుధవారం రోజు వస్తే దానిని బుధ ప్రదోషమని, గురువారం రోజు వస్తే దానిని గురు ప్రదోషమని, శుక్రవారం రోజు వస్తే దానిని శుక్ర ప్రదోషమని, శనివారం రోజు వస్తే దానిని శని త్రయోదశి అనీ, శని ప్రదోషమని పిలుస్తారు.

దేవ దానవులు క్షీర సాగరాన్ని మథించినప్పుడు వెలువడిన హాలాహలం నుండి శివుడు ప్రపంచాన్ని రక్షించిన రోజుగా శనిప్రదోషం రోజును చెబుతారు. శని కర్మకారకుడు, శివుడు సంహార కారకుడు కావున శని ప్రదోష సమయాన శివారాధన చేయడం ఉత్తమంగా పరిగణిస్తారు. సోమవారం శివుడికి ప్రీతికరమైనది. కాబట్టి ఆ రోజున వచ్చే సోమ ప్రదోషమును ప్రశస్తమైనదిగా భావిస్తారు. ఈ రోజున ప్రదోష వ్రతము ఆచరించటం వలన మనసులోని మలినాలన్నీ తొలగిపోతాయి.

త్రయోదశీ ప్రదోషము గురువారం వస్తే ఆ రోజును గురు త్రయోదశిగా భావిస్తారు. గురు ప్రదోష పూజ వలన విద్యాబుద్ధులు, సంపదలు కలుగుతాయని చెబుతారు. జాతకములో ఉండే గురు దోషములకు రుద్రారాధన విరుగుడుగా భావిస్తారు.

ప్రదోషం రోజు ఉదయమే స్నానం చేసి తెల్లని వస్త్రాలను ధరించి, శరీరంపై విభూతిని, రుద్రాక్షమాలను కూడా ధరించటం మంచిది. ఆ రోజులో వీలైనప్పుడల్లా పంచాక్షరి మంత్రాన్ని (ఓ నమ:శివాయ) జపం చేయాలి. ప్రదోషం రోజున నిశ్శబ్దంగా ఆరాధించటాన్ని శివుడు ఇష్టపడతాడని చెబుతారు. కఠిన ఉపవాసం చేయలేనివారు పండ్లు, పాలు లాంటివి తీసుకోవచ్చు. ఉడికించిన పదార్థాలను తీసుకోకూడదు.

సాయంకాలం ప్రదోష సమయంలో స్నానమాచరించి శివ షోడశోపచార పూజ జరపాలి. ప్రదోషం రోజు ఆ పరమ శివుడికి నేతి దీపారాధన, ఆవుపాలతో అభిషేకం అభిషేకం చేయటం, బిల్వ పత్రాలు మరియు శంఖుపూలతో అర్చించటం శ్రేయస్కరం. మహా మృత్యుంజయ మంత్రాన్ని ...ఓం త్రయంబకం యజామహే, సుగంధిం పుష్టి వర్ధనం,

### ఊర్వారుకమివ బంధనాత్,

మృత్యోర్ముక్షీయ మామృతాత్....మహా మృత్యుంజయ మంత్రము పఠించాలి.... 108 సార్లు జపించి ప్రదోష కథను వినటంగానీ చదవటం గానీ చేయాలి. ఇంటిలో పూజ ముగించిన అనంతరం శివాలయాన్ని దర్శించాలి. వీలైనవారు ప్రదోష స్తోత్రం, శివ స్తోత్రములను కూడా పఠించాలి.